పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

N 24 NEWS | AWJA NEWS | MEDIA TODAY

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 37 | శుక్రవారం 8-5-2026 | పేజీలు 12 | వెల 5/-

# మాటలు..మంటలు



**కరీంనగర్,మే 7 మీడియా టుడే**
నాయకుల మాటలు మంటలు పుట్టిస్తున్నాయి. జ్యువెలరీ షాపు దోపిడీ అనంతరం బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు రాజకీయ కారణాలతో మాట్లాడిన మాటలు, చేసిన వాఖ్యలు కరీంనగర్‌లో ఎమ్మెల్యే, ఎంపీ కార్యాలయాలపై దాడులు, ప్రతిదాడులకు కారణమయ్యాయి. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు బాహాబాహీకి దిగడంతో కరీంనగర్ రణరంగంగా మారింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కార్యాలయం, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వాహనం ధ్వంసమై పోగా ఇరుపార్టీలకు చెందిన కార్యకర్తలు దాడుల్లో, పోలీసులు చెదరగొడుతున్న సందర్భంలో గాయపడ్డారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ శనివారం కరీంనగర్ పట్టణ బంద్‌కు పిలుపునిచ్చింది. పీఎంజే జ్యువెలర్స్‌లో ఐదుగురు సాయుధులు తుపాకులతో బెదిరించి నగలు దోచుకుపోయిన సంఘటన నేపథ్యంలో బీఆర్ఎస్ట్ కార్యనిర్వహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీ రామారావు సంఘటన స్థలానికి వచ్చి పోలీసు భద్రతావైఫల్యాలను ప్రశ్నిస్తూ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంలో ఆయన కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌పై చేసిన కామెంట్స్ రాజకీయంగా వేడిని రగిలించాయి. ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో బండి సంజయ్ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించకుండా నాకేమి సంబంధమనడాన్ని తప్పుబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి, బండి సంజయ్ ఇద్దరు ఒకటేనని, వారిద్దరి మధ్య కాందిశీకుల భూముల వ్యవహారం నడుస్తోందని, ఆయన సీఎం సహాయ మంత్రిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దీనిపై బండి సంజయ్‌కుమార్ స్పందిస్తూ కేటీఆర్‌ను మనిషిపుట్టుకే పుట్టి ఉంటే కేసీఆర్‌కే పుడితే అంటూ కామెంట్ చేశారు. ఆయనను జంతువుకంటే హీనం అని కూడా వాఖ్యానించారు. కేటీఆర్ డ్రగ్స్ తీసుకోకుండా మాట్లాడడు అని అర్థం వచ్చేలా బండి సంజయ్ వాఖ్యానించడం బీఆర్ఎస్‌లో మంటలు రేపింది. బండి సంజయ్ వాఖ్యల నేపథ్యంలో పాడి కౌశిక్‌రెడ్డి కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బండి సంజయ్‌కుమార్‌ను తాము కూడా ఎవరికి పుట్టారో అనగలం కానీ సంస్కారం అడ్డువస్తుందని అన్నారు. బండి సంజయ్‌కుమార్ కూడా తంబాకులో డ్రగ్స్ కలుపుకొని తినడంతోనే తలపై వెంట్రుకలు పోయాయనే అనుమానం వస్తుందని కామెంట్ చేశారు. ఈ వాఖ్యలు బీజేపీశ్రేణులను తీవ్ర ఆగ్రహానికి గురిచేశాయి. విలేకరుల సమావేశం అయిపోయి మీడియా ప్రతినిధులతో కౌశిక్‌రెడ్డి అక్కడే చిట్‌చాట్ చేస్తుండగా బీజేపీ శ్రేణులు ఒక్కసారిగా దూసుకొని వచ్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని కౌశిక్‌రెడ్డి కారును, కార్యాలయ కిటికీల అద్దాలను, ఫర్నీచర్, పూలమొక్కల కుండీలను ధ్వంసం చేశారు. అప్రమత్తమైన కౌశిక్‌రెడ్డి గన్‌మెన్లు బీజేపీ శ్రేణుల గుంపును చూడగానే కౌశిక్‌రెడ్డిని ఒక రూమ్‌లోకి తీసుకొని వెళ్లి గడియపెట్టి అడ్డుగా నిలుచున్నారు. ఈ ఘటన అనంతరం బీఆర్ ఎస్ కార్యకర్తలు ఎంపీ బండి సంజయ్‌కుమార్ వైపు వెళ్తుండగా పోలీసులు మధ్యలోనే అడ్డగించి అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

# 118 మంది ఎమ్మెల్యేలతో గవర్నర్‌ను కలుస్తాం

## తమిళనాట రాజకీయ అద్భుతం జరగబోతోంది



**చెన్నై, మే 7 మీడియా టుడే**
తమ పార్టీ అధినేత ఎడప్పాడి పళనిస్వామి (ఈపీఎస్) సారథ్యంలో తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు తమ ఎమ్మెల్యేలంతా పుదుచ్చేరి రిసార్టులోనే బస చేస్తారని అన్నాడీఎంకే పుదుచ్చేరి కార్యదర్శి అన్బళగన్ ప్రకటిం చారు. గురువారం రాత్రి ఏడు గంటలకు పుదుచ్చేరి రిసార్టుకు వెళ్లిన పళనిస్వామికి.. ఎమ్మెల్యేలంతా 'కాబోయే సీఎంకు శుభాకాంక్షలు..' అంటూ స్వాగతం పలికారు. వారితో గంటకుపైగా మంతనాలు జరిపారు. 'మనకు అంతా మంచే జరుగుతుంది.. వేచి ఉండండి. అయితే మీడియాలో వచ్చినట్లుగా డీఎంకేతో పొత్తు ఉండదు' అని ఎడప్పాడి స్పష్టంచేసినట్లు తెలిసింది. ఆ తర్వాత ఆయన వెళ్లిపోయారు. అనంతరం అన్బళగన్ మీడియాతో మాట్లాడారు. తమ పార్టీ ఎమ్మెల్యేల అభిప్రాయాలు తెలుసుకునేందుకే పళనిస్వామి వచ్చారన్నారు. ఎమ్మెల్యేలు ఎన్నాళ్లు ఉంటారని అడుగగా.. తమ అధినేత నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు అందరూ ఇక్కడే ఉంటారని బదులిచ్చారు. అంతకుముందు రిసార్టులో ఎమ్మెల్యేలను పలకరించడానికి వచ్చిన అన్బళగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు రాజకీయాల్లో అద్భుతం జరగబోతోందని, 118 మంది ఎమ్మెల్యేల మద్దతుతో పళనిస్వామి త్వరలోనే గవర్నర్‌ను కలవబోతున్నారని తెలిపారు. చెన్నైలో ఎండలు అధికంగా ఉండటం వల్లే అన్నాడీఎంకే ఎమ్మెల్యేలను పుదుచ్చేరి రిసార్ట్‌కు తరలించినట్లు చెప్పారు.

# ఇండీ కూటమి ఇక లేదు!

## కాంగ్రెస్ మాకు వెన్నుపోటు పొడిచింది: డీఎంకే



**చెన్నై, మే 7: మీడియా టుడే**
తమతో కాంగ్రెస్ తెగతెంపులు చేసుకోవడంతో ఇక ప్రతిపక్షాల 'ఇండీ' కూటమి లేదని డీఎంకే స్పష్టంచేసింది. టీవీకే పొత్తు కోసం దీర్ఘకాలం మిత్రపక్షంగా ఉన్న తమకు ఆ పార్టీ వెన్నుపోటు పొడిచిందని డీఎంకే సీనియర్ నేత డీకేఎస్ ఇళంగోవన్ గురువారం ధ్వజమెత్తారు. కూటమికి తాము కొత్త రూపునిస్తామని ఓ ఆంగ్ల చానల్‌తో అన్నారు. తన పాత క్యారెక్టర్‌ను కాంగ్రెస్ మార్చుకోలేదని విమర్శించారు. తమ పొత్తుతో ఆ పార్టీ ఒక రాజ్యసభ సీటు, 28 అసెంబ్లీ స్థానాలు పొందిందని గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాలకు బీజేపీ ఏం చేసిందో.. తమిళనాడులో డీఎంకేకు కాంగ్రెస్ అలా చేసిందని దుయ్యబట్టారు.

# అన్నీ గమనిస్తున్నా..

## ప్రతి గంటా, ప్రతి రోజూ లెక్క పెడుతున్నా: సీఎం

**వారంలో రెండేసి గంటలు మీ కోసం.. పార్టీ కోసం**
**ఈ భేటీలు మీకొక పరీక్ష..రేటింగ్స్ ఉంటాయి**
**బాగా పనిచేస్తే మీరు టాప్‌లో ఉంటారు**
**ప్రతికూల ఆలోచనలు చేస్తే నష్టపోతారు**
**ఇది మంత్రులకు కూడా వర్తిస్తుంది**
**ప్రజా సంతృప్తే మీ పనితీరుకు కొలబద్ద**
**మేం కాదు.. 'మనం' భావనతో ముందుకు**
**అందరూ ప్రజల వద్దకు వెళ్లాల్సిందే**
**అర్జీలను వంద శాతం పరిష్కరించాల్సిందే**
**భూసమస్యల పరిష్కారానికి మార్చి డెడ్‌లైన్**
**ప్రతివారం కొత్త కంపెనీ, ప్రతిరోజూ శంకుస్థాపనలతో పండగ వాతావరణం**
**పెట్టుబడుల సాధనలో జిల్లాలు పోటీ పడాలి**
**కలెక్టర్ల సమావేశంలో సీఎం దిశానిర్దేశం**




**అమరావతి, మే 7 మీడియా టుడే**
"ముఖ్యమంత్రిగా నేను ప్రతి గంటా, ప్రతి రోజూ లెక్కపెట్టుకుంటున్నాను. ఏ జిల్లాలో పరిస్థితులు ఎలా ఉన్నాయి? ఏ కలెక్టర్ ఎలా పనిచేస్తున్నారు? ప్రజలు ఏమనుకుంటున్నారనేది ప్రతిదీ గమనిస్తున్నా" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మంత్రులు, కలెక్టర్లు, కార్యదర్శులు, విభాగాధిపతులు సమష్టిగా పనిచేయాలని, ప్రజల సంతృప్తే లక్ష్యంగా ముందుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. గురువారం సచివాలయంలో 7వ విడత జిల్లా కలెక్టర్ల సమావేశాలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "వారంలో రెండున్నర గంటలపాటు రియల్‌టైమ్ డేటా దగ్గర పెట్టుకొని పరిశీలన చేస్తున్నా. పార్టీ కోసం రెండు గంటలు వెచ్చిస్తున్నా. ఇటు ప్రభుత్వం, అటు పార్టీలో ఏం జరుగుతుందో, ఏం చేయాలో అన్నీ పరిశీలన చేస్తున్నాను." అని తెలిపారు. ప్రజల తీర్పు ఎలా ఉందో నాలుగు రాష్ట్రాల ఎన్నికల్లో చూశామని, పనిచేయకపోతే ప్రభుత్వాలను ప్రజలు ఆమోదించే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం కూడా సరిగ్గా పనిచేసి దాన్ని ప్రజలకు తెలియజేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్రాన్ని పునర్‌నిర్మాణం చేస్తామని ప్రధానిమోదీ, తాను, పవన్‌కళ్యాణ్ హామీలిచ్చామని, ఈ దిశగా ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాల్లో మంత్రులు, కలెక్టర్లు, ప్రభుత్వ స్థాయిలో కార్యదర్శులు, విభాగాధిపతులు సమష్టిగా కలిసి పనిచేయాలని, అభివృద్ధిలో పోటీపడాలని సీఎం పిలుపునిచ్చారు. అయితే, కొందరు కలెక్టర్లు, అధికారులు 'మేం పనిచేయం..పని చేయకపోతే ఏమవుతుందని అనుకుంటే తీవ్రంగా నష్టపోతారు." అని హెచ్చరించారు. ఇంకా సీఎం ఏమన్నారంటే...

**ప్రజా సంతృప్తే కొలమానం**
"ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడానికి అహర్నిశలు పనిచేస్తున్నాం. పింఛన్ల పంపిణీ నుంచి అర్జీల పరిష్కారం వరకు ప్రతి సేవను ప్రజలు హర్షించాలి. వారి సంతృప్తినే అధికారుల పనితీరుకు కొలమానంగా తీసుకుంటాం. అన్ని అంశాలను ప్రజాసంతృప్తి కోణంలో పరిశీలన చేస్తున్నాం. లబ్ధిదారుల స్పందన ఎలా ఉందో ఐవీఆర్ఎస్, క్యూఆర్ కోడ్, ఇతర సర్వేలద్వారా తెలుసుకుంటున్నాం. ఇప్పటికి 74-75శాతం ప్రజా సంతృప్తి స్థాయికి చేరుకున్నాం. దానిని 90ప్లస్ శాతానికి తీసుకురావాలన్నది లక్ష్యం. దీనికోసం సీఎస్ నుంచి గ్రామస్థాయి ఉద్యోగి వరకు సమష్టిగా పనిచేయాలి. ఇది టార్గెట్ కాదు. తప్పనిసరి అంశం. ప్రజల పిటిషన్లను 100 శాతం పరిష్కారించాలి. ఒకప్పుడు మీరు ప్రభుత్వానికి రిపోర్టులు పంపించేవారు. ఇప్పుడు మేమే మీకు రిపోర్టులు పంపిస్తున్నాం. ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయడమే మీ బాధ్యత."

**రెవెన్యూ మంత్రి సమర్థత మార్చిలో తెలుస్తుంది**
"వచ్చే మార్చినాటికి సమాజానికి హానికరమయిన, లిటిగేషన్‌తో ఉన్న అంశాలు మినహా మిగిలిన సమస్యలన్నీ పరిష్కారం కావాల్సిందే. భూసమస్యల పరిష్కారం ద్వారా వచ్చే మార్చి నాటికి రెవెన్యూ మంత్రి సమర్థత ఏపాటిదో తెలుస్తుంది. అధికారుల అనాలోచిత చర్యలతో అనవసరంగా 22(ఏ)లో భూములు నమోదు చేశారు. వాటి పరిష్కారం కోసం బాధితులు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. ఇవన్నీ పోవాలి. ఎట్టి పరిస్థితుల్లోను ఏడాది తర్వాత ఒక్క భూ సమస్య కూడా ఉండటానికి వీల్లేదు. కలెక్టర్లు, మంత్రులు పనితీరులో పోటీపడాలి. ప్రజలతో మాట్లాడితేనే అభివృద్ధి, సంక్షేమం ఎలాఉందో తెలుస్తుంది. నెలలో 3 రోజులు కార్యదర్శి, 6రోజులు విభాగాధిపతులు, 8 రోజులు కలెక్టర్‌లు ప్రజల వద్దకు వెళ్లాలి. రాష్ట్ర, జిల్లా స్థాయిలో సమాచార ప్రజా సంబంధాల శాఖ ఉంది. అది పనిచేయడం లేదు. ఇప్పుడు సోషల్‌మీడియా వచ్చింది. న్యూట్రల్ ప్లాట్‌ఫామ్స్, ఇన్‌ఫ్లూయెన్సర్‌లను ఉపయోగించుకోవాలి." "28 ఉత్తమ పాలసీలతో ఏపీ బ్రాండ్ పెరిగింది. పెట్టుబడులు ఒక పండుగ వాతావరణాన్ని తలపించేలా వస్తున్నాయి. ఒకప్పుడు రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ ప్లాంట్ తమిళనాడులోనే ఉండేది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కీ వస్తోంది. నేను కాలేజీలో ఉన్నప్పుడు రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ ఎక్కితే అదో గౌరవప్రద ఫీలింగ్ ఉండేది. ఇప్పుడు మనం రాష్ట్రానికి తేగలిగాం. కియా, గూగుల్ వంటివి తీసుకొచ్చాం. అనుకున్నవన్నీ సాధ్యమవుతున్నాయి. స్వర్ణాంధ్ర 2047 అంటే, అప్పటిదాకా సమయం ఉంది, అప్పుడే ఫలితాలు చూపిస్తాం అంటే కుదరదు. 2029లో మేం ప్రజల తీర్పును కోరాల్సి ఉంది. కాబట్టి ఫలితాలు ముందునుంచే చూపాలి. ప్రతీ సంవత్సరం, త్రైమాసికం, ప్రతీ నెల లక్ష్యాల సాధనపై దృష్టిఉంచాలి. టెన్త్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తే... అది మా క్రెడిట్ అని రాజకీయ నాయకులు ఫొటోలు వేసి ప్రకటనలు ఇవ్వడం సాధారణం. మొన్న ఆ ట్రెండ్‌ను రివర్స్ చేశాం. రియల్ హీరోలు విద్యార్థులే. అందుకే వారి ఫొటోలు వేసి ప్రకటనలు ఇచ్చాం. ప్రైవేటు, కార్పొరేట్ సెక్టార్‌లో ఇలాంటి వరవడి ఉండేది. కానీ తొలిసారి ప్రభుత్వ రంగంలో తీసుకొచ్చాం." "టీమ్ వర్క్‌తోనే అభివృద్ధి జరుగుతుంది. నేను అని కాకుండా, మనం అనే ఆలోచనా విధానం అందరిలో రావాలి. సింగపూర్‌లో అనుసరిస్తున్న పాలనా విధానాలు అక్కడి ప్రజల విశ్వాసాన్ని దక్కించుకున్నాయి. వాటిలో అత్యుత్తమ విధానాలను తీసుకుని ఒక జిల్లాను మోడల్‌గా అభివృద్ధి చేద్దాం. దీనికోసం 90 రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించి, పర్యవేక్షణ చేపట్టాలి. సింగపూర్‌లో 'నేను కాదు.. మనం' అనే విధానం అమలు చేస్తున్నారు. రాష్ట్రంలోనూ అవలంబిద్దాం. దీన్ని నాతోనే ప్రారంభిస్తున్నా. జీఎ?సడీపీ వృద్ధిలో కలెక్టర్లు ఎలా పనిచేస్తున్నారనే అంశంపై అధ్యయనం చేస్తున్నాం.." అని సీఎం తెలిపారు. అంతకుముందు సీఎస్ సాయిప్రసాద్ మాట్లాడుతూ.. కలెక్టర్లు ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు. కాగా, తొలిరోజు సమావేశాలను సీసీఎల్ఏ జయలక్ష్మీ ప్రారంభించారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతులు, కలెక్టర్లు పాల్గొన్నారు.

# సువేందు పీఏ హత్యపై సిట్ ఏర్పాటు



**కోల్‌కతా, మే 7: మీడియా టుడే**
అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక కూడా పశ్చిమబెంగాల్‌లో హింస కొనసాగుతోంది. బీజేపీ సీనియర్ నేత సువేందు అధికారి వ్యక్తిగత సహాయకుడు చంద్రనాథ్ హత్యపై ఐజీ ర్యాంక్ అధికారితో సిట్ ఏర్పాటు చేశారు. ఘటనకు సంబంధించి దర్యాప్తు బృందం ఆధారాలు సేకరించడం ప్రారంభించింది. సీసీటీవీ ఫుటేజీ పరిశీలించారు. ఇప్పటికే పలువురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. అయితే ప్రధాన నిందితులు మాత్రం ఇంకా పరారీలో ఉన్నారు. ఘటనకు సంబంధించి గతంలో నేరచరిత్ర ఉన్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

ఐఏఎఫ్ మాజీ అధికారి అయిన చంద్రనాథ్ హత్యకు సుపారీ ఇచ్చి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు గురువారం కూడా పలు చోట్ల హింసాత్మక ఘటనలు జరిగాయి. కోల్‌కతా, బీర్భూమ్, హౌరా ప్రాంతాల్లో బీజేపీ, టీఎంసీ కార్యకర్తల మధ్య ఘర్షణలు జరిగాయి. హౌరా శివపురిలో జరిగిన కాల్పులు, రాళ్లదాడుల్లో ఇద్దరు బీజేపీ కార్యకర్తలు గాయపడ్డారు.

# బిహార్ మంత్రివర్గంలోకి నితీశ్ కుమారుడు



**పట్నా, మే 7 : మీడియా టుడే**
బిహార్ ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి తన మంత్రివర్గాన్ని విస్తరించారు. బిహార్ మాజీ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కుమారుడు నిషాంత్ కుమార్ సహా 32 మంది నేతలు మంత్రులుగా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. పట్నా వేదికగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా అతిథులుగా విచ్చేశారు. కాగా, బిహార్‌లో బీజేపీ, జేడీయూ, ఇతర పార్టీలతో కలిసిన ఎన్డీయే కూటమి అధికారంలో ఉంది. అయితే, బీజేపీ నుంచి 15 మంది, జేడీయూ నుంచి 13 మంది, లోక్‌జన శక్తి పార్టీ(రామ్ విలాస్) నుంచి ఇద్దరు, హిందుస్థానీ అవామ్ మోర్చ (హెచ్ఏఎం), రాష్ట్రీయ లోక్ మోర్చ (ఆర్ఎల్ఎం) నుంచి ఒకొక్కరు చొప్పున మొత్తం 32 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు.

# 75 సీఆర్పీఎఫ్ జవాన్ల హత్య కేసులో

## నిందితులంతా నిర్దోషులే: ఛత్తీస్‌గఢ్ హైకోర్టు



**బిల్లసపూర్, మే 7: మీడియా టుడే**
దేశంలో అత్యంత తీవ్రమైన నక్సల్స్ దాడుల్లో ఒకటిగా నిలిచిపోయిన తాడ్‌మెట్ల మెరుపుదాడి కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న 10 మంది నిందితులను నిర్దోషులుగా ఛత్తీసగఢ్ హైకోర్టు ప్రకటించింది. 2010 ఏప్రిల్ 6న ఛతీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో ఉన్న తాడ్‌మెట్ల గ్రామం వద్ద 62వ బెటాలియన్‌కు చెందిన సీఆర్పీఎఫ్ జవాన్లపై నక్సలైట్లు మెరుపు దాడి చేయగా.. 75 మంది జవాన్లు మరణించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి 10 మందిని అరెస్టు చేశారు. అయితే, దర్యాప్తులో లోపాలున్నాయని, సరైన సాక్ష్యాలు లేవన్న కారణంతో ట్రయల్‌కోర్టు 2013 జనవరి 7న వారిని నిర్దోషులుగా ప్రకటించింది. దీనిపై ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లగా, చీఫ్ జస్టిస్ రమేశ్ సిన్హా, జస్టిస్ రవీంద్రకుమార్ అగ్రవాల్‌తో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది. 75 మంది జవాన్లు మరణించటం చాలా బాధాకరమైన విషయమే అయినా.. పోలీసుల దర్యాప్తులో లోపాలున్నాయని అభిప్రాయపడింది. సందేహాలనే ఆధారాలుగా చూపటం చెల్లదని పేర్కొంటూ.. నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటించింది.

మీడియా టుడే
శుక్రవారం, మే 8, 2026

# దివ్యాంగులకు అండగా ఉంటాం

**అర్హులందరికీ త్వరలో ఉపకరణాలు అందిస్తాం**

**ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు త్వరలో సైకిల్ పంపిణీ చేస్తాం**

**దివ్యాంగులకు సేవలందిస్తున్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులకు అభినందనలు**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**ఐఓసీఎల్ సీఎస్ఆర్ కింద జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రూ.83 లక్షల విలువైన 813 ఉపకరణాల పంపిణీ**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 07**

దివ్యాంగులకు అండగా ఉంటామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ భరోసా ఇచ్చారు. ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్ సీఎస్ఆర్ కింద దివ్యాంగులకు రూ. 83 లక్షల విలువైన 813 ఉపకరణాలు అందించగా, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సినారే కళామందిరంలో గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వినికిడి యంత్రాలు, బ్యాటరీ సైకిల్స్, సుగమ్య కేన్, స్మార్ట్ ఫోన్, ఇతర పరికరాలు అందజేశారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందని, దివ్యాంగుల కోసం రూ. 1600 కోట్లు వెచ్చిందని తెలిపారు. దివ్యాంగులకు ఇప్పటికే సహాయ పరికరాలు ఇచ్చామని, భవిష్యత్తులో అర్హులందరికీ ఇస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. ఎంతో మంది దివ్యాంగులు ఆత్మ స్థైర్యం, మనోధైర్యంతో ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. దివ్యాంగులకు అందరూ మద్దతుగా ఉండాలని, వారిలో స్ఫూర్తి నింపాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం ఇస్తున్నామని, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరగాలని, డ్రాప్ ఔట్ ఉండవద్దని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఈ మేరకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ ఏడాది కూడా సైకిల్ లు ఇస్తామని, ఈ ఏడాది 15 వేలు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. దివ్యాంగులు సంక్షేమానికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులకు అభినందనలు తెలియజేశారు.

**ఉపకరణాలతో మరింత ముందుకు వెళ్లాలి**

శిబిరంలో పంపిణీ చేసే ఉపకరణాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకొని మరింత ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. సుగమ్య భారత్ ... స్వశక్త భారత్ లో భాగంగా దేశ నిర్మాణం, అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలని కోరారు. దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించేందుకు జిల్లాలో ఆరు శిబిరాలు ఏర్పాటు చేశామని, వైద్య పరీక్షలు చేయించి అర్హులను గుర్తించామని తెలిపారు. ఈ ఉప కరణాలతో దివ్యాంగులకు ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ లో 10 మందికి ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో యూ డీ ఐ డీ కేంద్రంలో అన్ని వసతులు కల్పించామని, వైకల్య నిర్ధారణ పరీక్షలు ప్రతి నెలా చేయిస్తున్నామని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ లో మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు హెల్ప్ డెస్క్, దివ్యాంగులకు సహాయం అందించామని గుర్తు చేశారు. సిరిసిల్లలోని డే కేర్ సెంటర్ లో సేవలను దివ్యాంగులు ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారాణి,ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఐఓసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ వినీత్ కౌల్, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సీఎస్ ఆర్ హెడ్ హైదరాబాద్ కైలాస్ కాంత్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జడ్పీ సీఈవో వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వస్తావా రేట్ ఎంత






**ఆమె సీపీ సుమతి కాబట్టి ఎవరేం అనడంలేదు.అదే వేరే మహిళ అయ్యుంటే**

**రాత్రిపూట మహిళ బయట ఉంటే, ఆమెను ఏమైనా అడిగే హక్కు తమకు ఉందనే భ్రమలో వీరు బతుకుతున్నారు...సైకాలజిస్ట్ విశేష్**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 07:**

మనం 21వ శతాబ్దంలో ఉన్నాం, అంతరిక్షంలోకి వెళ్తున్నాం,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో ప్రపంచాన్ని శాసిస్తున్నాం.కానీ, మల్కాజ్‌గిరి పోలీస్ కమీషనర్ బి.సుమతి నిర్వహించిన ఒక్క 'స్టింగ్ ఆపరేషన్' మన నాగరికత అట్టడుగున ఇంకా ఎంతటి కుళ్ళిన మనస్తత్వం దాగి ఉందో బట్టబయలు చేసింది.ఒక ఉన్నత స్థాయి పోలీసు అధికారిణి సాధారణ మహిళగా రోడ్డు మీద నిలబడితే,40 మంది మగవారు ఆమెను చుట్టుముట్టి వేధించారంటే... అది కేవలం ఒక క్రైమ్ రిపోర్ట్ కాదు; అది మన సమాజం సామూహిక మానసిక వైఫల్యం.ఈ 40 మందిలో ప్రతి ఒక్కరూ ఒక వేటగాడిలా (ౖాతీవఛ్శీతీ) ప్రవర్తించడం వెనుక ఉన్న వికృత సైకాలజీని మనం లోతుగా తవ్వాల్సి ఉంది.ఒక సైకాలజిస్ట్ గా ఈ 40 మంది ప్రదర్శించిన ఆ Predatory Filth పై నా విశ్లేషణ ఇక్కడ ఇస్తున్నాను.

1 Serial Predatory Behavior

ఇక్కడ మనం గమనిం చాల్సింది ఏంటంటే ఆ 40 మంది ఒకే గుంపుగా లేరు. విడివిడిగా వెళ్తున్న బ్యాచ్‌లు కూడా ఆమెను చూడగానే ఒకేలా స్పందిం చాయి. అంటే, రాత్రిపూట తిరుగుతున్న యువతలో ఎంతమంది ఈ Objectification (స్త్రీని వస్తువుగా చూడటం) అనే మానసిక రోగంతో ఉన్నారో అర్థమవుతోంది.వీరి దృష్టిలో రాత్రిపూట ఒంటరిగా కనిపించే మహిళ ఒక మనిషి కాదు,కేవలం తమ శారీరక వాంఛలను తీర్చుకునే ఒక 'వ్యాపార వస్తువు'."రేట్ ఎంత?" అని అడిగే ధైర్యం వారికి ఎక్కడి నుంచి వచ్చిందంటే అది మన పితృస్వామ్య వ్యవస్థ వారికి ఇచ్చిన Unconscious License. ఆడపిల్ల కనిపిస్తే ముద్దైనా పెట్టాలి, కడుపైనా చేయాలి, గౌరవించాల్సిన పనిలేదు, ఆమెకు ఒక ధర కట్టి కొనొచ్చు అనే అహంకారం వీరి రక్తంలో ఇంకిపోయింది.

2 The Psychology of Male Entitlement

ఈ 40 మందిలో అత్యధికులు చదువుకున్న విద్యార్థులే కావడం అత్యంత విషాదకరం. వీరి మెదడులో ఒక ప్రమాదకరమైన Cognitive Distortion ఉంది. తాము 'మగవారం' కాబట్టి ఏదైనా చేయొచ్చు అనే Entitlement Minంవ్‌తో బతుకుతున్నారు.రాత్రిపూట మహిళ బయట ఉంటే, ఆమెను ఏమైనా అడిగే హక్కు తమకు ఉందనే భ్రమలో వీరు బతుకుతున్నారు.ఒక మహిళను మాటలతో లొంగదీసుకోవాలని చూడటం, ఆమెను భయపెట్టడం ద్వారా తాము 'శక్తివంతులం' అని నిరూపించుకోవాలని చూస్తారు. దీనినే సైకాలజీలో Toxic Masculinity అంటారు. అంటే తన బలహీనతను కప్పిపుచ్చుకోవడానికి స్త్రీపై అధికారాన్ని ప్రదర్శించడం.

**3 ఇద్దరు ముగ్గురు కలిస్తే చాలు.. మృగం నిద్రలేస్తుంది!**

ఆ 40 మంది విడివిడిగా ఇద్దరు ముగ్గురు చొప్పున వేధించారు.దీన్ని Small Group Deindividuationµ అంటారు. ఒక్కడున్నప్పుడు భయపడేవాడు కూడా, పక్కన ఇంకో స్నేహితుడు తోడవ్వగానే తన నైతికతను చంపేసు కుంటాడు. ఒకడు నీచంగా వాగితే, పక్కన ఉన్నవాడు నవ్వి ప్రోత్సహిస్తాడు. ఆ ప్రోత్సాహం వారిని మరిన్ని అసభ్య పదజాలం వాడేలా చేస్తుంది.రాత్రి చీకటి తమను గుర్తుపట్టనివ్వదు అనే ధీమా వారిని 'కవర్డ్స్' (పిరికిపందలు) నుండి 'ప్రిడేటర్స్' (వేటాడే మృగాలు) గా మారుస్తుంది.4 Dark Triadమనస్తత్వ శాస్త్రం ప్రకారం, ఇలాంటి నేరస్తులలో మూడు ప్రధాన వికృత లక్షణాలు ఉంటాయి.Narcissism: తమ కోరికలే ముఖ్యం,ఎదుటివారి గౌరవం తృణప్రాయం అనే అహంభావం.Psychopathy: ఒక మహిళకు అంతటి నీచమైన ప్రశ్న వేస్తున్నప్పుడు కనీసం మనస్సాక్షి (Conscience) అడ్డుపడక పోవడం. ఎదుటివారి వేదన వీరికి వినోదం.Machiavellianism: పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకుని, బాధితురాలిని మానిప్యులేట్ చేయడానికి ప్రయత్నిం చడం .సీపీ సుమతి గారు ఆ 40 మందికి ఇచ్చిన ట్రీట్‌మెంట్ సామాన్యమైనది కాదు. దీనిని సైకాలజీలో Cognitive Shock అంటారు."తాము ఒక 'వస్తువు' అనుకుని రేటు కట్టాలని చూసిన వ్యక్తి, తమ మెడకు బేడీలు వేసే 'అత్యున్నత శక్తి' అని తెలిసినప్పుడు వారి అహంకారం ఒక్కసారిగా కుప్పకూలి పోతుంది." "నువ్వు ఏ అమ్మాయిని చూసినా, ఆమె వెనుక ఒక సిపీ సుమతి ఉండొచ్చు అనే భయం నీ మెదడులో నిరంతరం ఉండాలి" అని ఈ ఘటన ద్వారా ఆమె సమాజానికి స్పష్టమైన ఇచ్చిన సందేశం ఇచ్చారు.ఈ భయం మాత్రమే ఇలాంటి మృగాలను అదుపులో ఉంచుతుంది. గౌరవం లేని చోట భయమైనా ఉండాలి.ఆమె సీపీ సుమతి కాబట్టి ఎవరేం అనడంలేదు. అదే వేరే మహిళ అయ్యుంటే.. "అంత అర్థరాత్రి ఆమె అక్కడ ఎందుకు ఉంది?" అని అడిగే వెధవలు కూడా మన చుట్టూనే ఉన్నారు.మనం ఇంకా ఎఱవ్‌ఱఎ దీశ్రీఖఎఱఅస్త్ర దశలోనే ఉంటే, ఈ 40 మంది మృగాల కంటే మనం భయంకరమైన వాళ్ళం.హీరోయిన్ వెంటపడటమే హీరో లక్షణం అని నమ్మే పిచ్చితనం నుండి యువత బయటకు రావాలి.తోటి మనిషి బాధను పంచుకునే 'సహానుభూతి' లేని సమాజం శవాల కుప్పతో సమానం.డిగ్రీలు వస్తున్నాయి కానీ క్యారెక్టర్ రావడం లేదు. ఈ 40 మంది విద్యార్థులకు ఇప్పుడు కావాల్సింది జైలు శిక్షతో పాటు Behavioral Therapy. "నైట్ కు వస్తావా?" అని అడిగిన ఆ 40 మంది యువకులు మన సమాజపు 'నైతిక పతనానికి' సజీవ సాక్ష్యాలు. సిపీ సుమతి గారు కేవలం ఆ 40 మందిని పట్టుకోలేదు,మన కళ్లముందు ఉన్న ముసుగును తొలగించారు.ఆ బస్టాండ్‌లో ఉన్నది కేవలం ఒక అధికారిణి కాదు,ఆమె మన సమాజపు ఆత్మగౌరవం.శిక్ష పడటం వల్ల నేరస్థుడు భయపడతాడు, కానీ సరైన సంస్కారం ఉన్నప్పుడు అసలు నేరస్తుడే పుట్టడు. ఈ 40 మంది పోకిరీల ఉదంతం ప్రతి తల్లికి, తండ్రికి ఒక మేలుకొలుపు మీ అబ్బాయిలను మనుషులుగా పెంచుతున్నారా లేక మృగాలుగా మారుస్తున్నారా? పునరాలోచించుకోండి!¬ సైకాలజిస్ట్ విశేషtFounder, Genius Matrix Hub

# చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా జంగా వెంకటరమణారెడ్డి



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 07**

రైతుల సంక్షేమం,సహకార సంఘం అభివృద్దే లక్ష్యంగా తమకు మరోసారి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్తామని చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు. చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( ఫ్యాక్స్) చైర్మన్ గా జంగా వెంకటరమణారెడ్డి, డైరెక్టర్లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మరోసారి సేవ చేసేందుకు అవకాశం రావడం సంతోషంగా ఉందని,రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అంకితభావంతో సేవలను అందిస్తామని తెలిపారు.గత పాలకవర్గమే తిరిగి బాధ్యతలు తీసుకోవాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో చైర్మన్ తోపాటు పాలకవర్గ సభ్యులమంతా మరోసారి బాధ్యతలు స్వీకరించడం జరిగిందని వెంకటరమణారెడ్డి తెలిపారు కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని మిలర్లకు తరలించేలా తమ వంతు కృషి చేస్తామని చెప్పారు.బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జంగా వెంకటరమణారెడ్డిని పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కరివేద మహేందర్ రెడ్డి,చిట్టుమల్ల శ్రీనివాస్,అందె స్వామి, పోతరవేణి శ్రీనివాస్ యాదవ్,ముద్రకోల రాజయ్య,కూతురు రవీందర్ రెడ్డి,డైరెక్టర్లు పాల్గొన్నారు.

# అన్ లోడింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**ఇల్లంతకుంట మండలంలోని కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల్లో తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 07**

కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే దాన్యాన్ని రైస్ మిల్లర్లు వెంట వెంటనే అన్ లోడింగ్ చేయించాలని కలెక్టర్ అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. మండలంలోని పెద్దలింగాపూర్, అనంతారంలోని కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గురువారం పరిశీలించారు. ధాన్యం రాశులు, కొనుగోలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

**హమాలీల సంఖ్యను పెంచాలి**

రైస్ మిల్లర్లు తమ మిల్లులో హమాలీల సంఖ్యను పెంచి కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే దాన్యం లారీలను అన్ లోడింగ్ చేయించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఇల్లంతకుంట మండలం చింతలకుంటపల్లి లోని లక్ష్మి సాయి రైస్ మిల్లు, తాళ్ళపల్లి లోని రాజ రాజేశ్వర రైస్ ఇండస్ట్రీస్ లో అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ లోడింగ్, హమాలీల సంఖ్య పెంపు తదితర అంశాలపై మిల్లర్లకు పలు సూచనలు చేశారు అదనపు కలెక్టర్ వెంట మండల తహసీల్దార్ రాచకుంట్ల సురేష్ , ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు , ఏపీఎం కుమారస్వామి తో పాటు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీలకు వంద రోజుల పని దినాలు కల్పించాలి :సర్పంచ్ దున్నా శ్రీనివాస్

**నడిగూడెం,మే 07(మీడియా టుడే)**




ఉపాధి కూలీలకు వందరోజుల పని దినాలు పూర్తయ్యే విధంగా ప్రణాళిక బద్ధంగా పనులు చేయించాలని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు.గురువారం నడిగూడెం మండల కేంద్రంలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న పనులను కార్యదర్శి యలక ఉమారాణితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండ తీవ్రతలు ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని కోరారు.కూలీల హాజరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో టీఏ అంజిరెడ్డి,వార్డు సభ్యులు దున్న లింగయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శిలాఫలకం ప్రారంభించిన 8వ డివిజన్ కార్పొరేటర్ ఎల్ సైదులు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**



నగరంలోని గోపాలపురం 8వ డివిజన్ పరిధిలో ఎల్బీనగర్ వన్ అండ్ టూ లింక్ రోడ్స్ మూడు కోట్ల ఐదు లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్లకు శిలాఫలకం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుద్దుపూడి వెంకటేశ్వర్లు కార్పొరేటర్ హాజరయ్యారు. ఈ శిలాఫలకం కార్యక్రమానికి స్థానికులు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు నారపోగు సుదర్శన్ భూక్య వెంకటేశ్వర్లు ఎస్కే రంజాన్ నాగ బ్రహ్మచారి జెట్ల రవి ఎస్.కె మహబిల్లి చంద్రమౌళి చిర్రా వెంకన్న కె భాస్కర్ రెడ్డి కనకయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘం తరపున శుభాకాంక్షలు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన బొమ్మా శ్రీరామ్ మరియు వైస్ చైర్మన్ గా ఎన్నికైన అల్లం భాస్కర్ కు ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘం అభినందనలు తెలియచేయడం జరిగింది.. ఈ అభినందనలు తెలియచేసిన వారిలో మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు పొదిల రవికుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి దేవేందర్, రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల, రాష్ట్ర కార్యదర్శి గోవింద్ శ్రీనివాస్, కె కె సి చైర్మన్ సి హెచ్ విప్లవ కుమార్,మహిళా నాయకురాళ్లు పసుపులేటి లక్ష్మీ మరియు జి శ్రీదేవి తదితరులు.

# నాటు సారాయి స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు



**ఆసిఫాబాద్( మీడియా టుడే)మే7**

డిప్యూటీ కమిషనర్ ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ ఆదేశాల మేరకు, చింతలమానేపల్లి మండలంలోని లంబడిహెట్టి, గుప్పుగుడెం గ్రామాల్లో దాడులు నిర్వహించి 40 లీటర్ల నాటు సారాయిని, 200 కేజీ ల బెల్లం , 50కేజీల పటిక ను , 400 లీటర్ల బెల్లం పానకం ను ,నాటు సారాయి ను తరలిస్తున్న బైక్ ను స్వాధీనం చేసుకొని, నలుగురి పై కేసులు నమోదు చేసి మరియు నాటు సారాయి, గంజాయి మరియు మత్తు పదార్ధాల వలన కలిగె దృష్ప్రభావాల గురించి అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ దాడులలో ఆదిలాబాద్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ అక్బర్ హుస్సేన్, ఎస్సైలు ఐ.సురేష్, పి.రాజేశ్వర్ మరియు సిబ్బంది పాల్గొన్నట్టు తేలిపారు.

# ముంపు నివారణకు నాలాల పూడికతీత పనులు

**ఉప్పల్ డివిజన్‌లో రూ.40 లక్షలతో పనులు**

**పనులను పరిశీలించిన పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్, మే 7 (మీడియా టుడే ప్రతినిధి):** వర్షాకాలంలో ముంపు సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఉప్పల్ డివిజన్‌లో ప్రధాన నాలాలలో పూడికతీత పనులు చేపట్టినట్లు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. రూ. 40 లక్షల వ్యయంతో జరుగుతున్న పనులను మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. శేషసాయి నగర్, కావేరి నగర్ కాలనీ, రామంతాపూర్ టీవీ కాలనీ ప్రాంతాల్లో నాలాల శుభ్రపరిచే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ వెనీల్ గౌడ్, ఏఈ రాజ్ కుమార్, నరసయ్య, ప్రభాకర్, రాకేష్ నాయక్, సల్లా ప్రభాకర్ రెడ్డి, పవన్, శ్రీనివాస్, వేణు, మహేశ్, సత్తిరెడ్డి, సోమరెడ్డి, జగన్ రెడ్డి, నాగేష్, రంగారెడ్డి, గల్లయ్య, ఓబుల్ రెడ్డి, సంతోష్, సమ్మయ్య, గోపీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి నగర్‌లో చలివేంద్రం ఏర్పాటు

**వేసవి దాహార్తిని తీర్చేందుకు ముందుకొచ్చిన కాంగ్రెస్ నాయకులు**

**చలివేంద్రాన్ని ప్రారంభించిన మందుముల పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్, మే 7 (మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకొచ్చి చలివేంద్రం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాలయ్య బాబు కురుమను అభినందించారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలయ్య బాబు కురుమ మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ జలీల్ పాషా, సందీప్, భాస్కర్, ఉపేందర్ రెడ్డి, వంజరి అంజయ్య, చెంచులు అంజయ్య, వెంకటేశ్వర్లు, రాము, కురుమ సంఘం అధ్యక్షుడు గోటిక సత్తయ్య, జనరల్ సెక్రటరీ సిద్ధల సురేష్, కోశాధికారి బుడపట్ల ఎల్లయ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ పాత కమిటీల రద్దు

**జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియ ప్రారంభం**

**- దళిత నాయకులు దరఖాస్తు చేసుకోవాలని పిలుపు**



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్‌కు సంబంధించిన పాత కమిటీలను రద్దు చేసి, కొత్త కమిటీల నియామక ప్రక్రియను రాష్ట్ర నాయకత్వం ప్రారంభించినట్లు ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఇందులో భాగంగా ముందుగా జిల్లా అధ్యక్షుల నియామకానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి 10 జిల్లాలకు అబ్జర్వర్లను నియమించినట్లు తెలిపారు. ఆయా జిల్లాల్లో అబ్జర్వర్లు, డీసీసీ అధ్యక్షులు, ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్‌లో పనిచేయాలనే ఆసక్తి ఉన్న దళిత నాయకులు, కార్యకర్తలు తమ బయోడేటా, దరఖాస్తులతో సంబంధిత అబ్జర్వర్లను సంప్రదించాలని సూచించారు. ఈ నియామక ప్రక్రియలో పైరవీలకు స్థానం ఉండదని, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో పనిచేసిన అర్హులైన నాయకులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా నియమితులైన అబ్జర్వర్లు ఇలా ఉన్నారు. నిజామాబాద్ చుక్క శ్రీనివాస్, ఆదిలాబాద్ సమతా సుదర్శన్, కరీంనగర్ కొరివి అరుణ్ కుమార్, నల్గొండ మందుల సూర్యకుమార్, వరంగల్ చిరంజీవి, మహబూబ్‌నగర్ వినోద్ సింగ్, రంగారెడ్డి పత్తి కుమార్, మెదక్ రాజభద్రయ్య, హైదరాబాద్ - హెచ్.ఆర్. మోహన్, ఖమ్మం వెంకట నరసయ్య.

# మోదీ సభ విజయవంతానికి కరపత్రాల పంపిణీ

**మే 10న పరేడ్ మైదాన సభకు భారీగా తరలిరావాలని పిలుపు**



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 10న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ వెనుకబడిన వర్గాల మాజీ అధికార ప్రతినిధి వేములకొండ సోమశేఖర్ పిలుపునిచ్చారు. హబ్సిగూడ విభాగం పరిధిలోని రవీందర్ నగర్ కాలనీలోని కెప్టెన్ వీరరాజిరెడ్డి పార్క్, స్నేహపురి కాలనీ పార్క్‌లలో కరపత్రాలు పంపిణీ చేస్తూ సభకు హాజరుకావాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వేములకొండ సోమశేఖర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం ప్రధాని మోదీ చేస్తున్న కృషికి మద్దతుగా ప్రతి ఒక్కరూ సభకు తరలిరావాలని కోరారు. "దేశం కోసం మోదీ -- మోదీ కోసం మనం" అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. కార్యక్రమంలో జిల్లెల రవీందర్ రెడ్డి, రంగా రవి, బండి పద్మ, కొండేరు స్రవంతి, రాఘవ రెడ్డి పాల్గొన్నారు. అలాగే పార్క్ నడకదారుల సంఘం ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి, సోమిరెడ్డి, ఎంఎం గౌడ్, మల్లారెడ్డి, సునీల్ రెడ్డి, బాలకృష్ణ గౌడ్, రామకృష్ణ సభకు హాజరవుతామని తెలిపారు.

# విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేందుకు అధ్యాపకులు ప్రత్యేక కృషి చేయాలి

**జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి సులోచన రాణి**




**నడిగూడెం, మే 07(మీడియా టుడే:)** ఈనెల 13 నుంచి నిర్వహించే ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలని ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆయా సబ్జెక్టులకు సంబంధించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి సులోచన రాణి కోరారు గురువారం నడిగూడెం కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు ఫెయిల్ అయిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు ప్రతి అధ్యాపకుడు తమకు కేటాయించిన పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరూ ప్రభుత్వ కళాశాలలోనే చేరే విధంగా ముందస్తు ప్రచారం నిర్వహించాలన్నారు ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో విద్యార్థుల నమోదు కోసం ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు జిల్లా విద్యాశాఖ అధికారిగా నియామకమై తొలిసారి నడిగూడెం కళాశాలకు విచ్చేసిన డిఐఓను ప్రిన్సిపల్ డి విజయ నాయక్ అధ్యాపకులు ఘనంగా సత్కరించారు మార్చి 2026 ఫలితాల్లో సబ్జెక్టు వారీగా కళాశాల వారీగా ఉత్తీర్ణత శాతాన్ని పరిశీలించి భవిష్యత్తులో మరింత మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు సంబంధించిన అధ్యాపకులకు తగిన సూచనలు చేశారు కార్యక్రమంలో అధ్యాపకులు జాన్ పాషా శ్రీధర్ కృష్ణ మహేష్ ఈశ్వర్ ఉపేందర్ శ్రీనివాస్ వీరన్న నాగరాజు మదర్ రజిత శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు కాటమరాజు ధనుంజయ్ పాల్గొన్నారు

# పేరుకే కొనుగోలు కేంద్రాలా

**ధాన్యం కొనుగోలు చేసేదెప్పుడు**

**- ఫోటోలకు ఫోజులు తప్ప రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదు**

**బీజేపీ దళిత మోర్చా నాయకులు హరీష్**



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 07** : ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు పేరుకే ప్రారంభించారని, ఇప్పటికీ వడ్ల కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో ప్రారంభం కాలేదని బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి దాదాపు 15 నుండి 20 రోజులు గడిచినా ఇప్పటికీ రైతుల వడ్లకు తూకం వేయడం లేదన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని, ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప రైతులకు ఉపయోగపడే చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద కుప్పలుగా ఉన్న వడ్ల రాశులు అకాల వర్షాలకు తడిసి రైతులకు భారీ నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) సన్నాహక

**ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే వేతనాలు నిలిపివేస్తాం - కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నిజామాబాదు, మే 07 (మీడియా టుడే ప్రతినిధి):** ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) సన్నాహక ప్రక్రియను ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఎస్.ఐ.ఆర్ మ్యాపింగ్ అమలు తీరు,పై కలెక్టర్ గురువారం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ఏ.ఈ.ఆర్.ఓలు, బీ.ఎల్.ఓ సూపర్వైజర్లతో సమీక్ష నిర్వహించారు. ఒక్కో పోలింగ్ కేంద్రం వారీగా ఎస్.ఐ.ఆర్ మ్యాపింగ్ అమలును పరిశీలిస్తూ, పనితీరులో వెనుకంజలో ఉన్న ఏ.ఈ.ఆర్.ఓలు, బీ.ఎల్.ఓ సూపర్వైజర్లను కారణాలు అడిగి తెలుసుకున్నారు. అర్బన్ లో మ్యాపింగ్ ప్రక్రియ మందకొడిగా సాగడం వల్ల నిజామాబాద్ జిల్లా సగటుపై ఇది ప్రభావం చూపుతోందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ అమలులో స్పష్టమైన ప్రగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రం వారీగా బీఎల్ఓలతో మ్యాపింగ్ ను పక్కాగా జరిపించాలని, రోజువారీగా నిశిత పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ఎస్.ఐ.ఆర్ సన్నాహక ప్రక్రియ అమలులో పురోగతిపై తాను వారం రోజుల తర్వాత మళ్ళీ సమీక్ష నిర్వహిస్తానని అన్నారు. స్పష్టమైన పురోగతి కనిపించాలని, ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, వారి వేతనాలు నిలిపివేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పనితీరు సక్రమంగా లేని ఇద్దరు ఆర్.పీలకు షోకాజ్ నోటీసులు అందించి విధుల నుండి తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తన అనుమతి లేకుండా బీఎల్ఓ ల మార్పులు, చేర్పులు చేయకూడదని స్పష్టం చేశారు. ఓటరు జాబితాలో బోగస్ ఓటర్లు, చనిపోయిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు ఉండరాదని, అదే సమయంలో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి తప్పిపోకూడదని అన్నారు. ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతోనే ప్రత్యేక సమగ్ర సవరణను ఎన్నికల సంఘం చేపట్టిందని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకునేలా చూడాలని, మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి కోసం వారి సహకారం తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక సమరణ ప్రక్రియ చేపట్టడం వల్ల ఓటరు జాబితాలో నిజమైన ఓటరు ఖచ్చితంగా ఉంటారని తెలిపారు. డూప్లికేట్ ఓటర్లతో పాటు మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిపోయిన, రెండు ఓట్లు ఉన్నవాళ్ల ఓట్లు మాత్రమే తొలగిస్తారని తెలిపారు. ఎవరూ అపోహకు గురి కావద్దని కలెక్టర్ సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ తరువాత ఎవరైనా ఓటు హక్కు రాని వారు ఉంటే ఆక్షేపణ చేయవచ్చని అన్నారు. సమీక్షలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్, నిజామాబాద్ సౌత్ తహసీల్దార్ శ్రీధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అర్హులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ - -ఎల్-3 దరఖాస్తుల పరిశీలనలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి.**

**-నిర్మాణంలో ఉన్న 2బిహెచ్‌కే ఇళ్లపై సమగ్ర నివేదిక సమర్పించాలి.**

**-2బిహెచ్‌కే, ప్రజా దర్బార్, ఇందిరమ్మ ఇళ్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** 2 బిహెచ్‌కే గృహాలు, ప్రజా దర్బార్ వినతులు, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి అర్హులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో కలిసి 2బిహెచ్‌కే గృహాలు, ప్రజా దర్బార్ దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల అంశాలపై సమీక్షించారు.

**జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ**

ప్రజా దర్బార్ కార్యక్రమంలో మొదటి 7 క్లస్టర్లలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులలో 78 దరఖాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలు అందలేదని, తదుపరి సమావేశం నాటికి వాటి పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. 7 క్లస్టర్లలోని ఎల్-3 దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి, అర్హులుగా గుర్తించిన వారిని ఎల్-1 కేటగిరీకి మార్చాలని సూచించారు. ఎల్-3 వెరిఫికేషన్‌ను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, ఒకే ఇంట్లో బహుళ కుటుంబాలు నివసిస్తూ బీపీఎల్ అర్హత కలిగి ఉంటే కొత్త ఇళ్ల మంజూరుకు అర్హులుగా పరిగణించాలని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 6,107డబుల్ బెడ్ రూం ఇళ్లు పూర్తయ్యాయని, 655 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని, 467 ఇళ్లు ప్రారంభం కాలేదని తెలిపారు. ప్రారంభం కాని ఇళ్లను రద్దు చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులను ఎంపిక చేసి 6,094 మందికి ఇళ్లను అప్పగించినట్లు వెల్లడించారు. భూమిలేని పేద లబ్ధిదారులకు నిర్మాణంలో ఉన్న 655 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనులపై ఎంత మొత్తం మంజూరైందో, ఇప్పటి వరకు ఎంత వ్యయం జరిగిందో, జీ ప్లస్ వన్ తరహా ఇళ్లు ఎన్ని ఉన్నాయో, వ్యక్తిగత ఇళ్లు ఎన్ని నిర్మాణంలో ఉన్నాయో సమగ్ర నివేదిక తయారు చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న వ్యక్తిగత ఇళ్లను నేరుగా లబ్ధిదారులకు అప్పగిస్తే, వారు ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద మిగిలిన నిధులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. జీ ప్లస్ వన్ నిర్మాణాలను పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, లబ్ధిదారుల ఎంపిక పూర్తయ్యిందా లేదా అన్న వివరాలు కూడా నివేదికలో పొందుపరచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ శ్రీనివాస్, ఈడీఎం దుర్గాప్రసాద్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ జాహేదా, సీఎల్‌టీసీ బి. లావణ్య, కె. రాహుల్, డీఈ జాగారం, ఏఈలు స్నేహ, యాకేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు




**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 7)**
జోగులాంబ గద్వాల జిల్లా రాజీవ్ మార్గ్ లో ఉన్న మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టీయూ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గిరిజనులు పేద ప్రజల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహా విప్లవ యోధుడని పేర్కొన్నారు. 1922లో మన్యం ప్రాంత ప్రజలపై బ్రిటిష్ అధికారులు చేస్తున్న దోపిడీ అణచివేతలకు వ్యతిరేకంగా గిరిజన యువకులను సంఘటితం చేసి పోరాటాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు త్యాగస్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని అన్నారు. దేశంలో రోజు రోజుకు మహిళలు బాలికలపై పెరుగుతున్న అత్యాచారాలు హత్యలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ప్రజల ప్రాణాలకు,హక్కులకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. సమాజంలో పెరుగుతున్న సామ్రాజ్యవాద కార్పొరేట్ విష సంస్కృతికి వ్యతిరేకంగా యువత ముందుకు వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు ఆశయాలను కొనసాగిస్తూ పేదలు,కార్మికులు, రైతుల హక్కుల కోసం పోరాడడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంజిపేట కోల ఆంజనేయులు రామకృష్ణ హరి పౌల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి క్యాంపు కార్యాలయంపై దాడి దుర్మార్గం

## దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి - గుగులోతు నీలా హేమ్లా నాయక్

**మీడియా టుడే గరిడేపల్లి మే7:**
కరీంనగర్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లా నాయక్ తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ భేదాలు ఉండొచ్చని కానీ దాడులు హింసాత్మక చర్యలు ఏ మాత్రం సమర్థనీయం కాదన్నారు. దేశంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇటువంటి దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార అహంకారంతో బిఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే చర్య అని మండిపడ్డారు. ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న బిఆర్ఎస్ ఆదరణను చూసి ఓర్వలేకే ప్రతిపక్ష నాయకులపై కుట్రపూరిత దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై దాడి చేయడం సిగ్గుచేటు చర్య అని పేర్కొన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకనే ఇటువంటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. దాడులకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిం చాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎలాంటి బెదిరిం పులకు భయపడరని, ప్రజల అండతో మరింత బలంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.



# చికాగో అమరుల స్ఫూర్తితో ఉద్యమిద్యం

## నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

## పోటు లక్ష్మయ్య - సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి



**మీడియా టుడే గరిడేపల్లి మే7:**
గరిడేపల్లి మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా గ్రామ శాఖ కార్యదర్శి మేకల కనకరావు అధ్యక్షతన నాలుగు సెంటర్ లో జెండా ఆవిష్కరణ చేసి మేడే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, గ్రామ శాఖ కార్యదర్శి మేకల కనకరావు లు మాట్లాడుతూ కార్ఖానాలు, ప్రైవేటు కంపెనీలలో కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా 140 సంవత్సరాల క్రితం అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికులు చేసిన పోరాట ఫలితంగా 8 గంటల పనిదినాలు సాధించారన్నారు. నాటి నుండి ప్రపంచ వ్యాప్తంగా మే 1 నుండి 7 వరకు మేడే వారోత్సవాలు వాడవాడను జరుపుకుంటున్నారు. కార్మికుల శ్రమ దోపిడిని పెట్టుబడుదారులు, ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు, ప్రభుత్వాలు, పాలకులు కొనసాగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరించి వేస్తున్నారు. కార్మికులు కార్మిక సంఘాలను నిర్మాణం చేసుకోనివ్వకుండా, సమ్మెలు, ఇతర అనేక రకాల హక్కులను కోల్పోయే ప్రమాదంలో కార్మిక రంగం ఉందన్నారు. కార్మికులను విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నారన్నారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు, పాలకులు కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడుదారులకు దళారులుగా మారి కార్మికుల శ్రమ దోపిడిని కొనసాగించే కుట్రలు చేస్తున్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు ఐక్యం కావాలన్నారు. దోపిడీ పీడిన లేని సమసమాజ స్థాపన కోసం చికాగో అమరులు అందించిన ఎర్రజెండా చేతబుని ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మేకల రాజేశ్వరి, బి ఓ సి రాష్ట్ర నాయకులు కామల్ల శ్రీను, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు మాశెట్టి అంజయ్య, గండు నగేష్, పర్వతాలు, చింతమల అంజయ్య, నరేష్, మంగమ్మ, సువార్త, కోటయ్య, బిక్షం, శ్రీహరి, టి సూర్యం, లక్ష్మీ, చంద్రకళ, నాగేంద్ర, లచ్చయ్య, నరేష్, మల్లయ్య, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవం

**మీడియా టుడే గరిడేపల్లి మే7:**
గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామం లో సిపిఎం సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం చేయటం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.కె.యాకోబు హాజరైనారు, కార్యక్రమానికి అధ్యక్షుడిగా సిపిఎం పార్టీ శాఖకార్యదర్శి సుందరి వీర రాఘవయ్య అధ్యక్షత న జరిగినది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించిసిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.కె. యాకోబుసిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికులు 14 గంటలుపని విధానాన్ని 8 గంట లు అమలు చేయాలని పెద్ద ఎత్తున ధర్నా చేస్తున్న క్రమంలో అక్కడున్నటువంటి పెట్టుబడిదారులు పోలీసు యంత్రాంగంతో కాల్పులు జరపడం జరిగినది ఆ కాల్పులలో వేలాదిమంది కార్మికులు మరణించడం జరిగినది ఆ పోరాట ఫలితమే మేడే ఈనాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఉద్యమిస్తున్నదని అన్నారు ఈ కార్యక్రమంలోసిఐటియు నాయకులు అమరగాని గురవయ్య జుట్టు కూడా వెంకటేశ్వర్లు బొల్లేపల్లిశ్రీనివాసు ఆవుల సైదులు ఎల్లావులనారాయణ జుట్టు కొండమట్టయ్య సుందరి రమాదేవి జుట్టు కొండ కలమ్మ పాలెల్లి జంగయ్య జుట్టు కొండ వీరస్వామి పెండెం ధనమూర్తి పాలెల్లి సూరయ్య బంగారు శ్రీనివాసు కొత్తకొండ సైదులు భూతం నాగరాజు తుమ్మల వెంకటేశ్వర్లు పెండెం శేఖర్ జుట్టు కొండశ్రీనివాసు పెదమర్తి సైదులు దొంతగాని లక్ష్మయ్య ఇండ్ల వెంకటేష్ బంగారు రాజేష్ పాలెల్లి రాజు పోలంపల్లి గోపయ్య షేక్ సైదులు ఎడ్ల పిచ్చమ్మ బండారు రాంబాబు గూడెపురాములు పెదమర్తి వెంకటయ్య అమరగాని వెంకటయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



# క్షణికావేశాలతో నేరాలకు పాల్పడితే కఠినమైన జైలు శిక్షలు తప్పవు

## సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ




**కోదాడ, మే 07 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణంలో బస్టాండ్ ఎదురుగా జరిగిన మహిళ హత్యకు సంబంధించి ఘటన స్థలాన్ని గురువారం డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఇన్స్పెక్టర్ శివశంకర్ పోలీస్ అధికారులతో కలిసి ఎస్పీ నరసింహ పరిశీలించారు. సంఘటన జరిగిన చోట దుకాణదారులను ఆరా తీశారు, సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని,రిమాండ్ కు తరలించాలని తెలిపారు. జైలు శిక్ష పడేలా దర్యాప్తు చేసి సాక్షులను బాధితులను విచారించి నేరాభియోగ పత్రాలను కోర్టుకు దాఖలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమస్యలు ఉంటే సమరయస్యంగా పరిష్కరించుకోవాలని క్షణికావేశంతో తప్పులు చేసిన వివాదాలకు పాల్పడిన నేరాలు చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చట్టాలు బలోపేతం చేయబడ్డాయని, కేసుల్లో సాంకేతికతతో వేగవంతమైన దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ఈ సంఘటనకు సంబంధించి వేగంగా దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇలాంటి సంఘటనలకు పాల్పడేవారు ఎంతటి వారైనా పోలీస్ శాఖ ఉపేక్షించాలని చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎస్పీ వెంట స్థానిక డిఎస్పి శ్రీనివాసరెడ్డి, కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్, ఎస్సై సుధీర్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# జన గణన అవగాహన కార్యక్రమం 2027



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 7)**
జోగుళాంబ గద్వాల జిల్లా లో జన గణన అవగాహన కార్యక్రమం 2027 నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు మాట్లాడుతూ జన గణన అనేది దేశ అభివృద్ధికి ఎంతో ముఖ్యమైన ప్రక్రియ. ప్రజల సంఖ్య విద్య ఉపాధి నివాస పరిస్థితి వంటి వివరాలను సేకరించడం ద్వారా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయగలదు. ఈ లక్ష్యంతో 2027 జనగణన అవగాహన కార్యక్రమం నిర్వహించ పడుతుందన్నారు ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు జనగణన యొక్క ప్రాముఖ్యతను వివరించేందుకు ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం. ప్రతి కుటుంబం సరైన సమాచారాన్ని అందించడం వల్ల ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరుతాయని అన్నారు జనగణ సమయంలో ప్రజలు సహకరించాల్సిన విధానాన్ని ఇంటింటికి వచ్చే సిబ్బందికి సరైన సమాచారం ఇవ్వాలని అలాగే జనగణన ద్వారా దేశాభివృద్ధికి ప్రతిపరుడు భాగస్వామి కావాలని తెలిపారు గద్వాల పట్టణంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రెవిన్యూ డిప్యూటీ తాసిల్దార్ అజిత్ కుమార్ పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు,విద్యాశాఖ ఉద్యోగులు రేషన్ డీలర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో మోదీ సభకు గోడలపై ప్రచారం

## మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావుతో కలిసి ప్రజలకు పిలుపు




**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 10న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు జన సమీక రణలో భాగంగా రామంతాపూర్ విభాగంలో గోడలపై ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొని గోడలపై ప్రచార చిత్రాలు వేశారు. సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విభాగ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా, ముత్తినేని జగదీష్, వల్లపు జగన్ యాదవ్, సంకురి కుమారస్వామి, ఉలుగొండ నారాయణదాసు, వేముల తిరుపతయ్య, బొడ్డుపల్లి శ్రీనివాస్, కామేశ్వరరావు, తమ్మలి రవి, ప్రభు లింగం, దేవా, సురేష్ పాల్గొన్నారు. దేశాభివృద్ధి, బలమైన భారత నిర్మాణం కోసం ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలని నాయకులు కార్యకర్తలు, అభిమానులకు సూచించారు. రామంతాపూర్ విభాగం నుంచి వేలాది మంది సభకు హాజరవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ

**మీడియా టుడే గరిడేపల్లి మే7:**



గరిడేపల్లి మండల కేంద్రంలో జోరుగా ఉపాధి హామీ పనులు మొదలైనవి ఇట్టి పనులను గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ ,కార్యదర్శి నాగేశ్వరరావు, పరిశీలించి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమం లో ఫీల్డ్ అసిస్టెంట్ సరిత,ఆశా వర్కర్ ఉమా,ఉప సర్పంచ్ మాతంగి సంజీవ. వార్డు మెంబర్ చిక్కుళ్ళ మట్టయ్య. మేట్లు మేకపోతుల శ్రీనివాస్, యడవెల్లి నాగరాజు. పెండెం సోమశేఖర్,మేకపోతుల నరేష్. పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయడం కోసం సివిల్ సప్లై ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష




**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 07**
ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సివిల్ సప్లై , ట్రాన్స్ పోర్టర్ల తోని సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏఎంసి మరియు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు సెంటర్లో అవసర నిమిత్తం లారీలను అందుబాటులో పెట్టాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఏఎంసీలలో వరి ధాన్యం తో పాటు మక్కలు సైతం కొనుగోలుతో చేస్తున్నాం కాబట్టి ఎక్కువ మొత్తంలో లారీలను పెట్టాలని ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో ప్రాధాన్యత ప్రకారం ఉదయం 7 గంటలకు అన్ని సెంటర్ లలో లారీలను ఉండాలని లేనియెడల జరిమానా విధించబడుతుందని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. మిల్లులకు తరలించిన ధాన్యాన్ని 6 గంటల లోపు దిగుమతి చేసుకోవాలని లేనియెడల ఆయా మిల్లర్ యజమానులను జరిమానా విధించాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. డివిజన్ వారిగా ఆయా ఆర్డీవోలు పూర్తి కొనుగోలను మానిటర్ చేస్తున్నారని, రైస్ మిల్ వద్ద రెవెన్యూ అధికారులను నియమించి ఆలస్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏ సెంటర్ లో కూడా రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులకు కావలసిన లారీలను సప్లై చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెటింగ్ జెనరల్ మేనేజర్ అభిషేక్ సింగ్, ఆర్డీఓ రామ్మూర్తి, జిల్లా సివిల్ సప్లై అధికారి తనూజ, డిఎం సివిల్ సప్లై గోపి కృష్ణ, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 13 కోట్లతో పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్

# అభివృద్ధి పనులు ప్రారంభించిన చైర్మన్ శివానందం



**పటాన్ చెరు ప్రతినిది మీడియా టుడే, మే 7 :** పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్‌లో గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. సుమారు రూ.13 కోట్ల అంచనా విలువ కలిగిన ఈ అభివృద్ధి కార్యక్రమం, గత పదేళ్ళుగా నిలిచిపోయిన వివిధ ప్రాజెక్టులను పూర్తి చేసే లక్ష్యంతో చేపట్టబడింది. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నాయకత్వంలో మార్కెట్ కమిటీ సభ్యులందరూ ఏకతాటిపై నడుస్తూ, ఈ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను నేడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ శివానంద్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులన్నీ రాబోయే ఆరు నెలల్లో పూర్తి చేసి, పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజల వినియోగం కోసం అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. రైతాంగానికి మరింత మెరుగైన సేవలు అందించే దిశగా మార్కెట్‌ను మరింత బలోపేతం చేస్తామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీ రాజశేఖర్, మార్కెట్ డైరెక్టర్లు, కార్యదర్శులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# కుట్టుమిషన్ శిక్షణ శిబిరాలను మహిళలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కె.హరిత



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (మీడియా టుడే)మే 7** కుట్టుమిషన్ శిక్షణ శిబిరాలను మహిళలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లాలోని రెబ్బెన మండల కేంద్రంలో మహిళా సాధికారత సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ ఉచిత శిక్షణ శిబిరాన్ని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కామ్రే అనిల్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుట్టుమిషన్ శిక్షణ ద్వారా మహిళలు జీవనోపాధిని పొందవచ్చని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మహిళలు వస్త్రధారణ పై ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నందున, తదనగుణంగా ఎంబ్రాయిడరీ డిమాండ్ ఉన్నందున మహిళలు కుట్టుమిషన్ శిక్షణ తీసుకోవడం ద్వారా జీవనోపాధి పొందవచ్చని తెలిపారు. కుట్టుమిషన్ల శిక్షణను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, శిక్షణలో అందిస్తున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహిళలకు శిక్షణ అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని, శిక్షణ పొందిన మహిళలు నలుగురికి ఉపాధి కల్పించాలని తెలిపారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికార దాసోసైటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కుసుమ విజయ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అల్లూరి



**నిజామాబాదు, మే 07 (మీడియా టుడే ప్రతినిధి):** గిరిజనుల హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకొని నగరంలోని కోట గల్లీలో గల విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన్యం వీరుడి త్యాగం చిరస్మరణీయమన్నారు. బ్రిటిష్ పాలన వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. సమాజంలో అణగారిన వర్గాల కొరకు జీవించిన మహా నాయకుడన్నారు. యువతలో దేశభక్తి ధైర్యం సేవా భావం పెంపొందించాల్సిన అవసరాన్ని అల్లూరి జీవితం నేర్పుతోందని స్పష్టం చేశారు. అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆదేశాలతో నగరానికి చెందిన అడ్వకేట్ దేశపతి సుదర్శన్ రావు 1987లో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి సంవత్సరం జయంతి తో పాటు వర్ధంతిని నిర్విరామంగా చేస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు చింతకాయల రాజేందర్, మఠం పవన్, జ్యోతి మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం, దేవా తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

### రైతుల వడ్లు రాశులు (డంపింగ్) ను సందర్శించిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

### బాసు హనుమంతు నాయుడు



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి( మే 7)** తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన పంట కొనుగోలు చేయడంలో మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని బాసు హనుమంతు నాయుడు ఆరోపించారు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం మాచర్ల గ్రామంలో వడ్ల డంపింగ్ ను రైతులు పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు అనంతరం ్రాజూ చైర్మెన్,సంబంధిత అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి వెంటనే కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్ల గ్రామంలో రైతులు 25 రోజుల నుంచి వడ్లను డంపింగ్ చేసినా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంపై ఆయన మండిపడ్డారు. అధికారులు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం సాగు నీటు అందించడంలో వైఫల్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో, కాంటాలు పెట్టడంలో వైఫల్యం కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం,బడాయిగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యం చెందిందని అన్నారు. ఈదురుగాలులు, అకాల వర్షాలతో రైతులు దినదినగండంగా గడుపుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంది అని మండిపడ్డారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు తీసుకున్నారు అని అన్నారు. కెసిఆర్ పంటలు కోయకంటే ముందే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే వారని. పంటలు వేయకంటే ముందే పంట ఖర్చుల కోసం రైతు బందు ఇచ్చే వారని. పంట కొనుగోలు చేసాక వెంటనే డబ్బులు ఇవ్వడం తో పాటు బోనస్ కూడా నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసేవారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ వెస్ట్ సైడ్‌లో కొత్త మంచినీటి కనెక్షన్ ప్రారంభం

### గ్రీన్ రిడ్జ్ అపార్ట్మెంట్‌లో తొలి నీటి సరఫరా ప్రారంభించిన సంతోష్ కుమార్



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లేఔట్ వెస్ట్ సైడ్ ప్రాంతంలోని గ్రీన్ రిడ్జ్ అపార్ట్మెంట్‌లో కొత్త మంచినీటి నల్ల కనెక్షన్‌ను హెచ్ఎండబ్ల్యూఎస్ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వెస్ట్ సైడ్ ప్రాంత వాసులు సంతోషం వ్యక్తం చేశారు. మంచినీటి సరఫరా కోసం కృషి చేసిన ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు అపార్ట్మెంట్ వాసులు ధన్యవాదాలు తెలిపారు .కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సుప్రియ, ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల మధుసూదన్ రెడ్డి, శివప్రసాద్, విష్ణువర్ధన్ రెడ్డి, కమల్, మాధవ రెడ్డి, స్వప్న, టీవీఎస్ఎస్ కృష్ణ, గోవర్ధన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర మే 07** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసిం హస్వామి ఆలయ వ్యవస్థాపక చైర్మన్ మల్లారపు లక్ష్మీనా రాయణ - ఇందిర దంపతులు గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వీరికి అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.సింహాద్రి అప్పన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఆలయ మంటపంలో వేద పండితులు వారికి వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం స్వామివారి శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలను చైర్మన్ దంపతులకు అందజేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో చీర్యాల ఆలయ ధర్మకర్తలు శ్రీహరి దంపతులు, హరి మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. చీర్యాల క్షేత్ర అభివృద్ధిలో చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ దంపతులు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

## అభివృద్ధి పనుల్లో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాలి

### పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**గుమ్మడిదల / పటాన్ చెరు, మీడియా టుడే, మే 7 :** గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయంలో హెట్రో పరిశ్రమ సౌజన్యంతో రూ. 80 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న అదనపు అంతస్తులు, పశువుల ఆసుపత్రిలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో రూ. 33 లక్షల రూపాయలు నిర్మించి తలపెట్టిన అదనపు గదుల నిర్మాణ పనులకు గురువారం ఉదయం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం..ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్న లక్ష్యంతో గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయం అదనపు అంతస్తుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన పరిశ్రమల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ గుమ్మదల మున్సిపాలిటీ, మండల పరిధిలోని వివిధ వార్డులు, గ్రామాల పరిధిలోని 26 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల ద్వారా మంజూరైన రూ.26 లక్షల రూపాయల విలువైన చెక్కులను పటాన్ చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు పంపిణీ చేశారు.

## రామంతపూర్‌లో మోదీ సభకు కరపత్రాల పంపిణీ

### మే 10 సభను విజయవంతం చేయాలని బీజేపీ శ్రేణుల పిలుపు



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 10న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రామంతపూర్‌లో భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు.రామంతపూర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో వెంకట్ రెడ్డి నగర్ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సభకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం ప్రధాని మోదీ చేస్తున్న కృషికి మద్దతుగా ప్రతి ఒక్కరూ సభకు తరలిరావాలని కోరారు. "దేశం కోసం మోదీ -- మోదీ కోసం మనం" అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కల్పించారు.కార్యక్రమంలో వల్లపు జగన్ యాదవ్, గడ్డం సాయికిరణ్, చెల్లోజు ఎల్లాచారి, దారం వెంకట్ రాజ్ గుప్తా, ఆవుల సుధాకర్, రాగి లతారెడ్డి, పుచ్చల అశోక్, పీసరి శంకర్, జి. హరిబాబు, దర్శనాల సుధాకర్, బయిగల్ల భరత్, ఎండపల్లి సుదర్శన్ రెడ్డి, రఘువీర్, శ్రీనివాస్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మిడిహెట్టి పర్యటనకు మంత్రులు జూపల్లి గడ్డం వివేక్ రేపు క్షేత్రస్థాయిలో పరిశీలన

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (మీడియా టుడే)మే 7** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, శుక్రవారం ఉదయం 7:30 గంటలకు తుమ్మడిహెట్టి ప్రాంతంలో క్షేత్రస్థాయి పర్యటన చేయనున్నారు.ప్రాణహిత ప్రాజెక్టులో కీలకమైన తుమ్మడిహెట్టి వద్ద బరాజ్ నిర్మాణం, నీటి లభ్యత, ముంపు, సాగునీటి పారుదల వంటి అంశాలపై మంత్రులు లోతుగా సమీక్షించనున్నారు. పర్యటనలో భాగంగా మంత్రులు సంబంధిత నీటి పారుదల శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశం కానున్నారు. బరాజ్ నిర్మాణానికి సంబంధించి ప్రస్తుతం ఉన్న నీటి లభ్యత గణాంకాలు, రైతులకు అందాల్సిన ప్రయోజనాలపై అక్కడికక్కడే చర్చించి, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు.

## గాంధీనగర్‌లో రోడ్డు గుంతల మరమ్మతులకు కాంగ్రెస్ నాయకుడు రఫీక్ చర్యలు

### ప్రజల ఫిర్యాదుతో వెంటనే స్పందించి పనులు చేపట్టించిన డివిజన్ అధ్యక్షుడు



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):** రామంతపూర్ గాంధీనగర్ ప్రాంతంలో రోడ్డు గుంతల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ స్పందించి మరమ్మతు పనులు చేపట్టించారు.స్థానికుల ఫిర్యాదుతో ఘటన స్థలానికి చేరుకున్న రఫీక్, అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం స్వయంగా పర్యవేక్షిస్తూ రోడ్డు గుంతలను పూడ్చించే పనులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, రామంతపూర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో మొగలి లింగం, లఘు స్వామి, శ్రీనివాస్ గౌడ్, నరసింహ, నరేష్, ఎండీ షకీల్, సూరి ఐకాన్ తదితరులు పాల్గొన్నారు.

## బీరంగూడ డివిజన్‌లో నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, 7 :** నియోజక వర్గంలోని గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి బీరంగూడ డివిజన్ సృజన లక్ష్మీ నగర్ కాలనీలో 100 కెవి నూతన ట్రాన్స్ఫార్మర్‌ను అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో విద్యుత్ లోడ్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో సహకరించిన విద్యుత్ శాఖ అధికారులకు అభినందనలు తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం ప్రత్యేకంగా సహకరించిన డీఈ, ఏఈలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘన సన్మానం



**రాయికల్: మీడియా టుడే:మే 7:** శివాజీ గోనెకాపు రెడ్డి యువజన సంఘ భవన నిర్మాణము కోసం ఎంపీ నిధుల నుండి 4 లక్షల రూపాయలు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించిన బిజెపి పట్టణ అధ్యక్షులు కుర్మ చిన్న మల్లారెడ్డిని గోనేకాపు రెడ్డి సంఘ సభ్యులందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కుంబాల శ్రీనివాస్ రెడ్డి, పాతూరి రమాపతి రెడ్డి, జలపతి రెడ్డి, లింగారెడ్డి, కొయ్యడి మహిపాల్ రెడ్డి, ఎద్దండి రాజు రెడ్డి, కుర్మ రాము రెడ్డి, నారాయణ రెడ్డి,రాజేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రాజ రెడ్డి, సుభాష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ చికిత్సకు లక్ష రూపాయల ఎల్‌వోసీ మంజూరు

### సాయిజెన్ శేఖర్ చేతుల మీదుగా బాధితుడికి ఎల్‌వోసీ పత్రం అందజేత



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):** రాఘవేంద్ర నగర్‌కు చెందిన చంద్రశేఖర్ అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చులకు సుమారు రెండు లక్షల రూపాయలు అవసరమని వైద్యులు తెలిపారు.మధ్యతరగతి కుటుంబానికి చెందిన చంద్రశేఖర్ ఆర్థిక ఇబ్బందులతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి సహాయం కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే లక్ష రూపాయల ఎల్‌వోసీ మంజూరు చేయించారు.ఎల్‌వోసీ పత్రాన్ని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్ చంద్రశేఖర్‌కు అందజేశారు.కార్యక్రమంలో కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వివిధ కేసులలో స్వాధీనం , సీజ్ చేసుకున్న 15 వాహనాల యజమానులు

**సరైన పత్రాలు చూపెట్టి తీసుకవేళ్ళవచ్చు : జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 07** : జిల్లా పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో వివిధ సందర్భాల్లో స్వాధీనం/సీజ్ చేసుకున్న మరియు రోడ్లపై వదిలివేయబడిన 15 వాహనాలను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.అట్టి వాహనాలలో 15 ద్విచక్ర వాహనాలు ఉన్నాయని తెలిపారు.ఆయా వాహనాల యజమానులు ఈ రోజు నుండి ఆరు నెలల లోపు సరైన ధృవపత్రాలు చూపించి వాహనాలను తిరిగి తీసుకువెళ్లవచ్చని , వాహన యజమానులు అందుబాటులో లేని పక్షంలో వారి కుటుంబ సభ్యులు సరైన పత్రాలు సమర్పించి వాహనాలను తీసుకువెళ్లవచ్చని తెలిపారు.ఒకవేళ నిర్ణీత గడువులోగా ఎవరూ వాహనాలను తీసుకుపోని యెడల ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆరు నెలల అనంతరం వాహనాలను వేలం వేయడం జరుగుతుందని ఎస్పీమహేష్ బి గితే . తెలిపారు. వాహన యజమానులు సంబంధిత పత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలోని మోటార్ వెహికల్ సెక్షన్‌ను సంప్రదించాలని సూచించారు.ఇతర సమాచారం కోసం 87126 56428, 90009 10619 ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## రూ.70 లక్షల అంచనా వ్యయంతో పటాన్ చెరు లోని సాకి చెరువులో గుర్రపుడెక్క తొలగింపు పనులు



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 7 :** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి పక్కన గల సాకి చెరువులో పేరుకుపోయిన గుర్రపుడెక్క తొలగింపు పనులను శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి , పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పలువురు నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాకి చెరువులో చెరువు నిండా పేరుకుపోయిన గుర్రపు డెక్క వల్ల చెరువు అంతా మురికిమయంగా మారుతోందని, అలాగే చెరువులోని చేపలు మరియు ఇతర జీవరాశులకు ఆక్సిజన్ సమస్య కూడా ఏర్పడుతుంది కాబట్టి ఈ సమస్యను తొలగిస్తూ, చెరువును శుభ్రంగా మార్చేందుకు, గుర్రపు డెక్క తొలగింపుతో చెరువులోని జీవరాశులకు ఆక్సిజన్ అందేలా చేసేందుకు రూ. 70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో, భారీ యంత్రాలతో గుర్రపు డెక్క తొలగింపు పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అలాగే అతి త్వరలోనే పటాన్ చెరు డివిజన్ పరిధిలోని తిమ్మక చెరువు, జేపీ కాలనీ పరిధిలోని దోషం చెరువులలో కూడా గుర్రపు డెక్క తొలగింపు పనులను ప్రారంభిస్తామని మెట్టు కుమార్ యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సపానదేవ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ , నర్రా బిక్షపతి ,టప్పు కుమార్, జలగరి ఎట్టయ్య , నాగసాని సత్తయ్య, వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 18న జిల్లా స్థాయిలో మాక్ ఎక్సర్‌సైజ్ విపత్తుల సన్నద్ధతపై పకడ్బందీ ఏర్పాట్లు



**నిజామాబాదు, మే 07 (మీడియా టుడే ప్రతినిధి):**
ప్రకృతి విపత్తులు, వరదలు సంభవించిన సమయాలలో చేపట్టాల్సిన తక్షణ చర్యలపై అవగాహనతో పాటు సన్నద్ధతను మరింత పెంపొందించేందుకు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సహకారంతో ఈ నెల 18న జిల్లా స్థాయిలో ప్రయోగాత్మకంగా నిర్వహించనున్న మాక్ ఎక్సర్ సైజ్ ను పకడ్బందీగా నిర్వహించాలని ఉన్నతాధికారులు సూచించారు. మాక్ ఎక్సర్ సైజ్ కు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లపై గురువారం ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా, నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. మాక్ డ్రిల్ నిర్వహణకు నిర్ణీత ప్రణాళిక, ఆయా శాఖల బాధ్యతలు, అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే చేపట్టాల్సిన తక్షణ చర్యలు, సమన్వయం, సమాచార వ్యవస్థ, అత్యవసర సేవల నిర్వహణ వంటి అంశాలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. మాక్ డ్రిల్‌ను ఈ నెల 18న నిర్వహించాలని సూచించారు.విపత్తులు, వరదలు, ఊహించని రీతిలో ప్రమాదాలు జరిగిన సమయంలో ఎలా స్పందించాలి, ఆస్తి, ప్రాణనష్టం నివారించేందుకు ఏవిధమైన చర్యలు తీసుకోవాలి, వివిధ శాఖల మధ్య సమన్వయం ఎలా ఉండాలి అనే అంశాలపై ఈ మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా ప్రయోగాత్మకంగా అవగాహన కలుగుతుందని, విపత్తులను ఎదుర్కొనే విషయంలో సన్నద్ధత ఏ మేరకు కలిగి ఉన్నామనేది అవగతం అవుతుందని అన్నారు. గతేడాది భారీ వర్షాలు కురిసిన సందర్భంగా ఆయా జిల్లాలలో పలు గ్రామాలు వరద ప్రభావానికి లోనయ్యాయని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు మళ్లీ ఏర్పడితే వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొని, ముంపు ప్రాంతాల ప్రజలను కాపాడడం, సురక్షిత ప్రాంతాలకు తరలించి, పక్కాగా సహాయక చర్యలు చేపట్టేందుకు మాక్ ఎక్సర్ సైజ్ దోహదపడుతుందని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకొని మాక్ ఎక్సర్ సైజ్ ను పకడ్బందీగా, విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని సూచించారు. కాగా, మాక్ ఎక్సర్ సైజ్ ను ప్రయోగాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ రాజేంద్ర కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇప్పించాలి

**జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి**

**సీఎం పెళ్లిరోజు సందర్బంగా పెద్దమ్మతల్లీ ఆలయంలో కిషన్ రెడ్డి పూజలు**



**జగిత్యాల: మీడియా టుడే:మే 7:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తూన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి సిఎం ను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి-గీత, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్. ఎం.సంజయ్ కుమార్ - రాధిక ల పెళ్లి రోజు సందర్భంగా ఇరువురు నేతల కుటుంబాలు బాగుండాలని, వారు భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదుగాలని కోరుతూ గురువారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని పెద్దమ్మ తల్లీ, ఫిల్మ్ నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.పెద్దమ్మతల్లి, వెంకటేశ్వర స్వామి టెంపుల్లో సిఎం దంపతులు,జగిత్యాల ఎమ్మెల్యే దంపతుల పేర్లతో ఆయన అర్చన చేయించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాగా భావించి తెలంగాణను అన్నీ రంగాల్లో ముందుంచుతున్న సీఎం పాత్రికేయుల పట్ల సానుకూలంగా ఉండి రాష్ట్రంలోని అన్నీ జిల్లాలతో పాటు జగిత్యాల జిల్లా కేంద్రంలో పని చేస్తున్న వారికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.అన్నీ కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేసే విధమైన హెల్త్ కార్డులు, కొన్నేళ్లుగా నిలిచిపోయిన రైల్వే పాసులు పునరుద్దరించే విధంగా కేంద్రంతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని సీఎం ను కోరారు.జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల జారీని సులభతరం చేస్తూ జూన్ 1నాడు ఇచ్చేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వవాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబానికి పెద్దమ్మతల్లి, వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎళ్లవేళలా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. జగిత్యాల నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ, జగిత్యాలను విద్య, హెల్త్ హాబ్ గా మార్చేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రత్యేకచొరవ తీసుకుని జగిత్యాల జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇప్పిశేచేలా చూడాలని కోరుతూ ఎమ్మెల్యే కుటుంబానికి పెద్దమ్మతల్లీ, వెంకటేశ్వర స్వామిల దీవెనలు ఉండాలని మొక్కుకునట్లు కిషన్ రెడ్డి వివరించారు.కిషన్ రెడ్డి వెంట శ్రీనివాస్,ఆయన్స్,మంద మధు, జీవన్,కేశవ్, ప్రశాంత్, ఆద్వి,బాబు తదితరులున్నారు.

## ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్**



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే07 ( మీడియా టుడే )** జిల్లాలో ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరగనున్న ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 7 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రథమ సంవత్సరం ఒకేషనల్ కోర్సుతో కలిపి 1 వేయి 770 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 697 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలను పూర్తి ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు త్రాగునీరు, వెలుతురు, ఫ్యాన్లు, సరిపడా ఫర్నిచర్, మూత్రశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా విద్యుత్ కోతలు లేకుండా నిరంతర సరఫరా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని, ఆర్ టి సి అధికారులు విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా సమయానుసారంగా బస్సులు నడపాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని, వైద్య సిబ్బంది అవసరమైన మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లతో అందుబాటులో ఉండాలని, అత్యవసర సేవల నిమిత్తం అంబులెన్స్ సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాలు పూర్తి బందోబస్తు మధ్య తరలించాలని, పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సెట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించాలని తెలిపారు. పరీక్షలను అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాధ్యమిక విద్యాధికారి రామ్ దాస్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ఇండ్ల గణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

**తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్లికేరి**




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే07( మీడియా టుడే)** జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్లికేరి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ముఖ్య ప్రణాళిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అన్ని స్థాయిలలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ పూర్తి చేయాలని, 10వ తేదీలోగా ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు మెటీరియల్ కిట్ లు, గుర్తింపు కార్డులు అందజేయాలని తెలిపారు. స్వీయ గణనపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఇండ్ల గణన శిక్షణకు బ్యాచ్ హాజరు, సి ఎం ఎం ఎస్ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు నిర్వహించనున్న ఇండ్ల గణన ప్రక్రియ కొరకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 994 మంది ఎన్యుమరేటర్లు, 174 మంది సూపర్వైజర్లను నియమించి, 1 వేయి 689 ఇండ్ల జాబితా బ్లాక్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇండ్ల గణన ప్రక్రియలో విధులు నిర్వహించే వారికి అన్ని స్థాయిలలో శిక్షణ పూర్తి చేయడం జరిగిందని, శ్రీయ గణనను చేసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, ప్రజలందరికీ తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆర్ టి సి, స్వయం సహాయక సంఘాల మహిళలకు స్వీయ గణనపై అవగాహన కల్పించి లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి వాసుదేవరెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత గత ప్రభుత్వానిదే



**నిజామాబాదు, మే 07 (మీడియా టుడే ప్రతినిధి):**
ఈరోజు ఆర్మూర్ నియోజకవర్గం నందిపేట్ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అనంతరం నిజామాబాదుకాంగ్రెస్ జిల్లా అధ్యక్షులునగేష్ రెడ్డి విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్బంగా నగేష్ రెడ్డి మాట్లాడ్తూ మా పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి అయింది. మేము అధికారంలోకి రాకముందు వరంగల్ డిక్లరేషన్లో రైతుల గురించి తెలపడం జరిగింది. రైతులు మాపై నమ్మకంతో బిఆర్ఎస్ ను ఓడించి మమ్మల్ని గెలిపించడం జరిగింది.మేము ఏదయితే వాగ్దానం చేసామో 2లక్షల రుణ మాపి చేసాం. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేరవేర్చక రాష్ట్ర ప్రజలను తప్పు దోవ పట్టించింది.మా ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు భరోసా పేరిట 6వేల రూపాయలను ఇవ్వడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత గత ప్రభుత్వానిదనీ, అయినా కూడా ప్రజా ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తున్నామని అటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇటు పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ సారాత్యంలో రాష్టాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తున్నారని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత కరెంట్ ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ప్రతి నియోజకవర్గనికి 3500ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, గత ప్రభుత్వం పేద ప్రజలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 25లక్షల తెల్ల రేషన్ కార్డులు ఇచ్చామని, ప్రభుత్వంపై ఏంత ఆర్థిక భారం పడిన అర్హులైన పేద ప్రజలకు సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని, కే టీ ఆర్ నిన్న వరంగల్ లో మాట్లాడుతు రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి మీద 420తప్పుడు కేసు పెట్టాలంటున్నారని, మా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, గతంలో తప్పుడు వాగ్దానాలు ఇచ్చిన మీ మీద 420కేసు బుక్ చేయాలనీ మీ కుటుంబంలో ఆర్థిక లావాదేవీల గొడవలతో మీ చెల్లి కవిత వేరే పార్టీ పెట్టుకుందని, మీరు అధికారంలో వున్నపుడు ఇష్టరితినా రాష్టాన్ని దోచుకున్నారని మీచెల్లెనే చెబుతుందని దీనికి సమాధానం ఇవ్వాల్సిన అవసరం కే టీ ఆర్‌కి ఉందని విమర్శించారు.రాబోయే రోజుల్లో బిఆర్ఎస్‌పార్టీ కి కెసిఆర్, కే టీ ఆర్ కి రాష్ట్రము లో నూకలు చెల్లాయని రేవంత్ రెడ్డి మరియు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో మా ప్రభుత్వం ఇంకో పదేళ్లు అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.ప్రతి పక్ష పార్టీలు అయినా బిఆర్ఎస్ పార్టీ వడ్లు కోనట్లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని జిల్లాలో 739వడ్ల కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసి 4లక్షల 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, దాదాపు 50వేల రైతుల దగ్గర వడ్లు కొనుగోలు చేసి 759 కోట్ల రూపాయలు వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని, గత ప్రభుత్వం కొనుగోలు చేసి నెల రోజుల తర్వాత కూడ డబ్బులు జమ చేయకుండా కాలయాపన చేసారని కెసిఆర్ వరి వేస్తె ఉరే అని రైతులను అవహేళన చేసారని, మా ప్రభుత్వం వెంటనే డబ్బులు జమ చేస్తునందని తెలిపారు.అదేవిదంగా మక్కలు మన జిల్లాలో 40వేల మెట్రిక్ టన్నుల పంట పండిదని అంచనా దింట్లో నిన్నటి వరకు 2500మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగింది. కాబట్టి రైతుల ఎక్కడ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి పక్ష పార్టీల మాటలు నమ్మి ధర్నాలు చేయవద్దని కోరారు. ప్రజలందరికి తెలుసు ఇందిరా గాంధీ వున్నపుడే ఇండ్లు, పట్టాలు వచ్చాయని ఇప్పుడు కూడా రేవంత్ రెడ్డి , మహేష్ గౌడ్ సారథ్యంలో అనేక సంక్షేమ కార్యక్రమలు కొనసాగుతాయాని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డి ,మండల అధ్యక్షులు మహిపాల్ ,మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు లింగం ,సొసైటీ చైర్మన్ సుదర్శన్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ నగేష్ , జిల్లా ఉపాధ్యక్షులు గాదారి గోపి , డొంకేశ్వర్ మండల అధ్యక్షులు భూమేష్ , సర్పంచ్లు జీవన్ , సంజీవ రాజు , శ్రీను , నాగరాజు , నిఖిల్ , కిష్టా గౌడ్ , దేవేందర్ , రాజేందర్ , దూడ వెంకటేష్ , మోర్తాడ్ ముత్యం , దయాకర్ , సాయిరెడ్డి , నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
శుక్రవారం, మే 8, 2026

# క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయి

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, మే 7 :**



అమీన్ పూర్ బీరంగూడ డివిజన్ పరిధిలోని జయలక్ష్మి నగర్ కాలనీలో మాజీ కౌన్సిలర్ బోయిని బాలమణి బాలరాజు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన తైక్వాండో అకాడమీని ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమీన్ పూర్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తుమ్మల రుష్వంత్ రెడ్డి పాల్గొన్నారు. క్రీడలు క్రీడలు శారీరక ద్రాడూరియంతోపాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో అకాడమీ మాస్టర్ హేమంత్, బోయిని సందీప్, సుశాంత్ రెడ్డి, సతీష్ రెడ్డి, అకాడమి నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## మానేరువాగులో ఇసుక అక్రమ టెండర్ వెంటనే నిలిపివేయాలి

### సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 07**



: పొత్తూరు గ్రామ పరిధిలోని బ్రిడ్జి దగ్గరి మానేరు వాగు , ఎల్ఎండి వరకు అక్రమంగా గురువారం రోజు ఒక కంపెనీకి చెందిన రెండు హిటచి ప్రోక్లైన్లు ఇసుక తీయగా వాటిని రైతుల సహాయంతో అడ్డుకోని పంపించడం జరిగింది రైతుల నోట్లో మట్టి కొట్టాలని చూస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు .పొత్తూరు వాగులో ఇసుక మొత్తం తీస్తే రైతులకు బోర్లు ఎండి తీవ్రంగా నష్టపోతారు అని అందువల్ల ఉన్నత అధికారులు అనుమతులు ఇవ్వరాదని తెలిపారు.ఇప్పటికే స్థానిక అవసరాలకు పొత్తూరు గ్రామం నుండి ఇల్లంతకుంట మండలంలోని గ్రామాలకు కాకుండా ఇతర మండలాలకు కూడా ఇసుక అనుమతులు ఇవ్వడం వల్ల తీవ్రంగా నష్టం జరుగుతుంది.ఇతర మండలాలకు వారి మండల పరిధిలోనే అనుమతులు ఇవ్వాలని పొత్తూరు సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ ఈరోజు రైతుల సమక్షంలో తెలిపారు

## వైద్యం కోసం రాష్ట్ర సరిహద్దులు దాటించిన రామచిలక

**- విరిగిన చిలుక రెక్క ఎముకను సూదితో అతికించిన అసిస్టెంట్ డైరెక్టర్**

**కోదాడ, మే 07 (మీడియా టుడే)-:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జగ్గయ్యపేటకు చెందిన పక్షి ప్రేముకుల కుటుంబం ప్రేమతో ఒక రామచిలుకలను పెంచుకుంటున్నారు. గురువారం ఉదయం ఇంట్లో చిలుక పైకి ఎగిరినప్పుడు ప్రమాదంలో సీలింగ్ కి తగిలి రెక్క ఎముక విరిగింది. అది చూసి తట్టుకోలేకపోయిన యజమాని జగ్గయ్యపేట పట్టణ పశువైద్యశాలకు తీసుకు వెళ్లారు. అక్కడ వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యానికి కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకు వచ్చారు. రామచిలుక రెక్కలో పూర్తిగా విరిగిపోయిన ఎముకను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య , విరిగిన ఎముక అతి సన్నగా ఉండడం తో దానిని అతికించడానికి సమయస్ఫూర్తితో ఆలోచించి 22 నెంబర్ సూది ని రాడ్ లాగా ఉపయోగించి విరిగిన ఎముకలను అతికించారు.శస్త్ర చికిత్స అనంతరం రెక్క నిలబడడం తో చిలుక ఎగరడం మొదలు పెట్టింది.పక్షి పై అమిత ప్రేమ పెంచుకున్న యజమాని రామచిలుక కి వైద్యం జరుగుతున్నంత సేపు కన్నీరు మున్నీరుగా విలపించడం చూపరులను కలిచివేసింది.అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ పక్షుల పై ప్రేమే యజమానిని రాష్ట్రం దాటి వచ్చేలా చేసిందని , ఉదయం నుండి ఆహారపానీయాలు మాని పక్షి కోసం పరితపించిన యజమాని పట్టుదల అభినందనీయం అన్నారు. ఎముకల శస్త్ర చికిత్సలో సిబ్బంది రాజు ,చంద్రకళ పాల్గొన్నారు

## ఖానాపూర్ ఎస్సై రామ్మోహన్‌కు పోలీస్ కమిషనర్ ప్రశంసలు

**వరంగల్ జిల్లా బ్యూరో మే 07,మీడియా టుడే.**




వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన ఓ కీలక కేసును వేగంగా ఛేదించడంలో విశేష ప్రతిభ కనబరిచిన ఖానాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై జి. రామ్మోహన్‌కు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ ప్రశంసాపత్రం అందజేశారు.కేయూసీ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 225/2026 కేసులో నేరానికి ఉపయోగించిన వాహనాన్ని గుర్తించి, నిందితులను సకాలంలో పట్టుకోవడంలో ఎస్సై రామ్మోహన్ చురుకైన పాత్ర పోషించినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఆయన అప్రమత్తత, వేగవంతమైన స్పందన వల్ల ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా నివారించగలిగామని అభినందించారు.ఈ సందర్భంగా ఎస్సై రామ్మోహన్ సేవలను అధికారికంగా ప్రశంసిస్తూ ప్రత్యేక అభినందన పత్రాన్ని జారీ చేశారు. పోలీసు శాఖలో విధుల పట్ల నిబద్ధతతో పనిచేసే అధికారులకు ఈ గుర్తింపు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని సహచరులు పేర్కొన్నారు.

## నూతన తహసీల్దార్ కి టీఎన్జీవో ఆధ్వర్యం లో సన్మానం



**కోదాడ మే 07 (మీడియా టుడే)-:**

కోదాడ తహసీల్దార్ గా బాధ్యతలు తీసుకున్న సంతోష్ కిరణ్ ను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం టీఎన్జీవో కోదాడ యూనిట్ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దినేని రాజేష్, మట్టపల్లి మహేష్, పవన్ కుమార్, దున్న సతీష్, భాస్కర్, సైదులు, నాగార్జున, నాగరాజు, వెంకట నగేష్, విక్రమ్, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ - బిజెపి కుముక్కు రాజకీయలు చేస్తున్నాయి

**ముఖ్యమంత్రి- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ఇద్దరు ఒక్కటే - ఇద్దరి మధ్య బహుశా కాందిశీకుల భూముల ఒప్పందం ఉందేమో**

**కౌశిక్ రెడ్డి పై దాడి ఆటవిక చర్య - రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి**

**ప్రజా జీవితంలో విమర్శలు సహజం - నచ్చకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.. లేదా ప్రతి విమర్శ చేయాలి..**

**అమిత్ షా ఉగ్రవాదాన్ని అంతం చేస్తామం అంటున్నారు.. - కరీంనగర్లో బండి సంజయ్ ఉగ్రవాదాన్ని పోషిస్తున్నారు..**

**బండి సంజయ్ నువ్వు రాజ్యాంగ బద్ధంగా నడుచుకుంటానని ప్రమాణం చేశావు..**

**హింసను ప్రోత్సహించడం సరికాదు.. - కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడిలో బండి సంజయ్ ని ఏ వన్ ముద్దాయిగా విచారించాలి..**



**జగిత్యాల మీడియా టుడే- మే 7**

జగిత్యాల లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అసందర్భంగా కే. టీ. ర్. పై విమర్శించడం సరికాదు..బండి సంజయ్ ఎప్పుడూ కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించింది లేదు.. వారిద్దరి మధ్య ఉన్నా అంతర్గత ఒప్పందం ఏమిటో అర్థం కావడం లేదు.బహుశా కాందిశీకుల భూముల పై ఉన్న ఒప్పందం ఏమో..,? ఉన్నది మాట్లాడితే బండి సంజయ్ కి ఉలుకు ఎందుకు.. ఆయన మాట్లాడిన తీరును మానవత్వం ఉన్న ఎవ్వరు సమర్థించారు.. అందుకేజిల్లా నాయకులు ఖండించారు...అదేవిధంగా కౌశిక్ రెడ్డి కూడా కరీంనగర్ లోని మీరూ గంగుల కమలకర్ కార్యాలయం లో ఖండించారు.. బండి సంజయ్ క్యాంప్ కార్యాలయం సమీపంలో జరిగిన గన్ కల్చర్ చూస్తే అసలు రాష్ట్రం లో శాంతి భద్రతా లు ఉన్నాయారాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోంశాఖ బాధ్యతలు చూస్తున్నారు.. బండి సంజయ్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఇద్దరు కమ్ముకు అయి మీరూ కౌశిక్ రెడ్డి పై దాడి కుట్ర లో భాగస్వాములు.. రాష్ట్రం లో అటవికపాలన కొనసాగుతుంది..ప్రజాజీవితం లో పాత్రికేయుల సమావేశం లో మాట్లాడినవి మీకు నచ్చునిపక్షం లో మీరు చట్టపరం అయినా చర్యలు తీసువచ్చు.. ఇంకా ప్రతి 4విమర్శ చేయవచ్చు..కానీ ఇలా దాడికి చేయడం సరికాదు..అమిత్ షా గారు మేము ఉగ్రవాదాన్ని అంతం చేశాం అని అంటున్నారు.. మరి కరీంనగర్ లో జరుగుతున్న ఉగ్రచర్యలు మీకు కనపడడం లేదా.కరీంనగర్ లో బండి సంజయ్ ఉగ్రవాదాన్ని పోషిస్తున్నారు..మోడీ గారు నేర్పిన నీతి పాటలు ఇవ్వేనా..బండి సంజయ్ పై ూ1 ముద్దాయి గా భావించి చర్యలు తీసుకోవాలి.. రాష్ట్రం లో ఆటవిక పాలన సాగుతుంది..దాడులతో బి ఆర్ ఎస్ పార్టీ నీ అణిచే కుట్రలు చేస్తే అది సాధ్యం కాదు..దేశం లో కాంగ్రెస్ పార్టీ బి జె పి నీ వ్యతిరేకశీ కానీ ఇక్కడ రేవంత్, బండి సంజయ్ కుముక్కు అయ్యి బి ఆర్ ఎస్ ను అణిచివేయాలని చూస్తున్నారు..బండి సంజయ్ మంత్రి గా నువ్వు రాజ్యాంగ బద్ధం గా నడుచుకుంట అని ప్రమాణం చేశావు.. బాధ్యత గల మంత్రి గా ఉంటూ హింస ను ప్రోత్సహించడం సరికాదు.. ఈ విలేకరుల సమావేశంలో జెడ్పీ మాజీ చైర్పర్సన్ దావా వవసంత చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## మానవీయ, సాంఘిక శాస్త్రాల ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్న గీతం




పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 7 : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) 2026-27 విద్యా సంవత్సరానికి గాను మానవీయ, సాంఘిక శాస్త్రాలలో యూజీ, పీజీ, పీహెచ్.డీ. కోర్సులలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ విషయాన్ని ఆ స్కూల్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ థరు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. జాతీయ లేదా రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షలలో పొందిన చెల్లుబాటు అయ్యే స్కోర్ల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామని, అలాగే గీతం ప్రవేశ పరీక్ష (గాట్-2026) ద్వారా కూడా అర్హత సాధించవచ్చని ఆయన తెలియజేశారు. మూడో దశ ప్రవేశ పరీక్ష ఈనెల 17న జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మే 14వ తేదీలోగా అధికారిక పోర్టల్ ద్వారా ఆన్ లైన్లో సమర్పించవచ్చన్నారు. యూజీ స్థాయిలో- సైకాలజీ, ఎకనామిక్స్, ఇంగ్లీషు, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, జర్నలిజం అండ్ మీడియా స్టడీస్, సోషియాలజీ, సినిమాటిక్ ఆర్ట్స్ అండ్ డిజైన్లు ప్రధాన అంశం (మేజర్)గా బీ.ఏ. కోర్సును అందజేస్తున్నామని తెలిపారు. వీటిలో చేరిన విద్యార్థులకు వారు ఎంచుకున్న విభాగాలలో బలమైన పునాదిని అందించడంతో పాటు, వారి విశ్లేషణాత్మక, సృజనాత్మక, భావ ప్రకటనా నైపుణ్యాలను మెరుగుపరిచేలా ఆయా కోర్సులను రూపొందించామని తెలిపారు. లిబరల్ ఎడ్యుకేషన్ లో భాగంగా, విద్యార్థుల ఆసక్తి, ఆశయాల ఆధారంగా 600కు పైగా సబ్జెక్టుల కలయికలను ఎంచుకోవచ్చన్నారు. పీజీ స్థాయిలో- అప్లైడ్ సైకాలజీ, ఎకనామిక్స్, ఇంగ్లీషులలో ఎం.ఏ. కోర్సులను అందిస్తున్నామని తెలిపారు. ఇవి ఉన్నతమైన సైద్ధాంతిక పరిజ్ఞానం, పరిశోధనా సామర్థ్యాలు, ఆచరణాత్మక అనువర్తనాలపై దృష్టి పెడతాయన్నారు. ఇక డాక్టోరల్ కోర్సులలో- అప్లైడ్ సైకాలజీ, ఎకనామిక్స్, ఇంగ్లీషు, పొలిటికల్ సైన్స్, సోషియాలజీలలో పీహెచ్.డీ. కోర్సులు ఉన్నాయని ఆయన తెలియజేశారు. ఈ రంగాలలో ఉన్నత-నాణ్యత గల పరిశోధన, విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడమే వీటి లక్ష్యమన్నారు. విద్యతో పాటు క్రీడలు, ఇతరత్రా కార్యకలాపాలు, సామాజిక పరస్పర చర్యలతో అనుసంధానించడం ద్వారా సంపూర్ణ విద్యకు జీఎస్ హెచ్ఎస్ ప్రాధాన్యత ఇస్తోందని డాక్టర్ శామ్యూల్ వివరించారు. అత్యాధునిక బోధనా ప్రయోగశాలలు, విస్తృతమైన ఇంటర్న్‌షిప్ అనుభవం, పరిశోధనపై దృష్టి సారించే అధ్యాపక బృందం సమగ్రమైన బోధనను అందించడంలో సహాయపడుతుందని తెలిపారు. విద్యాపరమైన విజయాలకు అతీతంగా విద్యార్థులను తీర్చిదిద్ది, విజ్ఞానవంతమైన దృక్పథాలు, విమర్శనాత్మక ఆలోచనల ద్వారా సమాజానికి అర్థవంతంగా దోహదపడేలా వారికి సాధికారత కల్పించడానికి గీతం కట్టుబడి ఉందన్నారు. గీతంలోని దాదాపు 33 శాతం మంది విద్యార్థులు ప్రతిభ ఆధారిత ఉపకార వేతనాలు పొందుతున్నారని, వీటిలో బోధనా రుసుము, భోజనం, వసతి ఖర్చులతో సహా పూర్తి మినహాయింపులున్నాయని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 14వ తేదీలోగా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకుని, మే 17న జరిగే ప్రవేశ పరీక్ష, వ్యక్తిగత ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. ఇతరత్రా సమాచారం కోసం ( డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. గీతం. హెడ్ యు ) ను సందర్శించాలని, లేదా 888 4984 000 ను సంప్రదించాలని సూచించారు.

# సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించండి

**ఓటర్ జాబితాలోని దొంగ ఓట్లను ప్రక్షాళన చేయండి**

**బిఎల్వోలు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా విధులు నిర్వహించేలా చూడండి**

**నీలం మధు ముదిరాజ్ - సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో మర్యాద పూర్వక భేటీ**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 7 :**

పటాన్‌చెరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న సర్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని, ఓటర్ల జాబితాలోని అక్రమాలను తక్షణమే ప్రక్షాళన చేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్ ను గురువారం సంగారెడ్డిలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న ఎన్నికల సంబంధిత సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి, సుదీర్ఘంగా చర్చించారు. పటాన్‌చెరులో ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటమే లక్ష్యంగా, కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని నీలం మధు కోరారు. గతంలో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నమోదైన దొంగ ఓట్ల అంశాన్ని ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తూ, ఒకే ఇంటి నంబర్‌పై వందలాది ఓట్లు ఉండటం అప్రజాస్వామికమని మండిపడ్డారు. ఇటువంటి అక్రమ ఓట్లను గుర్తించి తక్షణమే తొలగించాలని, అర్హులైన స్థానిక ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఓటర్ల జాబితా రూపకల్పనలో కీలక పాత్ర పోషించే బీ ఎల్ ఓ ల తీరుపై ప్రత్యేక దృష్టి సారించి బీ ఎల్ ఓ లు కేవలం కార్యాలయాల్లో కూర్చుని జాబితా తయారు చేయకుండా, ప్రతి ఇంటికీ వెళ్లి సమగ్ర క్షేత్రస్థాయి సర్వే నిర్వహించేలా కఠిన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ను కోరారు. మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లను తొలగిం చడంలో ఎటువంటి నిర్లక్ష్యం వహిం చకూడదని సూచించారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా, పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించినప్పుడే నిజమైన ప్రజా తీర్పు వెలువడుతుందని, ఇందుకోసం జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు.

## బొల్లు ప్రసాదును పార్టీ నుండి తొలగించాలంటూ ఏకగ్రీవ తీర్మానం

**సిపిఐ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని ఆరోపణ**

**జిల్లా సిపిఐ నాయకులకు త్వరలోనే తీర్మాన లేఖను అందజేస్తాం '**



**కోదాడ, మే 07 (మీడియా టుడే)-:**

మున్సిపల్ పరిధిలోని స్థానిక తమ్మరబండ పాలెం గ్రామం లో కమ్యూనిస్టు పార్టీ కార్య కలాపాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని సిపిఐ తమ్మర గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు తెలిపారు గురువారం గ్రామంలోని స్థానిక బత్తినేని శ్రీనివాసరావు నివాస గృహములో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో బోల్లు ప్రసాద్ ను సస్పెండ్ చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు గతంలో కోదాడ మండల సిపిఐ కార్యదర్శిగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులుగా పనిచేస్తున్న గ్రామానికి చెందిన బొల్లు ప్రసాదును సస్పెండ్ చేయాలంటూ సిపిఐ మ్మర గ్రామ శాఖ తీర్మానం ప్రవేశపెట్టగా నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించా ప్రసాదు గ్రామంలో ఉన్న సిపిఐ పార్టీ కార్యకర్తలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని ఆరోపించారు అలాగే పార్టీ పేరుతో తాను ఇష్టాను రాజ్యంగా చందాలు వసూలు చేశాడని గత ఎన్నికల్లో పార్టీని ఓడించేందుకు వ్యతిరేకంగా పనిచేసే చేశాడని ఆరోపణలతో గ్రామ శాఖ పార్టీ ఏకగ్రీవంగా ఆమోదించారు ఇలాంటివారును పార్టీ నుండి రక్షించేందుకు సస్పెండ్ చేయాలని కోరారు తీర్మాన పత్రాన్ని గ్రామ శాఖ పార్టీ మండల పార్టీకి అందజేశారుత్వరలో మండల పార్టీ నుండి జిల్లా నాయకులు కలిసి అందజేస్తామని తెలిపారు తమ్మర బండ పాలెం గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అల్వాల పురం గ్రామ సర్పంచ్ పోతురాజు సత్యనారాయణ, సిపిఐ కోదాడ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు రెండో వార్డ్ కౌన్సిలర్ రాయపూడి కాటమరాజు కొండా కోటేశ్వరరావు నిడిగొండ రామకృష్ణ బత్తినేని శ్రీనివాసరావు మల్లారెడ్డి గూడెం బాబు మేస్త్రి నిడికొండ శ్రీనివాసరావు అల్వాల గురవయ్య బొమ్మ కంటి రాంబాబు లక్ష్మీనర్స్, అల్వాల శ్రీను నిడిగొండ రాంబాబు పస్తం లింగయ్య , ఎల్లయ్య శ్రీను సద్దాం మధ్యాహ్నపు శ్రీను సుందరయ్య తదితరులు పాల్గొన్నారు

## కంఠ మహేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు భారీఏర్పాట్లు

### 4రోజులపాటుపూజాకార్యక్రమాలుభక్తులకు ఆహ్వానం



**నేలకొండపల్లి మే 7 మీడియా టుడే**

నేలకొండపల్లి మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ కంఠ మహేశ్వరస్వామి,సురమాంబ దేవి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, వన మైసమ్మ దేవతల నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు ఘనంగాఏర్పాట్లుజరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలు మే 9నుండి 12 వరకు నాలుగు రోజులపాటు అంగరంగవైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులుతెలిపారు. ఈసందర్భంగాప్రతిరోజూప్రత్యేకపూజలు,హోమాలు,వివిధధార్మికకార్యక్రమాలునిర్వహించనున్నారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై పూజల్లో పాల్గొని దేవతల ఆశీస్సులు పొందాలని గౌడ సంఘం ప్రతినిధులు కోరారు. ఇదిలా ఉండగా, ఏప్రిల్ 9 న ఉదయం 6 గంటలకు శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం నుంచి దేవతల విగ్రహాలను ఊరేగింపుగా గ్రామంలోకి తీసుకువస్తారు. ఈ ఊరేగింపులో గౌడ కులస్తుల, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పూలు,జలాలతో స్వాగతం పలకాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఇఈ కార్యక్రమం మే 12 జరుగుతుందని వారు తెలిపారు.

## మూగ జీవాల స్మగ్లర్ల అరెస్టులో ప్రతిభ కనబరిచిన ఖానాపూర్ ఎస్సైకు సీపీ అభినందనలు

**వరంగల్ జిల్లా బ్యూరో మే 07,మీడియా టుడే.**




వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మూగ జీవాల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేయడంలో చురుకైన పాత్ర పోషించిన ఖానాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై జి. రామ్మోహన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.నిందితులను వేగంగా గుర్తించి పట్టుకోవడంతో పాటు అక్రమ రవాణాకు ఉపయోగించిన వాహనాన్ని స్వాధీనం చేసుకోవడంలో ఎస్సై రామ్మోహన్ చూపిన అప్రమత్తత, సమయస్ఫూర్తిని కమిషనర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా గురువారం వరంగల్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై రామ్మోహన్‌కు నగదు రివార్డ్ అందజేసి సత్కరించారు.పోలీసు శాఖలో విధుల పట్ల నిబద్ధతతో పనిచేస్తూ ప్రజల భద్రత కోసం కృషి చేస్తున్న అధికారులకు ఇటువంటి గుర్తింపులు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని సీపీ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పాల్గొన్నారు.

## విపత్తు నిర్వహణలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**మే 15న అధికారులకు ప్రత్యేక శిక్షణ; ప్రయోగాత్మక ప్రణాళికలే ముఖ్యమన్న ఎన్‌డీఎంఏ మేజర్ జనరల్**




**మీడియా టుడే,?మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (మే 7):**

విపత్తులు మరియు ప్రమాదాలు సంభవించినప్పుడు అధికార యంత్రాంగం వేగంగా స్పందించి, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. గురువారం జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ మేజర్ జనరల్ సుధీర్ బెహల్ జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ జిల్లా కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేజర్ జనరల్ సుధీర్ బెహల్ విపత్తు నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. విపత్తుల సమయంలో సిద్ధాంతాల కంటే క్షేత్రస్థాయిలో అమలు చేసే ప్రయోగాత్మక ప్రణాళికలే ముఖ్యమని, అటవీ మంటలు, వరదలు మరియు పారిశ్రామిక ప్రమాదాల సమయంలో తక్షణమే స్పందించేలా సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని కోరారు. రెస్క్యూ టీమ్స్‌కు సహాయంగా డాక్టర్ లేదా పారామెడిక్ సిబ్బందితో కూడిన అంబులెన్స్ సదుపాయం అందుబాటులో ఉండాలని, క్షతగాత్రులను రక్షించడంలో వీరు కీలకంగా వ్యవహరించాలని సూచించారు ?ముందస్తు జాగ్రత్తలలో భాగంగా, వరదలు వచ్చే అవకాశం ఉన్న గ్రామాలను గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే 'విలేజ్ ఎవాక్యుయేషన్' ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రతి ఇంట్లో అత్యవసర వస్తువులు మరియు ఆధార్ కార్డు వంటి ముఖ్యమైన పత్రాలతో కూడిన 'ఎమర్జెన్సీ కిట్' ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఆర్మీ బృందాలకు వెన్నెముకలా స్థానిక ప్రజలు, ఆపద మిత్రులు, ఎన్సీసీ కాడెట్లు, మాజీ సైనికులు మరియు హోంగార్డులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. నెట్‌వర్క్ లేని సమయంలో శాటిలైట్ కమ్యూనికేషన్ ఉపయోగించాలని, డ్రోన్లు మరియు హెలికాప్టర్ల వినియోగంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.

**మే 15న ప్రత్యేక శిక్షణ:**

విమానాశ్రయాలు, డ్యాములు మరియు రైల్వేల భద్రతను దృష్టిలో ఉంచుకుని, మే 15న ఉదయం 10 గంటలకు నిర్వహించే ప్రత్యేక శిక్షణా కార్యక్రమానికి మెడికల్, ఫైర్, పోలీస్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లై డిఎం సుగుణబాయి, తహసీల్దార్లు, పరిశ్రమలు మరియు అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రగతి వారోత్సవాలు



**చిలుకూరు :- ఏప్రిల్ 7 (మీడియా టుడే )**

ప్రజా పాలన ప్రగతి వారోత్సవాల్లో భాగంగా వ్యవసాయ వారోత్సక చిలుకూరు మండల విద్యుత్ శాఖ ఏఈ రామిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన రైతు వేదికలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిపార్ట్మెంట్ నుంచి కోదాడ ఏడిఈ వెంకన్న, ఏడిఈ మునగాల రాములునాయక్, మరియు కోదాడ నియోజకవర్గంలోని ఏఈలు సబ్ ఇంజనీర్లు మరియు సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు ముఖ్య అతిధిగా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు . మరియు కోదాడ పీఏ సి ఎస్ చైర్మన్ సూర్యం అనంతగిరి పిఏస్సిఏ చైర్మన్ శ్రీనివాస రెడ్డి పాల్గొనడం జరిగింది.ఎంపీడీవో మరియు స్థానిక సర్పంచి కొల్లు పుల్లమ్మ నాగయ్య , ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు రైతులు ప్రజా ప్రతినిధులు మరియు వ్యవసాయ శాఖ కు సంబంధించి కోదాడ నియోజకవర్గం, ఏ డి ఏ ప్రశాంతి కోదాడ నియోజకవర్గం ఏవో లు మరియు ఏఈఓ అందరూ కూడా హాజరు కావడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పీఎం కుసుము -ఏ సోలార్ పవర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం పిఎం కుసుం- సి వ్యవసాయ మోటర్లకు సోలార్ ప్యానల్ ఏర్పాటుచేసుకొని మరియు పీఎం సూర్యా ఘర్ ద్వారా గృహ అవసరాలకి మరియు కమర్షియల్ సర్వీసులకి సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అదనపు ఆదాయం రైతులు సంపాదించి లాభపడటం లో ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీ, ప్రోచ్చాహకాలు ఏమిటి అనే విషయాల మీద పూర్తిగా అవగాహన కలిగించటం జరిగింది.అదేవిధంగా రైతులు మరియు విద్యుత్ వినియోగదారులు ఇండస్ట్రీ లిస్టులు మరియు విద్యుత్ వినియోగదారులు కరెంటు వాడుకునే వారందరూ కూడా కరెంట్ భద్రత విషయం మీద పూర్తి అవగాహన కలిగించడం జరిగింది. ఇందులో భాగంగా ఐఎస్ఐ స్టాండర్డ్స్ ఉన్న మోటర్లు స్టార్టర్లువైర్స్ మాత్రమే వాడాలి అలాగే విద్యుత్ ట్రాన్స్ఫారాలని అనవసరంగా ఆపరేట్ చేయొద్దు ఏబీసీచ్చులు ఓపెన్ క్లోజ్ చేయకూడదు ట్రాన్స్ఫార్మర్ ఏమైనా ఫీజులు పోయినా కూడా విద్యుత్ శాఖ తెలియజేయాలని చెప్పారు అలాగే విలేజ్లలో గృహ అవసరాలకు వాడేటటువంటి తండేపు తీగలను కూడా ప్లాస్టిక్ పెట్టుకోవాలని ఐరన్ వాడటం వల్ల విద్యుత్ షాక్ తగులుతుందని అలాగే గేదెల్ని కూడా పొలాల్లోకి ఎలా పడితే అలా వదలకూడదని వాటిని జాగ్రత్తగా అబ్జర్వేషన్ చేసుకుంటూ దగ్గరుండి చూసుకోవాలని చెప్పి విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు గారు సవివరంగా వివరించారు.ఇట్టి కార్యక్రమంలో విద్యుత్ శాఖ పనితీరు పై మరియు స్థానిక ఎఇ గారు సిబ్బందిపై కూడా ప్రజాప్రతినిధులు రైతులు వినియోగ దారులు అందరూ కూడా ప్రశంసలు కురిపించారు.

# చిరుకుంటలో అగ్ని ప్రమాదం జరిగి ఇల్లు పూర్తిగా ధ్వంసం

### తక్షణ సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు

**మందమర్రి / మీడియా టుడే,మే 07 2026:**

మందమర్రి మండలం చిర్రకుంట గ్రామానికి చెందిన సంద్ర వెంకటస్వామి ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగి ఇల్లు పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఆ సమయంలో వారు ఎవరు ఇంటిలో లేకపోవడంతో మంటలు చేలరేగి ఇల్లు పూర్తిగా దగ్ధం అయింది. ఫైర్ ఇంజన్ సిబ్బంది , స్థానిక ప్రజలు మంటలను ఆర్పి పక్క ఇళ్లకు వ్యాప్తి చెందకుండా అరికట్టినారు ఈ ప్రమాదంలో వెంకటస్వామి కి సుమారు పది లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లింది. స్థానిక సర్పంచ్ శ్రీలత తిరుపతి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ , కాంగ్రెస్ నాయకులు పెద్దల రాజయ్య సిద్ధం జనార్దన్ రామ టెంకి తిరుపతి ఓదెల సంపత్ రావు రెవెన్యూ. పోలీసు. ఎంపీడీవో కు సమాచారం అందించి దగ్గర ఉండి పంచనామా చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వారి కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లి వారికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించడం జరుగుతుందన్నారు అదేవిధంగా ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇప్పించడానికి కృషి చేస్తామన్నారు . వారి కుటుంబానికి తక్షణ సహాయంగా తమ వంతుగా 25 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు , 5 వేల రూపాయలు నగదుగా ఎంపీడీవో రాజేశ్వర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి చేతుల మీదుగా అందించారు.



# నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 7, 2026:**

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి దాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రం, చెన్నూర్ మండలం సోమనపల్లి, ఆస్నాద్ లలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో రైతులు నిబంధనల ప్రకారం వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించి, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి త్వరగా మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ఆయా కేంద్రాలలో రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతులు తాలు, తప్ప, మట్టి గడ్డలు, తేమ లేని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. రైతుల కోసం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జైపూర్ మండలం ఇందారం లోని జయలక్ష్మి రైస్ మిల్, భీమారం మండల కేంద్రంలోని సమత ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను సందర్శించి కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 10 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు.అనంతరం చెన్నూర్, భీమారం లలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇంటర్మీడియట్ గోదాములను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు కన్నీరే మిగిల్చిన అకాల వర్షం

**భైంసా మే 07 మీడియా టుడే ప్రతినిధి**

అకాల వర్షం రైతన్నలకు కన్నీరే మిగిల్చింది నిర్మల్ జిల్లాల్లోని వివిధ మండలాల్లో మధ్యాహ్నం గాలివాన బీభత్సం సృష్టించింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటిపాలైంది,కోత దశలో ఉన్న వరి మొక్క జొన్న పంటలు నెలకుకొరిగాయి, లక్షల కొద్ది పెట్టుబడి పెట్టి పంట సాగుచేసినప్పుడు చేతుకు వచ్చి పంటలు వర్షంతో నేలమట్టం కావడంతో రైతులు చేసేది ఏమి లేక బోరున ఏడ్చారు. భైంసా మండలం కామోల్ గ్రామంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం వద్ద అమ్మడానికి తెచ్చిన రైతులు కంట కాకపోవడంతో కుప్పలు పోశారు, వర్షం పడడంతో తడిసి ముద్ద అయిందని పలు రైతులు మనోవేదనకు గురుయ్యారు కొనుగోలు కేంద్రం వద్ద సమయానికి లారీలు రాకపోవడంతో కొనుగోలు జాప్యం ఏర్పడిందని వేగవంతం కొనుగోలు చేయాలని అధికారులకు రైతులు వేడుకుంటున్నారు. కామోల్ గ్రామానికి చెందిన రాగుల దేవేందర్ అనే రైతు కు చెందిన రెండు ఎకరాల వరి పంట నెలకుకొరిగాయి, చేతుకు వచ్చిన పంట నష్టం కావడంతో కన్నీళ్లు పెట్టుకున్నారు.ప్రభుత్వం అధికారులు ఆదుకోవాలని అన్నారు. దేగాం గ్రామానికి చెందిన లక్ష్మణ్ నాని అనే రైతు 12 ఎకరాలు మొక్క జొన్న పంట కోసి కుప్పలు పోశారు,సమయానికి హార్వెస్టర్ దురకపోవడంతో వర్షంతో ని దిగుబడి తక్కువ వస్తుందని దేవుడు రైతులకే కష్టాలు తెప్పిస్తాడు అని ఆవేదన వ్యక్తం చేశారు. వరి మొక్క జొన్న వేగవంతంగా కొనుగోలు చేయాలని అధికారులకు రైతులు వేడుకుంటున్నారు.



# నాచారం టీజీ ఫుడ్స్‌లో మంత్రి సీతక్క పర్యటన

### క్యాంటీన్, గోదాంల నిర్మాణాలకు శంకుస్థాపన.. అంగన్వాడీ భవనాలపై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వినతి



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**

నాచారం ప్రాంతంలోని టీజీ ఫుడ్స్ సంస్థను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సందర్శించారు.మంత్రి పర్యటన సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, టీజీ ఫుడ్స్ చైర్మన్ ఎఫ్ఏ ఫహీమ్, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, కనీస వేతన మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి అనిత రామచంద్రన్ స్వాగతం పలికారు.పర్యటనలో భాగంగా సంస్థలో క్యాంటీన్, నూతన గోదాంల నిర్మాణాలకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అంగన్వాడీ భవనాల నిర్మాణం, ఉపాధ్యాయుల కొరత సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి సీతక్క తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి సంబంధిత ఫైళ్లపై సంతకాలు చేశారు.

కార్యక్రమంలో తెలంగాణ ఫుడ్స్ అధికారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మీడియా టుడే వార్తకు స్పందించిన అధికారులు

## కండ్లపల్లి తాగునీటి బావి వద్ద చెట్లు, చెత్త తొలగింపు

### - గ్రామ ప్రజల హర్షం




**వికారాబాద్ మీడియా టుడే మే 7 :-** పూడూరు మండలం కండ్లపల్లి గ్రామంలో ఒకప్పుడు ప్రజలకు తాగునీటి అవసరాలను తీర్చిన బావి గత కొంతకాలంగా చెత్తకుప్పలా మారి ప్రజలకు ఇబ్బందిగా మారింది. బావిలో పెద్ద ఎత్తున చెట్లు మొలవడం, చెత్త పేరుకుపోవడంతో గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను "మీడియా టుడే"లో ప్రచురించగా పూడూరు మండల ఎంపీడీవో వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం. అనంతరం గ్రామంలో ఉన్న తాగునీటి బావి వద్ద మొలిచిన చెట్లు, చెత్తను తొలగించే పనులు చేపట్టారు. బావి పరిసరాలను శుభ్రపరిచినందుకు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన మీడియా టుడే ప్రతినిధులకు కూడా గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలోని పాత తాగునీటి వనరులను పరిరక్షించి పరిశుభ్రంగా ఉంచాలని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సమస్యలు రాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అధికారులకు కండ్లపల్లి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## వ్యవసాయాంత్రిక పరికరాలు వాటి వినియోగం

**మీడియా టుడే ఎర్రుపాలెం:** వ్యవసాయాంత్రీకరణ డ్రోను వినియోగం అనే అంశలపై గురువారం ఎర్రుపాలెం రైతు వేదికలో ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరైన ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు. రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా వ్యవసాయ యాంత్రిక పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు లాగే సోలార్ విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేసుకోవడం కోసం ప్రభుత్వం ద్వారా 85% పెట్టుబడిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులను కోరారు. వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ కేంద్రాలు, డ్రోనుల వినియోగంపై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయి శివ, ఏఈ అనూష, గణేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ఆత్మ కమిటీ డైరెక్టర్, పలు గ్రామ సర్పంచులు,మండల జిల్లా కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు



# నర్సంపేటను ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై కఠిన చర్యలు తప్పవు

### : మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్




**వరంగల్ జిల్లా బ్యూరో, మే 07, మీడియా టుడే.** ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించాలని నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ పిలుపునిచ్చారు.నర్సంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై ఫంక్షన్ హాల్స్, హోటల్స్, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమానులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులైన ప్లాస్టిక్ కప్పులు, గ్లాసులు, స్పూన్లు, ప్లేట్లు, స్ట్రాలు, అలాగే 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను పూర్తిగా నిషేధించాలని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ భూమిలో కరగడానికి వందల ఏళ్లు పడుతుందని, దీని వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని తెలిపారు.అదే విధంగా బయట పడేసిన ప్లాస్టిక్ కవర్లను పశువులు ఆహారంతో పాటు తినడం వల్ల వాటి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందన్నారు. ప్లాస్టిక్ వస్తువుల్లో వేడి ఆహార పదార్థాలు తీసుకోవడం వలన క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు ప్రకృతి పరిరక్షణ కోసం ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. హోటల్స్, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో 15 రోజుల్లోగా నిషేధిత ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని యజమానులను ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటూ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.ఫంక్షన్ హాల్స్‌లో భోజనాల సమయంలో పేపర్ ప్లేట్లకు బదులుగా తాటి ఆకులు, అరటి ఆకు ప్లేట్ల వినియోగంపై అవగాహన కల్పించాలని యజమానులను కోరారు. "ఆరోగ్యవంతమైన సమాజం కోసం సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం" అని పిలుపునిచ్చారు.మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లలో వేడి ఆహారాన్ని తీసుకోవడం ఆరోగ్యానికి హానికరమని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బయో డిగ్రేడబుల్ కవర్లు, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని హోటల్ మరియు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమానులకు సూచించారు.సమాజానికి ఉపయోగపడే ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న "సేవా" స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రామకృష్ణ, కౌన్సిలర్ పొన్నాల మనిషా ప్రకాష్, ఫంక్షన్ హాల్ యజమానులు, హోటల్ నిర్వాహకులు, టిఫిన్ & ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమానులు, ప్లాస్టిక్ దుకాణాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి

## ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ

### దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే 7** జిల్లాలోని మహాదేవపూర్ మండలం కాళేశ్వరం మరో రెండు వారాల్లో ప్రారంభ మయ్యే సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసి, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు.గురువారం కాళేశ్వరం వద్ద జరుగుతున్న అంత్య పుష్కరాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సరస్వతి ఘాట్‌ను సందర్శించి, ఘాట్‌లో వేస్తున్న పార్కింగ్ టైల్స్ పనులు, సరస్వతి విగ్రహం వద్ద ఏర్పాటు చేసే పగోడాలు, చలువ పందిళ్ల ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఘాట్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ స్థలాలు, శాశ్వత ప్రాతిపదికన నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులు, మద్దులపల్లి, పూసుకుపల్లి, బలిజాపూర్ మరియు గోదావరి వంతెన వద్ద ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మ్యూజియం పనులను పరిశీలించి, ఈ నెల 18వ తేదీ నాటికి విగ్రహాల ప్రతిష్టాపన వాస్తు ప్రకారం పూర్తి చేయాలని సూచించారు.తదుపరి ఈఓ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఈనెల 21 నుండి జూన్ 1 వరకు నిర్వహించే సరస్వతి అంత్య పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని, గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ప్రైవేట్ వాహనాలు మరియు ఆర్టీసీ బస్సులకు వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేస్తూ, సుమారు 260 ఎకరాలలో 24 ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పార్కింగ్ ప్రాంతాల్లో త్రాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ అధికంగా ఉండే ప్రాంతాల్లో ప్రతి అర కిలోమీటరుకు ఒక చలివేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.సరస్వతి ఘాట్ వద్ద పెద్దఎత్తున తాత్కాలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, పగోడాలు, షాపింగ్ స్టాల్స్, ప్లే జోన్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లా చిన్న పరిశ్రమల ఉత్పత్తులను ప్రోత్సహించే విధంగా సుమారు 50 షాపులను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.పిండప్రదాన కార్యక్రమాల కోసం గోదావరి తీరం వద్ద ప్రత్యేక చలువ పందిళ్లు ఏర్పాటు చేసి, అక్కడే పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పిండప్రదానం ప్రాంతంలో 20 పడకలతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ఈ నెల 21వ తేదీ ఉదయం 5:43 గంటలకు కంచి స్వామివారు త్రివేణి సంగమంలో పుష్కరస్నానంఆచరించనున్నారని, అదేరోజు రాష్ట్ర గవర్నర్ కూడా పుణ్యస్నానం ఆచరించనున్నారని తెలిపారు. గతంలో ఆది పుష్కరాల్లో స్నానం చేయని భక్తులు అంత్య పుష్కరాలకు పెద్దఎత్తున తరలివస్తారని ఆమెపేర్కొన్నారు.అనంతరం కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఆలయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని క్యూ లైన్ల నిర్వహణపై దేవాదాయ శాఖ అధికారులతో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ధార్మిక సలహాదారు గోవింద హరి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఎఫ్‌వో నవీన్ రెడ్డి, ఈఓ మహేష్ మరియు పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజు

**మణుగూరు, మే 7(మీడియా టుడే):** ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను యువత, కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజు సూచించారు. గురువారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.మేడే వారోత్సవాల్లో భాగంగా లేబర్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ప్రజలకు, యువతకు ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి మరియు సంక్షేమ అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ప్రత్యేకంగా అసంఘటిత రంగం, నిర్మాణ రంగ కార్మికులకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా ఈ-శ్రమ కార్డు ప్రయోజనాలు, నమోదు విధానం గురించి వివరించారు.అలాగే ఐటీఐ, ఏటీసీలలో శిక్షణ పొందిన విద్యార్థులకు జర్మనీ వంటి విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులు ప్రభుత్వ పథకాలను వినియోగిం చుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ జి. రవి, ఏటీఓ ఎం. శ్రీనివాసరావు, ఏ. నర్సయ్య, ఏటీసీ మాస్టర్ ట్రైనర్ పూర్ణచంద్రరావు, మధు తదితరులు పాల్గొన్నారు.



# పంటల అవశేషాలను కాల్చవద్దు అగ్నిప్రమాదాలు పొంచి ఉన్నవి

## సీఐ మధు - అగ్ని ప్రమాదాల నివారణకు రైతులు సహకరించాలి

### మధిర రూరల్ సీఐ డీ మధు



**మీడియా టుడే మధిర:** పంటల తరుణం అయిపోయిన తర్వాత పొలాల్లోని అవశేషాలను తగలబెట్టడం వలన ఇతర పంటలకు విస్తరించి అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయని మధిర రూరల్ సిఐ మధు హెచ్చరించారు. గురువారం తన కార్యాలయంలో బోనకల్ మధిర రూరల్ పోలీస్ స్టేషన్ల ఎస్హెచ్ఓ లతో సమావేశం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని మాట్లాడుతూ రైతులు పంటలు కోతలు అయిపోయిన తర్వాత మిగిలిన అవశేషాలను కాల్చడం మూలంగా సమీప పంటలకు విస్తరించి అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. ఈ క్రమంలోని విద్యుత్తు లైన్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. అలా అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి,భూసారానికి రైతులు ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం వాటిలే ప్రమాదం ఉందని తెలిపారు. మొక్కజొన్న పంట కోత అనంతరం పంట అవశేషాలను అధిక మొత్తంలో కాల్చుతున్న ఘటనలు తరచూ వెలుగులోకి వస్తున్నాయని ,అలా కాల్చడం వలన కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్,సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని దీనివలన ప్రజల శ్వాస కోశ సమస్యలు సంభవిస్తాయన్నారు. అదే విధంగా దహనం వల్ల నేలలోని సేంద్రియ కార్బన్, నత్రజని, ఫాస్ఫరస్ ఫొటోస్ వంటి కీలక పోషకాలు నశించి భూసారం తగ్గుతుందని దీని ఫలితంగా రైతుల అధికంగా రసాయన ఎరువులు పై ఆధార పడాల్సి రావటంతో ఖర్చులు పెరిగి దిగుబడి తగ్గుతుందని పేర్కొన్నారు. రైతులు పర్యావరణం కాపాడే విధంగా వ్యవహరించి పంట అవశేషాలను కాల్చకుండా రోటవేటర్ ద్వారా నేలలో కలయిదునడం, కంపోస్టు లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేయడం మల్చింగ్ పద్ధతులు అనుసరించడం వంటి ప్రత్యామ్నాయాలను అవలంబించాలని వివరించారు. అవశేషాలు కాల్చకుండా నివారించేందుకు రైతులకు అవగాహన కల్పించే దిశగా పోలీస్ శాఖ పలు చర్యలు చేపడుతుందని సీఐ తెలిపారు

# ఈఎస్ఐ డిస్పెన్సరీల్లో సేవలకు టెండర్లు ఆహ్వానం

## జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక - ఈ నెల 18 వరకు దరఖాస్తులకు అవకాశం

**మీడియా టుడే,? మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మే 7):** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని ఈఎస్ఐ డిస్పెన్సరీల్లో స్వీపింగ్ మరియు సెక్యూరిటీ సేవలు అందించేందుకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాధిక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ జాయింట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఈ టెండర్ల ప్రక్రియ నిర్వహించబడుతుందని, కేవలం జిల్లాలో ఎంపానెల్ చేయబడిన ఏజెన్సీలు మాత్రమే దరఖాస్తుకు అర్హులని ఆమె స్పష్టం చేశారు.?ధరఖాస్తు విధానం ఇలా. ఈ టెండర్లు ఆఫ్‌లైన్ (పేపర్ మోడ్) విధానంలో నిర్వహించబడతాయి. ఆసక్తి గల ఏజెన్సీలు రూ. 5 లక్షల ఈఎండీ డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అలాగే టెండర్ దరఖాస్తు రుసుము రూ. 2,000లను డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో "జిల్లా కలెక్టర్/చైర్మన్, డిస్ట్రిక్ట్ లెవల్ ఔట్‌సోర్సింగ్ కమిటీ, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా" పేరిట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఖాతా సంఖ్య: 37883345287) లో చెల్లించి, ఆ పత్రాలను దరఖాస్తుకు జతపరచాలి. టెండర్ దరఖాస్తులను ఈ నెల 11వ తేదీ నుంచి 18వ తేదీ వరకు స్వీకరిస్తారు. ప్రతిరోజు ఉదయం 10:45 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల లోపు జిల్లా కలెక్టరేట్ భవనంలోని రెండో అంతస్తులో ఉన్న జిల్లా ఉపాధి కార్యాలయం (గది నెం. ఎస్ -09)లో స్వయంగా సమర్పించాల్సి ఉంటుంది. స్వీకరించిన టెండర్ బాక్సులను మే 19న ఉదయం 11:30 గంటలకు జిల్లా కలెక్టర్ సమక్షంలో తెరుస్తారు.



**అర్హతలు - నిబంధనలు**

దరఖాస్తుదారులు తమ దరఖాస్తులతో పాటు జీఎస్టీ, పాన్ కార్డ్, మరియు ఏజెన్సీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను తప్పనిసరిగా సమర్పించాలి. సేవల నాణ్యత, గతంలో నిర్వహించిన అనుభవం ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుందని ఉపాధి కల్పన అధికారి రాధిక తెలిపారు. గడువు దాటిన తర్వాత వచ్చే దరఖాస్తులను కానీ, అసంపూర్తిగా ఉన్న ఫారాలను కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోబోమని ఆమె స్పష్టం చేశారు. మరిన్ని వివరాల కోసం 7386809422, 9866465024 నంబర్లను సంప్రదించవచ్చు..

## ఆదర్శ గ్రామం కోసం అవగాహన సదస్సు

**మర్కుక్ మే 7 (మీడియా టుడే)** మర్కుక్ మండలం గణేష్ పల్లి గ్రామంలో బాలవికాస ఆదర్శ గ్రామం నిర్మాణంలో భాగంగా మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామం మనది బాధ్యత మనది అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు .గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు ప్రతి సమస్య మనది అని భావిస్తే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. ఎంత పెద్ద సమస్య అయినా చిన్న ఆలోచనతో పరిష్కరించవచ్చు అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పుట్ట రామరాజు ముదిరాజ్ మాట్లాడుతూ ఆదర్శ గ్రామ నిర్మాణం కోసం గ్రామంలో ఉన్న పెద్దలు చిన్నలు యువకులు అందరం ఒకే మాటపైఉండి మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందామని అన్నారు. రాజకీయాలు ఎలక్షన్లు ఉన్నంతవరకే ఆ తర్వాత గ్రామంలో ఉన్న ప్రతి సభ్యుడు మనవారే ఎలాంటి భేద భావాలు లేకుండా కలిసిమెలిసి ఉందామని కలిసి ఉంటేనే గ్రామం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పుట్టనర్సింలు మరియు వార్డు సభ్యులు ఆశా వర్కర్, అంగన్వాడి టీచర్ గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు



# మాల కులం చారిత్రక వీరత్వం మాలల న్యాయపోరాట సభకు సన్నాహాలు

**కొత్తగూడెంలో కరపత్రం ఆవిష్కరణ ఎస్సీ ఉపవర్గీకరణపై మాల సంఘాల ఐక్య స్వరం**



**కొత్తగూడెం మే 7 ( మీడియా టుడే )** ఎస్సీ ఉపవర్గీకరణ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో, మాల సంఘాలు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో మే 10న కొత్తగూడెంలోని జి.ఎస్. మినీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న “మాలల న్యాయపోరాట సభ”కు సంబంధించిన కరపత్రాన్ని గురువారం సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు నిర్ణయంతో 59 షెడ్యూల్ కులాలను కులాల ఆధారంగా వర్గీకరించడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టు సూచించిన విధంగా ఆర్థిక, విద్యా, సామాజిక అభివృద్ధి ప్రమాణాల ఆధారంగా ఎంపికల్ డేటా సేకరించి ఎస్సీల ఉపవర్గీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణలోని అన్ని మాల సంఘాలు ఒకే వేదికపైకి వచ్చి న్యాయపోరాటాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాబోయే తరాల భవిష్యత్తు, విద్యా మరియు ఉద్యోగ అవకాశాల పరిరక్షణ కోసం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎడ్యుకేట్స్ అసోసియేషన్ ఫర్ మాల సభ్యులు, రిటైర్డ్ జనరల్ మేనేజర్ శనగ వెంకటేశ్వర్లు, అడిషనల్ జనరల్ మేనేజర్ గొనె శ్రీకాంత్, ఆచార్య డా. మద్దెల శివకుమార్, మాలమహానాడు సెక్రటరీ జనరల్ ఎస్. మధుసూదన్ (చిన్ని), జె. శ్రీనివాస్, గడ్డం రఘన్ బాబు, ఎన్.డి. సాగర్, దార్ల లక్ష్మి, దాసరి రమేష్, శనగ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు తప్పనిసరి

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు- జిల్లా కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం మే 7 (మీడియా టుడే ):** ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ (పీసీపీ ఎన్ డీటీ) చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై జిల్లాస్థాయి సమీక్ష సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలు, ల్యాబ్‌ల నిర్వహణ, అనుమతులు, నిబంధనల అమలుపై సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్‌కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఆసుపత్రులు, ల్యాబ్‌లపై కఠిన చర్యలు తీసుకుని అవసరమైతే సీజ్ చేయాలని సూచించారు. అనుమతులు లేకుండా లేదా నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న డయాగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు.వైద్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో ఉన్న లోపాలను గుర్తించి వారికి తగిన సూచనలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనలు పాటించని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సీజ్ చేయాలని స్పష్టం చేశారు.డయాగ్నస్టిక్ సెంటర్లలో పరీక్షల ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలని, ప్రజల నుంచి అధిక ధరలు వసూలు చేయకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రతి సంస్థలో రిజిస్ట్రేషన్ పత్రాలు, అనుమతులు, అర్హత కలిగిన సిబ్బంది వివరాలు అందుబాటులో ఉండాలని తెలిపారు.అర్హతలు లేకుండా వైద్యం నిర్వహిస్తున్న ఆర్ఎంపీ వైద్యులపై కూడా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. అర్హతలకు మించి వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించినట్లయితే సంబంధిత ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను వెంటనే సీజ్ చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ వైద్య సేవలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ చట్టాన్ని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, గర్భ లింగ నిర్ధారణ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎటువంటి ఉపేక్ష ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. స్కానింగ్ సెంటర్ల రికార్డులు, రిజిస్టర్లు, ఫారమ్‌లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.సమావేశంలో భాగంగా రెన్యువల్ కోసం వచ్చిన 46 దరఖాస్తులను కమిటీ పరిశీలించింది. వైద్యశాఖ అధికారులు చెక్ లిస్ట్ ఆధారంగా అన్ని ఆసుపత్రులు, ల్యాబ్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, , పాల్వంచ డి.ఎస్.పి సతీష్ కుమార్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసరావు, ఎన్జీవో ప్రోగ్రామ్ ఆఫీసర్ సంజీవరావు, డాక్టర్ రాందాస్, డాక్టర్ హరీష్, డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగలక్ష్మి, బేబీ హెల్త్ ఎడ్యుకేటర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ మద్యం సేవ, గంజాయి వినియోగంపై ఓయూ సిటీ పోలీసుల ప్రత్యేక తనిఖీలు

**ఏసీపీ ఆధ్వర్యంలో రవీందర్ నగర్, ఓయూ క్యాంపస్ పరిసరాల్లో విస్తృత తనిఖీలు**



**ఉస్మానియా క్యాంపస్, మే 7 (మీడియా టుడే ప్రతినిధి):** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి వినియోగాన్ని అరికట్టేందుకు ఓయూ సిటీ పోలీసులు ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు.ఏసీపీ ఆధ్వర్యంలో అనుమతి లేని ప్రదేశాలు, వైన్ షాపుల బయట, జీహెచ్ఎంసీ పార్కులు, శ్మశాన వాటికలు, నేరాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. రవీందర్ నగర్ పరిసరాలతో పాటు ఓయూ క్యాంపస్ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ జయచందర్ పోలీసు సిబ్బందితో కలిసి ఓయూ క్యాంపస్ గెస్ట్ హౌస్ సమీపంలో, సీ గ్రౌండ్ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. అలాగే ఎస్ఐ కరుణాకర్ సిబ్బందితో కలిసి క్యాంపు నంబర్--3, క్యాంపు నంబర్--6 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు.ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ప్రపంచ నర్సింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. తలస్సేమియా, రక్తహీనత తో బాధపడుతున్న అనేకమంది రోగులకు ఉపయోగపడాలనే సదుద్దేశంతో నర్సింగ్ ఆఫీసర్స్ ఈ బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. నరేందర్ ప్రారంభించారు సేవకి మారుపేరుగా చెప్పుకునే నర్సింగ్ సిబ్బంది ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారని, వారి సేవలు చిరస్మరనీయమని కొనియాడారు. డాక్టర్ కీర్తిక వాళ్ళ హస్బెండ్ మోహన్ సాయి రక్తదానం చేసి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారు,ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ రాజేంద్రప్రసాద్, బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ . నీతిక,డాక్టర్ నజీర్, నర్సింగ్ సూపరింటెండెంట్స్ రత్నకుమారి, రోజమ్మ, పద్మ, లక్ష్మి, అమెలియా మేరీ, ల్యాబ్ టెక్నీషియన్ నందగిరి, తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ సిహెచ్ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ యు రవికుమార్ జనరల్ సెక్రెటరీ వీరేష్,ట్రెజరర్ మాధవ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్రనాయక్ , జాయింట్ సెక్రెటరీ వసుమతి ,ఆరిఫ్ ఆర్గనైజర్ సెక్రెటరీ కొమ్ము నాగరాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఇసాక్ జాయ్ కన్వీనర్ నర్మదాసు లావణ్య,లీగల్ అడ్వైసర్లు ధనమ్మ,భవాని ,ఉమా ,కళ్యాణి ,రాజేశ్వరి మరియు ఈసీ మెంబర్లు పృథ్వి రాజ్ ఝాన్సీ,నర్సింగ్ ఆఫీసర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఛలో పరేడ్ గ్రౌండ్ మే 10న మోదీ సభకు భారీగా తరలిరావాలి

**- డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**వరంగల్ జిల్లా బ్యూరో , మే 7, మీడియా టుడే.** నర్సంపేట భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 10న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు వస్తున్న సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మధ్యాహ్నం 3 గంటలకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.తెలంగాణలో మహిళలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలు, రైతులు, యువతను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన విమర్శించారు. పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును ప్రవేశపెట్టినప్పుడు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక వైఖరి అవలంబించిందని ఆరోపించారు. రాష్ట్రంలో ఆరు హామీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, మహిళలు, నిరుద్యోగులను నిరాశపరిచిందని అన్నారు.తెలంగాణలో ద్విచక్ర ప్రభుత్వాన్ని తీసుకురావాలనే లక్ష్యంతో బీజేపీ బలమైన ప్రత్యామ్నాయంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. ఈ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, కేంద్ర మంత్రులు, రాష్ట్ర బీజేపీ నాయకులు హాజరవుతారని తెలిపారు.కాబట్టి నర్సంపేట నియోజకవర్గానికి చెందిన మహిళలు, యువత, రైతులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలందరూ మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌కు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి నరసింహ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ సహ కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, నాయకులు జూలూరి మనీష్ గౌడ్, వనపర్తి మల్లయ్య, కోమల్ రెడ్డి, పాలడుగుల జీవన్, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, నల్లబెల్లి మండల అధ్యక్షుడు తడక వినయ్, నర్సంపేట గ్రామీణ అధ్యక్షుడు తనుగుల అంబేద్కర్, దుగ్గొండి మండల అధ్యక్షుడు నేదురు రాజేందర్, ఖానాపూర్ మండల అధ్యక్షుడు రాదారపు అశోక్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు శేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు దుంక దువ్వ రంజిత్, మాజీ ఎంపీటీసీ భాషా బోయిన రాజు, భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు కొంకిసా విఘ్నేష్ గౌడ్, మహిళా నాయకురాలు వసంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

# క్రాప్ బుకింగ్ తప్పనిసరి

**నమోదు చేయించుకున్న రైతులకే మద్దతు ధర, బోనస్ - వ్యవసాయ అధికారి**



**మణుగూరు, మే 7 (మీడియా టుడే)** మండలంలోని వరి, పత్తి రైతులు తమ పంటలను కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలంటే ముందుగా క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని అధికారులు హెచ్చరించారు. క్రాప్ బుకింగ్ చేయించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)తో పాటు బోనస్ వర్తిస్తుందని స్పష్టం చేశారు.ఈ మేరకు మండలంలోని అన్ని వరి కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు, పాక్స్, డీసీఎంఎస్ సంస్థల సీఈఓలు కొనుగోలు కేంద్రాలకు వచ్చే ప్రతి రైతుకు ఈ విషయాన్ని తప్పనిసరిగా తెలియజేయాలని ఆదేశించారు.ఎన్‌డీఎస్ రైతులు తమ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) వద్ద ఆధార్ కార్డు, భూ స్లిప్‌లు లేదా భూమి పత్రాలతో వెంటనే పంట నమోదు చేయించుకోవాలని సూచించారు.ప్రస్తుత సీజన్ వరకు మాత్రమే ఎన్‌డీఎస్ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, తదుపరి సీజన్ నుంచి ఆన్‌లైన్ పీపీఎంఎస్ నమోదు ఉండదని అధికారులు వెల్లడించారు. అందువల్ల రైతులు ఆలస్యం చేయకుండా తమ పంట వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు.పంట నమోదు చేయించుకోని రైతులు భవిష్యత్తులో కనీస మద్దతు ధర, బోనస్ మరియు ధాన్యం కొనుగోలు సదుపాయాలకు అర్హులు కాదని అధికారులు స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ ముందస్తుగా నమోదు చేసుకుని ఇబ్బందులు ఎదుర్కోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# మల్టీ పర్పస్ వర్కర్స్‌గా పనులు చేస్తున్న వలసి కూలీలు



**భైంసా మే 07 మీడియా టుడే ప్రతినిధి** గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా, ప్రజలకు రోగాలు రాకుండా చూడాలన్నా గ్రామ పంచాయతీ కార్మికుడి రెక్కల కష్టం లేనిది సాధ్యం కాదని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ అన్నారు. కుబీర్ మేజర్ గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్స్ లేక పోవడంతో మురుగు కాలవలో చెత్త పెరిగి దుర్వాసన వచ్చేది కాలనిలో ఎటు చూసినా అపరిశుభ్రమైన కనిపించింది, మల్టీ పర్పస్ వర్కర్స్ పని చేయడానికి ఎవ్వరు కూడా ముందుకు రాకపోవడంతో గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి సహాయంతో నిజామాబాద్ జిల్లా బోధన్ నవీపేట నుంచి 20 మందిని కూలీలు తెప్పించి మురుగు కాలవలు శుభ్రం చేస్తున్నారు,గ్రామ సర్పంచ్ కార్యదర్శి కలిసి కూలీలకు రోజు వారి వేతనం ఇచ్చి పనులు చేయిస్తున్నారని వారు అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్స్ పెట్టీ మురుగు కాలవలు శుభ్రం చేయండి అని దోమలు పెరిగి ప్రజలకు వ్యాదులు వచ్చే అవకాశం ఉందని స్థానిక ఎంపీడీవో సర్పంచ్ కు వినతి పత్రాలు అందచేసిన సమయానికి పరిశీలించి కూలీలు తెప్పించి పనులు చేసినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి మండల ప్రతినిధి శివాయ, ముత్యం, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు

# వరదలు పారిశ్రామిక ప్రమాదాలు అటవీ అగ్ని ప్రమాదాలు వంటి విపత్తులను సమర్ధవంతంగా మ్యాక్స్ డ్రిల్ కీలక పాత్ర పోషిస్తుంది

**రాష్ట్ర రెవిన్యూ విపత్తు నిర్వహణ కార్యదర్శి - డి హరిచందన**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే7:** వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, అటవీ అగ్ని ప్రమాదాలు వంటి విపత్తులను ˇమర్థవంతంగాఎదుర్కొనేందుకువివిధశాఖలమధ్యసమన్వయాన్ని ెరుగుపరచడంలో మాక్ డ్రిల్స్ కీలక పాత్ర పోషిస్తాయని రాష్ట్ర రెవెన్యూ విపత్తు నిర్వహణ కార్యదర్శి డి. హరిచందన తెలిపారు.గురువారం హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో, వివిధ శాఖల అధికారులు మరియు జిల్లా యంత్రాంగంతో కలిసి మే 15న నిర్వహించనున్న టేబుల్‌టాప్ ఎక్సర్ సైజ్, అలాగే మే 18న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న మాక్ డ్రిల్స్‌పై సమీక్షించారు.2025లో నిర్వహించిన మాక్ డ్రిల్స్ విపత్తుల సమయంలో వేగవంతమైన ప్రతిస్పందనతో పాటు శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడంలో ఎంతో ఉపయోగపడ్డాయని ఆమె తెలిపారు. ఇలాంటి ఎక్సర్ సైజ్ లు క్షేత్ర స్థాయిలో ఉన్న లోపాలను గుర్తించడమే కాకుండా, శాఖలు తమ ప్రణాళికలు మరియు సిద్ధతను వ్యవస్థీకృతంగా మెరుగుపరుచుకునే అవకాశం కల్పిస్తాయని పేర్కొన్నారు.తెలంగాణ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ మాట్లాడుతూ, మే 18న నిర్వహించనున్న మాక్ డ్రిల్స్‌లో సుమారు 60 శాఖలు మరియు కేంద్ర సంస్థలు పాల్గొంటాయని తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ) సహకారంతో 2025 డిసెంబర్‌లో తెలంగాణలో మొదటిసారిగా వరదలు మరియు పారిశ్రామిక ప్రమాదాలపై మాక్ డ్రిల్స్ నిర్వహించామని, అవి శాఖల మధ్యసమన్వయం,వేగవంతమైన స్పందనను గణనీయంగా పెంచాయని అన్నారు.2026 సంవత్సరానికి సంబంధించి వరదలపై 13 జిల్లాల్లో,పారిశ్రామిక ప్రమాదాలపై 5 జిల్లాల్లో, అటవీ అగ్ని ప్రమాదాలపై 4 జిల్లాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇలాంటి ఎక్సర్ సైజ్ లీజ్ విజయవంతంగా నిర్వహణ కోసం అన్ని శాఖలు అవసరమైన ఏర్పాట్లుచేయాలని సూచించారు.న్యూఢిల్లీ నుండి వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్న ఎన్‌డీఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బేహల్ (రిటైర్డ్) వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, అటవీ అగ్ని ప్రమాదాల సమయంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ సంస్థల బాధ్యతలపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. మే 15న టేబుల్‌టాప్ ఎక్సర్ సైజ్, మే 18న మాక్ డ్రిల్స్ నిర్వహణకు సంబంధించి పలు సూచనలు అందించారు.ఈ ప్రజెంటేషన్‌లో శాఖల మధ్య సమన్వయం, ప్రణాళిక, ఇన్సిడెంట్ రెస్పాన్స్ సిస్టమ్ మార్గదర్శకాలు, ఉపశమన శిబిరాల ఏర్పాటు, ఆసుపత్రుల సిద్ధత, అటవీ అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు వంటి అంశాలను వివరించారు.ఈ సమావేశంలో ఐడిఓసి కార్యాలయం నుండి ఆర్డీఓ హరికృష్ణ, జిల్లా అగ్నిమాపక అధికారి సతీష్ కుమార్, ఏఎస్పి నరేశ్ కుమార్, డీఈఓ రాజేందర్, ఏఎంవీఐ సుందర్, కలెక్టరేట్ డి సెక్షన్ పర్యవేక్షకులు రామారావు, ఆర్ ఐ కాశిరామ్, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

**నిధుల్లో అత్యధిక భాగం మారుమూల ప్రాంతాలకే కేటాయిస్తా**

**మధిర, బోనకల్ మండలాల్లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి విస్తృత పర్యటన**

**రూ.52లక్షల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**



ఖమ్మం (ప్రజావేదిక ప్రతినిధి)

ఖమ్మం : మధిర/బోనకల్ : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. గురువారం ఆయన మధిర, బోనకల్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో రూ.52లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, పూర్తయిన పనులను ప్రారంభించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు కేటాయించే నిధుల్లో అత్యధిక భాగాన్ని గ్రామాలు, మారుమూల ప్రాంతాలు, ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధికి కేటాయిస్తానని ప్రకటించారు. వెనుకబడిన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రథమ ప్రాధాన్యతని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి, అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోందని, తాను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పర్యటన ఇలాబోనకల్ మండలంలోని తూటికుంట్ల గ్రామంలో రూ.5 లక్షలతో రెండు సిసి రోడ్లకు, చిరునోములలో రూ.4.50 లక్షలు, పెద్ద బీరవల్లిలో 4 లక్షలు, చిన్నబీరవల్లిలో 4.50 లక్షలు మరియు రాపల్లిలో రూ.4 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ముష్టికుంటలో రూ.5 లక్షలు, బోనకల్ మండల కేంద్రంలో రూ.5 లక్షలతో పూర్తయిన రోడ్లను ఆయన ప్రారంభించారు. మధిర మండలంలో మధ్యాహ్నం అనంతరం మధిర మండలంలో పర్యటించి వంగవీడులో రూ.5 లక్షలు, నిధనపురంలో 5 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించగా, సిరిపురంలో రూ.5 లక్షలు మరియు రాయపట్నంలో 5 లక్షల రూపాయలతో చేపట్టనున్న కొత్త పనులకు శంకుస్థాపన చేశారు. ఒకే రోజు మొత్తం 12 ప్రాంతాల్లో సుమారు రూ. 52 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి పల్లెల్లో ప్రగతి పరుగులకు బాటలు వేశారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ కోటా రాంబాబు, మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పైడిపల్లి కిషోర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, సత్యనారాయణ రెడ్డి, సర్పంచులు తాళ్లూరి లక్ష్మీ నరసయ్య, పిల్లలమర్రి నాగేశ్వరరావు, అనుమోలు చంద్రకళ, బానోత్ జ్యోతి, చింతలచెరువు కోటేశ్వరావు, తాళ్లూరి వెంకట్రావమ్మ, నాయకులు సాదినేని రాంబాబు, కన్నేటి సురేష్, బోయినపల్లి మురళి, నరసయ్య శాస్త్రి, సైదా నాయక్, బండి వెంకట్రావ్, గొడుగు కృష్ణ, కొరివి సురేష్, చింతపట్ల నరేష్, భాగం నాగేశ్వరరావు, తోటకూర వెంకటేశ్వరరావు, నవోత్తమ రెడ్డి, కృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూబ్లీ హిల్స్‌లోని కేబీఆర్ జాతీయ పార్కులో 'చెట్ల నరికివేత అనుమతుల'ను నిలిపివేయాలి

**-డాక్టర్ లుబ్నా సర్వత్**

**'వృక్ష సంరక్షణ కమిటీ' అనేది ఒక బూటకపు కమిటీ**




బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 07: జూబ్లీ హిల్స్‌లోని కేబీఆర్ జాతీయ పార్కులో 'చెట్ల నరికివేత అనుమతుల'పై హైదరాబాద్ జిల్లా కలెక్టర్,హైదరాబాద్ జిల్లా వాల్టా అథారిటీ ఛైర్‌పర్సన్,ఐఏఎస్ శ్రీమతి ప్రియాంక ఆలాతో లక్డికాపుల్, హైదరాబాద్‌లో సమావేశం అయిన అడ్వకేట్ డాక్టర్ లుబ్నా సర్వత్ నేతృత్వంలోని ఒక ప్రతినిధి బృందం, ఏపీ కాలుష్య నియంత్రణ బోర్డు మాజీ సభ్యులు, 'ఎన్విరాన్‌మెంటల్ జస్టిస్' ఎడిటర్ డాక్టర్ నారాయణ రావు, పర్యావరణ కార్యకర్త ఇంజనీర్ విజయ్‌లతో కలిసి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కమ్ మేజిస్ట్రేట్ శ్రీమతి ప్రియాంక ఆలా, ఐఏఎస్ ఆమె కార్యాలయంలో కలిసి, చెట్ల నరికివేతకు సంబంధించిన 'చెట్ల పరిరక్షణ కమిటీ ఆమోదాల' కాపీలతో పాటు వినతిపత్రాలను సమర్పించారు.వాల్టా చట్టం మరియు నిబంధనలను చూపిస్తూ కలెక్టర్ గారికి వివరంగా తెలియజేయడం జరిగింది. 'వృక్ష సంరక్షణ కమిటీ' అనేది ఒక బూటకపు కమిటీ అని, వారు నిరంతరం వాల్టా చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, అయితే, చెట్లను నరికివేయడానికి అధికారాన్ని ఇచ్చే 'వృక్ష సంరక్షణ కమిటీ' అనే నిబంధన వాల్టా చట్టంలో ఏదీ లేదని తెలియజేయడం జరిగింది.చెట్లను నరికివేయడానికి అనుమతులు ఇచ్చే అధికారం కేవలం వాల్టా అథారిటీకి మాత్రమే ఉందని, అయితే 2014 నుండి వాల్టా అథారిటీ సమావేశం ఏదీ జరగలేదని కూడా కలెక్టర్ గారికి చట్టాన్ని చూపించడం జరిగింది.ఆమె హైదరాబాద్ జిల్లా వాల్టా అథారిటీ ఛైర్‌పర్సన్‌గా ఉన్నందున,కేబీఆర్ జాతీయ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్ల నిర్మాణానికి ఆధారంగా మారిన చెట్ల నరికివేత కోసం ఇచ్చే నకిలీ అనుమతుల సమస్యను ఆమె తప్పక పరిష్కరించాలని కోరడం జరిగింది.జల, రెవెన్యూ, నీటిపారుదల, భూగర్భ జల శాఖ మొదలైన విభాగాల నుండి ఇతర పదవీరీత్యా సభ్యులతో పాటు, డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మరియు హెచ్ఎండిఏ అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ కూడా హైదరాబాద్ జిల్లా వాల్టా అథారిటీలో పదవీరీత్యా సభ్యులుగా ఉన్నారనే విషయంపై కూడా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. అధికారులు జీవో 539ని ఉదహరిస్తున్నారు. 11.12.2008 నుండి, శ్రీ వేద కుమార్ (ఫోరమ్ ఫర్ బెటర్ హైదరాబాద్), శ్రీ చెలికాని (యుఫెర్వాస్) మరియు వరల్డ్ వైడ్ ఫండ్ వంటి అదే వ్యక్తుల పేర్లను 18 సంవత్సరాలుగా ఉపయోగించడం పూర్తిగా అధికార పరిధికి మించినది. ఇది ప్రజలను, న్యాయస్థానాలను, సహ-అధికారులను కూడా అక్షరాలా మోసం చేయడమే. పైన పేర్కొన్న ముగ్గురు పౌర సమాజ సభ్యులు చెట్ల నరికే అనుమతి పత్రాలపై సంతకం చేశారో లేదో తెలియదు, ఎందుకంటే ఆ అనుమతి పత్రాలు రహస్యంగా ఉంచబడ్డాయి.అభ్యర్థనకు, ఆర్టీఐకి గానీ, లేదా బహిరంగంగా గానీ అవి అందుబాటులో లేవు అని కలెక్టర్ కు తెలియచేశారు.తాను ఈ పదవికి కొత్త అని, ఈ విషయాన్ని పరిశీలిస్తానని ఆమె బదులిచ్చారు.ప్రజలమైన మేము, పారదర్శకత, జవాబుదారీతనం మరియు స్పందన ద్వారా ప్రతి పౌరుడికి అత్యంత గౌరవం కావాలని కోరుకుంటున్నాము, ఎందుకంటే ఇక్కడ ప్రమాదంలో ఉన్నది ప్రజల డబ్బు మరియు జీవితాలు.ఇది మన ప్రజల ప్రభుత్వం మరియు పరిపాలనలోని ప్రతి స్థాయిలో, ఎక్కడైనా ప్రజల గొంతుక, చట్టబద్ధమైన పాలన మరియు సహజ న్యాయ సూత్రాలు నిలబెట్టబడాలని మేము కోరుకుంటున్నాము అని డాక్టర్ లుబ్నా సర్వత్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం అన్నారు.

# ఒరిజినల్ చలాన్లు మా దగ్గరే బకాయిలు చెల్లించినప్పటికీ

# లైసెన్సు తమకు దక్కలేదంటూ బాధితుల ఆవేదన



కోదాడ, మే 07 (మీడియా టుడే)-: ఎక్సైజ్ వ్యవహారంలో భారీ అక్రమాలు జరిగాయంటూ బాధితులు షాకుమూరి కేశవరావు మిర్యాల నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తంచేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యకర్త సయ్యద్ బాబా మాట్లాడుతూ బార్ లైసెన్స్ బదిలీ వ్యవహారం కోదాడలో సంచలనంగా మారింది. ప్రభుత్వానికి చెల్లించవలసిన పాత బకాయిలు లక్షల రూపాయలు చెల్లించినప్పటికీ లైసెన్స్ తమకు దక్కలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తూ, ఎక్సైజ్ శాఖపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఘటనలో అధికారుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతుండటం గమనార్హం.కోదాడ పట్టణానికి చెందిన శాఖమూరి కేశవరావు, మిర్యాల నాగేశ్వరరావు బుధవారం హైదరాబాద్‌లోని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ కమిషనర్‌ను కలిసి లిఖితపూర్వక ఫిర్యాదు సమర్పించారని. వారికి జరిగిన అన్యాయాన్ని వివరంగా తెలియజేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. రూ.85 లక్షల ఒప్పందం... రూ.42 లక్షలు చెల్లింపు సూర్యాపేట జిల్లా మునగాల మండలం మాధవరం గ్రామానికి చెందిన నల్లగొండ అనిత పేరిట ఉన్న 'శ్రీ చెన్నకేశవ బార్ & రెస్టారెంట్' లైసెన్స్ కొనుగోలు కోసం ఈ ఏడాది జనవరిలో రూ.85 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు.అనంతరం ప్రభుత్వానికి ఉన్న బకాయిలను తీర్చేందుకు మార్చి నెలలో ఎస్‌బీఐ చలానా ద్వారా రూ.42 లక్షలు చెల్లించినట్లు ఆయన తెలిపారు. ఈ చెల్లింపులకు సంబంధించిన ఒరిజినల్ చలాన్లు వారి వద్దే ఉన్నాయని స్పష్టం చేశారు.అయితే వేరొకరి పేరిట కొత్త బార్‌కు అనుమతులు ఎలా? ఇచ్చారు ప్రశ్నార్థకంగా మిగిలిందని తెలిపారులైసెన్స్ బాధితుల పేరుపైకి మారుతుందని భావిస్తున్న సమయంలో అనూహ్యంగా ట్విస్ట్ చోటుచేసుకుంది. అదే ప్రదేశంలో 'న్యూ సాయి స్వగత్ బార్ & రెస్టారెంట్' పేరుతో కొత్తవారికి లైసెన్స్ జారీ చేయడం తీవ్ర వివాదానికి దారితీసింది."ఒరిజినల్ చలాన్లు మా దగ్గరే ఉన్నాయి. అవి లేకుండా అధికారులు ఎలా లైసెన్స్ మంజూరు చేశారు?" అంటూ బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించబడ్డాయని వారు ఆరోపిస్తున్నారు. ఈ సమావేశంలో శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 10 న పరేడ్ గ్రౌండ్స్లో జరిగే మోడీ సభను విజయవంతం చేయాలి

**కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర ప్రభుత్వ పాలన సాగుతుంది**

**జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల మున్సిపల్ లకు కేంద్ర నిధులు**

**ఎంపీ అరవింద్ ఇచ్చిన మాట ప్రకారం పసుపు బోర్డు ఏర్పాటు చేయించాడు**

**అంబేద్కర్ ఆశయాలను మోడీ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుంది**



జగిత్యాల మీడియా టుడే- మే 7

జగిత్యాల పట్టణంలో ని స్థానిక ప్రెస్ క్లబ్లో బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, రాష్ట్ర దళిత మోర్చ కార్యదర్శి ఒరుగంటి చంద్రశేఖర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సమావేశంలో నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ మూడవసారి భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనకు రానున్నారని ఆయన కు రాష్ట్ర బిజెపి పక్షాన , దళితుల పక్షాన స్వాగతం పలుకుతున్నామని అన్నారు.. అంబేద్కర్ ఆశయాలను మోడీ ముందుకు తీసుకెళ్తున్నారు.. అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వాలని బిజెపి పోరాడింది.. కాంగ్రెస్ పార్టీ ఏనాడు కూడా అంబేద్కర్ను కనీసం గౌరవించలేదు.. అన్ని వర్గాల శ్రేయస్సు కొరకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పనిచేస్తుంది.. రాష్ట్రానికి ప్రధాని రానున్న నేపథ్యంలో 8 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను జాతికి అంకితం చేయనున్నారు.. అంబేద్కర్ పుట్టిన గడ్డ, ఆయన నివసించిన ప్రాంతాలను కలుపుతూ బిజెపి పంచ తీర్థాలు ఏర్పాటు చేసింది.. అలాగే దళిత విద్యార్థుల విదేశీ చదువుల నిమిత్త o అంబేద్కర్ ఓవర్సీస్ ఏర్పాటు చేసింది.. ఎంపీ అరవింద్ మోడీ నిర్ణయాలను ముందుకు తీసుకెళుతున్నారు.. జెడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత బండి సంజయ్ నీ విమర్శించడం సరికాదు.. ఒక బీసీ బిడ్డ ఇంకో బిసి నాయకున్ని విమర్శించడం వలన సాధించేది ఏమిటి..? కెసిఆర్ కవిత కూడా తీవ్రంగా విమర్శించింది.. అప్పుడు ఎందుకు వసంత మాట్లాడలేదు. .కేంద్ర ప్రభుత్వ సహకారం లేనిదే రాష్ట్రంలో అభివృద్ధి లేదు .. బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు..బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు మాట్లాడుతూ ఈ నెల 10 తేదీన జరగనున్న సభకు ప్రధానిమోడీ రానున్న నేపథ్యం లో ఘన స్వాగతం పలుకుతున్నామని, పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి లో బిజెపి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.. పశ్చిమ బెంగాల్లో మమత బెనర్జీ ఇప్పటికీ తమ ప్రభుత్వమే ఉండనుకొని హత్యలు చేయించడం మానుకోవాలని సూచించారు అధికారి పి ఏ హత్య గురించి మాట్లాడుతూ అన్నారు.. జగిత్యాల కోరుట్ల మున్సిపాలిటీలకు కేంద్రం నిధులు మంజూరు చేయించింది.. ఎంపీ అరవింద్ ఇచ్చిన మాట ప్రకారం పసుపు బోర్డు ఏర్పాటు చేయించాడు.. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కేంద్రీయ విద్యాలయాలను మంజూర్ చేయిస్తే జగిత్యాల కు మంజూరు అయిన కేంద్రీయ విద్యాలయ ఏర్పాటు కు కావలసిన స్థలం ఇవ్వడం లో స్థానిక ఎం ఎల్ ఎ సంజయ్ సహకరించడం లేదు..

# కాకి లెక్కలతో కాలం గడిపిన కాంగ్రెస్ పాలకవర్గం


**4000 కోట్ల అభివృద్ధి అంటూ ప్రజలను మభ్యపెడుతోందని టిఆర్ఎస్ కార్పొరేటర్ల మండిపాటు.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం కార్పొరేషన్లో ఐదేళ్ల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్‌కు చెందిన కార్పొరేటర్లు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో కాంగ్రెస్ పాలకవర్గంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సమావేశంలో పగడాల నాగరాజు కర్నాటి కృష్ణ, మక్బూల్ శీలంశెట్టి వీరభద్రం,తోట రామారావు,నాగండ్ల కోటి, బిక్కసాని ప్రశాంతలక్ష్మిమాట్లాడుతూ నిన్న మేయర్ నిర్వహించిన పత్రికా సమావేశాన్ని తీవ్రంగా ఖండించారు. ఖమ్మం నగరాన్ని రూ.4000 కోట్లతో అభివృద్ధి చేశామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం పూర్తిగా అబద్ధాల పర్వమని, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ ఖమ్మం నగరంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి ఏదీ కనిపించడం లేదన్నారు. మారింది ఒక్కటే ఉందంటే బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మేయర్, కార్పొరేటర్ల రాజకీయ రంగులేనని ఎద్దేవా చేశారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హయాంలో ఖమ్మం నగరం ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీ పాలించినప్పటికీ ఖమ్మాన్ని మురికి కూపంగా వదిలేసిందని, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఆ నగరాన్ని సీతాకోకచిలుకలా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. "60 ఏళ్ల అభివృద్ధిని ఆరు సంవత్సరాల్లో చేసి చూపించిన ఘనత బిఆర్ఎస్ పార్టీది, పువ్వాడ అజయ్ కుమార్ గారిది" అని అన్నారు.తాము చేసిన అభివృద్ధి పనులను ఒక్కొక్కటిగా ప్రజల ముందుంచగలమని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటున్న రూ.4000 కోట్ల అభివృద్ధి ఎక్కడ జరిగిందో ప్రజలకు వివరించే ధైర్యం వారికి లేదని ప్రశ్నించారు.ఖమ్మంలో నూతన బస్టాండ్, కొత్త కార్పొరేషన్ కార్యాలయం, నూతన కలెక్టరేట్, సెంటర్ లైటింగ్‌లు, డివైడర్లు, వైకుంఠధామాలు, పార్కులు, ఎన్ఎస్‌పీ వాక్‌వేలు, లకారం ట్యాంక్‌బండ్, కూడళ్ల సుందరీకరణ, బస్తీ దవాఖానాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, నర్సరీలు, ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని గుర్తుచేశారు.ప్రస్తుతం మున్నేరు మీద నిర్మాణంలో ఉన్న తీగల వంతెన, మున్నేరు ఇరువైపులా నిర్మిస్తున్న సీసీ వాల్ పనులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకోవడం ప్రజల చెవుల్లో పువ్వులు పెట్టడమేనన్నారు. భారీ వరదల సమయంలో మున్నేరు పరివాహక ప్రాంత ప్రజల ఇబ్బందులను చూసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వెంటనే స్పందించి సుమారు రూ.180 కోట్లతో తీగల వంతెనకు, రూ.800 కోట్లతో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారని తెలిపారు."మందికి పుట్టిన బిడ్డను మా బిడ్డ అని చెప్పుకునేలా కాంగ్రెస్ నాయకులు ప్రవర్తిస్తున్నారు. మిమ్మల్ని గెలిపించిన ప్రజలే ఇప్పుడు మీ మాటలు విని అసహ్యించుకుంటున్నారు" అని మండిపడ్డారు. త్వరలో కార్పొరేషన్ ఎన్నికల్లో మళ్లీ ప్రజల ముందుకు వెళ్లాల్సి ఉంటుందని, ఇప్పటికైనా అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని, లేకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.అలాగే బడుగు బలహీన వర్గాలు, మైనారిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన న్యాయం ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మైనారిటీల కోసం షాదీఖానా నిర్మాణానికి స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయగా, ప్రభుత్వం మారిన తర్వాత ఆ పనులను నిలిపివేశారని తెలిపారు. అదేవిధంగా బీసీ భవన్ నిర్మాణ పనులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. బడుగు బలహీన వర్గాలు, మైనారిటీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ అసలు వైఖరి ప్రజలకు అర్థమవుతోందన్నారు.ఉన్నవి లేనట్లుగా, లేనివి ఉన్నట్టుగా ప్రచారం చేసే విధానాన్ని కాంగ్రెస్ నాయకులు మానుకోవాలని, లేకపోతే ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బుడిగం శ్రీను, బుర్రి వెంకట్, కూరాకుల బాలరాజు, దండా జ్యోతి రెడ్డి, పసుమర్తి రామ్మోహన్, తోట గోవిందమ్మ, శీలంశెట్టి రమ, ముక్కాల కమల, పగడాల శ్రీవిద్య, మాటేటి నాగేశ్వరరావు, బిక్కసాని జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మిడిహెట్టిపై మంత్రి జూపల్లి సమీక్ష

**రేపు ప్రాజెక్టు క్షేత్రస్థాయి పరిశీలన**



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే07( మీడియం టుడే )** తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై ఉమ్మడి ఆదిలాబాద్ ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రేపు (శుక్రవారం) ఆయన ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించనున్న నేపథ్యంలో, ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రాజెక్టుకు సంబంధించిన పూర్వాపరాలు, ప్రస్తుత పరిస్థితి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆయకట్టుకు చేకూరే ప్రయోజనాలపై మంత్రి అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రాజెక్టుకు సంబంధించిన మ్యాపులను, ఆయకట్టు, ప్రాజెక్ట్ సామర్థ్యం, ఎత్తు, తదితర అంశాలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని భూములకు సాగునీరు అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. ప్రాజెక్టు డిజైన్, నీటి లభ్యత, సాంకేతిక అంశాలపై ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రేపటి క్షేత్రస్థాయి పర్యటనలో ప్రాజెక్టు పనుల పురోగతిని స్వయంగా పరిశీలించనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా రైతాంగానికి మేలు చేకూర్చేలా ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్సీ దండే విఠల్, నీటిపారుదల శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖలో భారీ అవినీతి బండారం బట్టబయలు

**రూ.3.5 లక్షల లంచంతో ఏసీబీ వలలో భద్రాచలం ఎఫ్‌డీఓ, డీఆర్ఓ**

**"కేసు నమోదు చేయకుండా ఉండాలంటే రూ.10 లక్షలు" బాధితుల ఆరోపణ**

**ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టివేత**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మే 7(మీడియా టుడే):** భద్రాచలం అటవీ శాఖలో భారీ అవినీతి వ్యవహారం బయటపడింది. రోడ్డు నిర్మాణ సమయంలో చెట్లు దెబ్బతిన్న ఘటనపై కేసు నమోదు చేయకుండా ఉండేందుకు రూ.10 లక్షలు డిమాండ్ చేసిన భద్రాచలం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ (ఖీఐూ) సుజాత, చర్ల ఇంచార్జ్ డీఆర్ఓ కృష్ణయ్యలు ఏసీబీ వలలో చిక్కారు.గురువారం భద్రాచలం కార్యాలయంలో రూ.3.5 లక్షలు లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ ఆధ్వర్యంలోని అధికారులు దాడి చేసి ఇద్దరినీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.చర్ల మండలం పూసుగుప్ప ప్రాంతంలో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుండగా పొరపాటున కొన్ని చెట్లు దెబ్బతిన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేస్తామని బెదిరిస్తూ భారీ మొత్తంలో లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో ఉచ్చుపన్ని పట్టుకున్నారు.

**అటవీ శాఖలో వరుస అవినీతి కేసులు..**

ఇటీవలే కొత్తగూడెం అటవీ అభివృద్ధి సంస్థలోనూ ఓ జిల్లా అధికారి మూడున్నర లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడటం సంచలనం సృష్టించగా, తాజా ఘటనతో అటవీ శాఖలో అవినీతి మళ్లీ బహిర్గతమైంది.

**అడవిని కాపాడాల్సిన అధికారులే అవినీతి అడవిని పెంచుతున్నారు.**

ఈ ఘటనపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అటవీ సంరక్షణ బాధ్యతలు నిర్వర్తించాల్సిన ఉన్నతాధికారులే లంచాల కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడటం బాధాకరమని స్థానికులు మండిపడుతున్నారు.

# పార్కు రోడ్డు తగ్గేదేలే దేన్నీ వదల్లే

**డ్రీమ్ ల్యాండ్ కాలనీలో పార్కు స్థలం కబ్జా - 33 ఫీట్ల రోడ్డు స్థలానికి ఎసరు..!**

**ఇదిగో ప్రైవేటు పాఠశాల మదర్ తెరిసా నిర్వాహకుల ఘనత -యధేచ్ఛగా మొదలైన నిర్మాణాలు..**

**హైడ్రాను సంప్రదించనున్న కాలనీవాసులు.. --మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు..**

**నిర్మాణ పనులు నిలిపివేసిన కమిషనర్ సునీతారెడ్డి**





**మీడియా టుడే షాద్ నగర్ మే07** కాలనీవాసులకు ఉపయోగపడే పార్కు స్థలం.. అయితేనేమి.. ప్రయాణికులకు ఉపయోగపడే రహదారి స్థలం.. అయినా సరే.. ఖాళీగా స్థలం కనిపిస్తే చాలు.. కబ్జా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టున్నారు.. అడ్డంగా ఆక్రమించడమే కాకుండా నిర్మాణాలు కూడా మొదలుపెట్టారు.. దీనితో ఈ అడ్డగోలు అక్రమణను అడ్డుకునేందుకు కాలనీవాసులు యుద్ధం మొదలుపెట్టారు.. షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో డ్రీమ్ ల్యాండ్ కాలనీ పార్కు స్థలం, అదేవిధంగా 33 ఫీట్ల ప్రభుత్వ రోడ్డు కబ్జా అయిన వైనం ఇది. ఇదే ప్రాంతంలో ఉండే మదర్ తెరిసా ప్రైవేటు పాఠశాల నిర్వాహకుల ఆక్రమణ పర్వం ఇది. పూర్తి వివరాల్లోకి వెళితే..

**ఇదీ దారుణం..**

షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో డ్రీమ్ ల్యాండ్ కాలనీ పార్కు ఉంది. ఇక్కడే మదర్ తెరిసా స్కూలు, మధ్యలో 33 ఫీట్ల రహదారి ఉన్నాయి. సర్వేనెంబర్ 167/పి లో ఉన్న రెండు పార్కు స్థలాలలో ఒకటి మదర్ తెరిసా స్కూల్ ముందు ఉంది. ఇక్కడ ఇటీవల నిర్మాణం ప్రారంభించారు. మున్సిపాలిటీకి సంబంధించిన స్థలంలో ఎవరు కూడా ఇక్కడ లేకపోవడంతో అసలు ఈ నిర్మాణం ఎవరు జరుపుతున్నారు అన్నదానిపై కాలనీవాసులు ఆరా తీశారు. దీనితో ప్రైవేటు పాఠశాల నిర్వాహకులే ఈ దారుణానికి పాల్పడుతున్నట్లు కాలనీవాసులకు అర్థమైంది. ఈ నిర్మాణాలు అడ్డుకోవాలని కోరినప్పటికీ నిర్వాహకులు యధావిధిగా వాటిని కొనసాగిస్తుండడంతో కాలనీవాసులు మోహన్ రెడ్డి, శిల్ప, నరసింహారెడ్డి, గడ్డం నరసింహారెడ్డి, భీమా నాయక్, శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి షాద్ నగర్ మున్సిపాలిటీ కమిషనర్ సునీత రెడ్డికు ఫిర్యాదు చేశారు. దీనితో స్పందించిన మున్సిపల్ కమిషనర్ వెంటనే అక్కడ పనులు నిలిపివేశారు.

**ఫిర్యాదు ఇలా..**

మున్సిపాలిటీలోని 6వ వార్డులో ఉన్న పార్కు స్థలాన్ని ఆక్రమించి అనధికార నిర్మాణం చేపట్టడంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కమిషనర్ కు ఇచ్చిన ఫిర్యాదు పత్రంలో కోరారు. ప్రజల ఉపయోగం కోసం ఉన్న పార్కు, రహదారులు, లేఔట్ ప్లాన్ ఆధారంగా ఇక్కడ ప్లాట్లు కొనుగోలు చేశామని, కానీ పార్కు వెళితే సదరు మదర్ తెరిసా పాఠశాల నిర్వాహకులు దీనిని ఆక్రమిస్తున్న వ్యవహారం తమ దృష్టికి వచ్చి ఆందోళన కలిగిస్తుందని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఆమోదించబడిన లేఅవుట్ సరిహద్దులను సరిగ్గా పాటించకుండా పార్కు చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతుందన్నారు. కాలనీకి చెందిన కాంగ్రెస్ నేత పి. శ్రీశైలం గౌడ్ ఇంటిముందు 12 అడుగుల మేరకు ఖాళీ స్థలం ఉందని, ప్రహరీ మాత్రం స్థలానికి అనుగుణంగా నిర్మించకపోవడం వల్ల అవకతవకలు ఉన్నట్లు తమకు అనుమానం ఉందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో పది అడుగుల వెడల్పు గల గేటును ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు ఉన్నాయని, దీనివల్ల ఈ ప్రాంతంలో పార్కు స్థలం దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని అన్నారు. ఇక్కడ నియంత్రిత గేటును ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి పార్కు స్థలాన్ని కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. పార్కు సరిహద్దులను లేఅవుట్ ప్రకారం నిర్ధారించుకోవాలని కోరారు. ప్రజా వినియోగ స్థలాన్ని పరిరక్షించి నివాసితుల హక్కులను కాపాడాలని కాలనీవాసులు కోరారు. హైడ్రా ను సంప్రదించనున్న కాలనీవాసులు తెలిపారు.దీనిపై తగిన చర్యలు తీసుకొని పార్కు స్థలాన్ని పరిరక్షిస్తామని మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి వెల్లడించారు..

# ఆర్మీ హోటల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను ప్రారంభించిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం మే 7 (మీడియా టుడే)**

ఖమ్మం నగరం: ఖమ్మం కొత్త బస్టాండ్ రోడ్ లోని గుడిబండ్ల పునీత్ రాజ్, నెమరబోయిన మల్సూర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్మీ హోటల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించిన తుమ్మల యుగంధర్. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఆర్మీ హోటల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులను అభినందించారు ఈ కార్యక్రమంలో యుగంధర్ మాట్లాడుతూ కస్టమర్లకు శ్రేయోభిలాషులకు నాణ్యమైన రాష్ట్ర ఫుడ్ అందించాలని మెరుగైన ఫలితాలు సాధించి అభివృద్ధి చెందాలని కస్టమర్లకు కావలసి నటువంటి అన్ని రకముల ఐటమ్స్ అందించి కస్టమర్ల కు మెరుగైన సర్వీసులు అందించాలని హోటల్ నిర్వాహకులను యుగంధర్ సూచించి అభినందించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్బిఐటీ విద్యాసంస్థల చైర్మన్ ఆర్ జె సి కృష్ణ పాల్గొని నూతన హోటల్ యాజమాన్యాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు తెలంగాణ ఉద్యమ నాయకులు దాసరి శ్రీను, సీనియర్ జర్నలిస్ట్ చిర్ర రవి, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరుపల్లి శ్రీనివాసరావు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ జిల్లా అధ్యక్షులు సంగమేశ్వరరావు, పేల్లూరి విజయ్ కుమార్, రాష్ట్ర చైర్మన్ యాదవ సంఘం పెరుగు వెంకటరమణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# విధ్వంసమైన కాకతీయుల నాటి చారిత్రక ఆలయాన్ని పరిశీలించిన తెలంగాణ రక్షణ సేన నాయకులు







**వరంగల్ జిల్లా బ్యూరో మే 07,మీడియా టుడే.** ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో ఇటీవల విధ్వంసానికి గురైన కాకతీయుల కాలంనాటి చారిత్రక ఆలయాన్ని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు డా. బోడా అనిల్ కుమార్ నాయక్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చారిత్రక వారసత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ స్పందించి ఆలయ పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరించారు.అలాగే ఆలయ విధ్వంసానికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఈ ఘటన జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో చారిత్రక కట్టడాలను కూల్చివేయడం అవివేకమని విమర్శించారు.కాకతీయుల చరిత్ర ఈ ప్రాంతానికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిందని, పాకాల సరస్సు పరిసర ప్రాంతం చారిత్రక ప్రాధాన్యం కలిగినదని తెలిపారు. 1213 సంవత్సరంలో నిర్మితమైన ఈ పురాతన ఆలయాన్ని కూల్చివేస్తుంటే ఆర్కియాలజీ శాఖ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.గత ప్రభుత్వాలు కూడా ఈ ప్రాంత చారిత్రక విలువను గుర్తించి ఆలయం ఉన్న ప్రాంతాన్ని అభివృద్ధి పనులకు వినియోగించలేదని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ల లాభాలు, స్థానిక నాయకుల కమిషన్ల కోసం చరిత్రను నాశనం చేయవద్దని హెచ్చరించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు ఆర్కియాలజీ శాఖ వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుని జైలుకు పంపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నర్సంపేట నాయకులు వినోద్, మహేందర్, కిరణ్, నరేష్, బన్నీ, నరసింహ, మంగ్య, మహేష్, అభిరామ్, రాజేష్, తేజు, జంపన్న, నిమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## సోలార్, విద్యుత్ భద్రతపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏఈ అప్పలనాయుడు




**మీడియా టుడే న్యూస్ మే 7 చిన్నంబావి** చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో '99 ప్రజాపాలన ప్రగతి'ప్రణాళికలో భాగంగా రైతు వేదికలో గురువారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోలార్, విద్యుత్ భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు .ఏఈ.అప్పలనాయుడు సిబ్బందితో కలిసి రైతులతో సమావేశమై విద్యుత్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ లైన్ల నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతినెలా లైన్ పెట్రోలింగ్ నిర్వహించి లోపాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఫీల్డ్‌లో పనిచేసే సిబ్బంది తప్పనిసరిగా ఎర్త్‌రాడ్ వినియోగించడంతో పాటు హెల్మెట్, షూ ధరించి భద్రతా నిబంధనలు పాటించాలని తెలిపారు.రైతులు సొంతంగా ఫ్యూజ్ వైర్లు మార్చవద్దని సూచించారు విద్యుత్ స్తంభాలు సైతం ఎక్కువ వద్దని.. రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో లైన్మెన్ పద్మ గౌడ్ ఈశ్వరయ్య గ్రామ రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డు కౌన్సిలర్ అప్పం కిషన్ యాదవ్ కు బీసీ సంఘం ఘనంగా సన్మానం



**భూపాలపల్లి మీడియా టుడే మే 7** భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికలలో 9వ వార్డు నుండి కౌన్సిలర్ గా గెలుపొందిన అప్పం కిషన్ ని బీసీ సంక్షేమ సంఘం నాయకులు భీమనాథుని సత్యనారాయణ, నాయకులు శ్రీషేర్ కుమార్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు కలిసికట్టుగా కృషిచేయాలనిఅన్నారు.ముఖ్యంగా భూపాలపల్లి పరిసర ప్రాంతాలలో,పట్టణంలో కోతుల బెడద తీర్చేందుకు మున్సిపల్ కార్యవర్గం వెంటనే చర్యలు తీసుకోవాలని అయనఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. 9వార్డ్ కౌన్సిలర్ అయిన అప్పం కిషన్ యాదవును బీసీ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి మొక్కను అందజేశారు.

## ఖమ్మం సుడా చైర్మన్ గా పువ్వాళ్ళ



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి** ఖమ్మం సుడా చైర్మన్ గా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఎన్నికయ్యారు. గతంలో పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేశారు. ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి తుమ్మలకు తన కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి తుమ్మల పువ్వాళ్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని ఆత్మయత్య చేసుకున్న వ్యక్తి



**భైంసా మే 07 మీడియా టుడే ప్రతినిధి** భైంసా మండలం దేగాం గ్రామంలో బుధవారం ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మయత్య చేసుకున్నాడు, ఎస్సై సుప్రియ వివరాలు ప్రకారం చుచుంద్ గ్రామానికి చెందిన నాగభూషణ్ బ్రతుకు తెరువు కోసం అత్తగారు ఊరు అయిన దేగాం గ్రామనికి వచ్చి కొన్ని రోజులు నుంచి అద్దె ఇల్లు తీసుకుని భార్య పిల్లలతో ఉంటున్నాడు, మద్యానికి బానిసై ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మయత్య చేసుకున్నాడు, కుటుంబం సభ్యులు ప్రాణం ఉందని అంబులెన్స్ లో భైంసా ప్రభుత్వం ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించగా మృతి చెందారని నిర్ధారించారు.భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృత దేహానికి శవ పరీక్షలు చేసి కుటుంబం సభ్యులకు అప్పగించామని అన్నారు.

## సోలార్, విద్యుత్ భద్రతపై రైతులకు అవగాహన కార్యక్రమం

**ఏఈ అప్పలనాయుడు**




**మీడియా టుడే న్యూస్ మే 7 చిన్నంబావి** చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో '99 ప్రజాపాలన ప్రగతి'ప్రణాళికలో భాగంగా రైతు వేదికలో గురువారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోలార్, విద్యుత్ భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఈ. అప్పలనాయుడు సిబ్బందితో కలిసి రైతులతో సమావేశమై విద్యుత్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ లైన్ల నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతినెలా లైన్ పెట్రోలింగ్ నిర్వహించి లోపాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఫీల్డ్‌లో పనిచేసే సిబ్బంది తప్పనిసరిగా ఎర్త్‌రాడ్ వినియోగించడంతో పాటు హెల్మెట్, షూ ధరించి భద్రతా నిబంధనలు పాటించాలని తెలిపారు.రైతులు సొంతంగా ఫ్యూజ్ వైర్లు మార్చవద్దని సూచించారు విద్యుత్ స్తంభాలు సైతం ఎక్కువ వద్దని.. రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో లైన్మెన్ పద్మ గౌడ్ ఈశ్వరయ్య గ్రామ రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

# నేడు జగన్నపేటలో ప్రజా దర్బార్

## జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా మే 07 (మీడియా టుడే )**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మే 8వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 4.00 గంటలకు ములుగు మండలం జగన్నపేట ప్రీఖూా పాఠశాలలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సమక్షంలో జగన్నపేట గ్రామంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, గ్రామ పరిధిలోని ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక సతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ, డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషకాహార పంపిణీ



**రాయికల్-మీడియా టుడే-మే 7:**

రాయికల్ మండలం ఇటిక్యాల సెక్టార్లోని ధావనపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం గర్భిణీలకు, బాలింతలకు బియ్యం, పప్పు, నూనె, గుడ్లు, పాలు, బాలామృతం, బాలమృతం ప్లస్, మురుకులు పంపిణీ చేశారు. ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లల...మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల యొక్క బరువులు ఎత్తులు తీసి తల్లులకు అవగాహన కల్పించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పిల్లలు, గర్భిణీలు, బాలింతలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,, వీలైనంతవరకు పానీయాలు అనగా కొబ్బరి నీళ్లు , నీళ్లు ఎక్కువగా తీసుకోవాలని సర్పంచ్ మాలవత్ ప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాణావత్ రవీ, కార్యదర్శి మహేష్, అంగన్వాడి టీచర్ రోజా, ఆయమ్మ అమృత తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట



**రాయికల్-మీడియా టుడే-మే 7:**

రాయికల్ మండలం అల్లీపూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు గురువారం డీజేతో గ్రామంలోని వీధి వీధికి తిరుగుతూ పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచారు. ప్రభుత్వ పాఠశాలలో విలువలతో కూడిన విద్య నేర్పుతున్నారని అందరూ వారి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సర్పంచ్ ఎంబారి గౌతమి కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వినయ్, ఏఏపిసి చైర్ పర్సన్ అంజలి, ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్, ఉపాద్యాయులు గుర్రం శ్రీనివాస్, వసంతరావు, రవికుమార్, రాతిలాల్ రాజాశేఖర్, రాజన్న, జీవన్ రెడ్డి, శంకరయ్య, క్రిష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల పునః ప్రతిష్ట కార్యక్రమం



**రాయికల్-మీడియా టుడే-మే 7:**

రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో గురువారం గ్రామ దేవతల పునః ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య దయతులు దేవత విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పునః ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాకి లెక్కలతో కాలం గడిపిన కాంగ్రెస్ పాలకవర్గం

## 4000 కోట్ల అభివృద్ధి అంటూ ప్రజలను మభ్యపెడుతోంది

## టిఆర్ఎస్ కార్పొరేటర్ల మండిపాటు



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : కార్పొరేషన్‌లో ఐదేళ్ల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా గురువారం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టి ఆర్ ఎస్ కు చెందిన కార్పొరేటర్లు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో కాంగ్రెస్ పాలకవర్గంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సమావేశంలో పగడాల నాగరాజు,కర్నాటి కృష్ణ, మక్బూల్ , శీలంశెట్టి వీరభద్రం, తోట రామారావు, నాగాండ్ల కోటి , బిక్కసాని, ప్రశాంతలక్ష్మి,మాట్లాడుతూ నిన్న మేయర్ నిర్వహించిన పత్రికా సమావేశాన్ని తీవ్రంగా ఖండించారు. ఖమ్మం నగరాన్ని రూ.4000 కోట్లతో అభివృద్ధి చేశామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం పూర్తిగా అబద్ధాల పర్వమని, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ ఖమ్మం నగరంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి ఏదీ కనిపించడం లేదన్నారు. మారింది ఒక్కటే ఉందంటే బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మేయర్, కార్పొరేటర్ల రాజకీయ రంగులేనని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హయాంలో ఖమ్మం నగరం ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీ పాలించినప్పటికీ ఖమ్మాన్ని మురికి కూపంగా వదిలేసిందని, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఆ నగరాన్ని సీతాకోకచిలుకలా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. "60 ఏళ్ల అభివృద్ధిని ఆరు సంవత్సరాల్లో చేసి చూపించిన ఘనత బిఆర్ఎస్ పార్టీది, పువ్వాడ అజయ్ కుమార్ దే అన్నారు. తాము చేసిన అభివృద్ధి పనులను ఒక్కొక్కటిగా ప్రజల ముందుంచగలమని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటున్న రూ.4000 కోట్ల అభివృద్ధి ఎక్కడ జరిగిందో ప్రజలకు వివరించే ధైర్యం వారికి లేదని ప్రశ్నించారు. ఖమ్మంలో నూతన బస్టాండ్, కొత్త కార్పొరేషన్ కార్యాలయం, నూతన కలెక్టరేట్, సెంటర్ లైటింగ్‌లు, డివైడర్లు, వైకుంఠధామాలు, పార్కులు, ఎన్ఎస్పీ వాక్‌వేలు, లకారం ట్యాంక్‌బండ్, కూడళ్ల సుందరీకరణ, బస్తీ దవాఖానాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, నర్సరీలు, ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని గుర్తుచేశారు. ప్రస్తుతం మున్నేరు మీద నిర్మాణంలో ఉన్న తీగల వంతెన, మున్నేరు ఇరువైపులా నిర్మిస్తున్న సీసీ వాల్ పనులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకోవడం ప్రజల చెవుల్లో పువ్వులు పెట్టడమేనన్నారు. భారీ వరదల సమయంలో మున్నేరు పరివాహక ప్రాంత ప్రజల ఇబ్బందులను చూసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వెంటనే స్పందించి సుమారు రూ.180 కోట్లతో తీగల వంతెనకు, రూ.800 కోట్లతో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారని తెలిపారు. మందికి పుట్టిన బిడ్డను మా బిడ్డ అని చెప్పుకునేలా కాంగ్రెస్ నాయకులు ప్రవర్తిస్తున్నారు. మిమ్మల్ని గెలిపించిన ప్రజలే ఇప్పుడు మీ మాటలు విని అసహ్యించుకుంటున్నారు" అని మండిపడ్డారు. త్వరలో కార్పొరేషన్ ఎన్నికల్లో మళ్లీ ప్రజల ముందుకు వెళ్లాల్సి ఉంటుందని, ఇప్పటికైనా అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని, లేకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.అలాగే బడుగు బలహీన వర్గాలు, మైనారిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన న్యాయం ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మైనారిటీల కోసం షాదీఖానా నిర్మాణానికి స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయగా, ప్రభుత్వం మారిన తర్వాత ఆ పనులను నిలిపివేశారని తెలిపారు. అదేవిధంగా బీసీ భవన్ నిర్మాణ పనులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. బడుగు బలహీన వర్గాలు, మైనారిటీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ అసలు వైఖరి ప్రజలకు అర్థమవుతోందన్నారు.ఉన్నవి లేనట్టుగా, లేనివి ఉన్నట్టుగా ప్రచారం చేసే విధానాన్ని కాంగ్రెస్ నాయకులు మార్చుకోవాలని, లేకపోతే ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బుడిగం శ్రీను, బుర్రి వెంకట్, కూరాకుల బాలరాజు, దండా జ్యోతి రెడ్డి, పసుమర్తి రామ్మోహన్, తోట గోవిందమ్మ, శీలంశెట్టి రమ, ముక్కాల కమల, పగడాల శ్రీవిద్య, మాటేటి నాగేశ్వరరావు, బిక్కసాని జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ సభను విజయవంతం చేద్దాం

## చిన్నంబావిలో బీజేపీ శ్రేణుల పిలుపు చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి, మే 7**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం చిన్నంబావి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ.. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారిగా తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. ఈ పర్యటనలో రాష్ట్రానికి సుమారు రూ.7,800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారని పేర్కొన్నారు. "వికసిత్ భారత్ -- వికసిత్ తెలంగాణ" లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ బహిరంగ సభకు చిన్నంబావి మండలం, కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రతి గ్రామం, తండా, కాలనీ నుంచి ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసే వేదికగా ఈ సభ నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టి సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు దారా సింగ్, మండల ప్రధాన కార్యదర్శి సంపత్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి చెన్నయ్య యాదవ్, గణేష్ రెడ్డి,గోపీనాయుడు, డి.వెంకటన్న, మద్దిలేటి,సుధాకర్, గూడెం శివ, గోపాల్,లింగస్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ్‌పై వ్యాఖ్యలు దురదృష్టకరం

## కురువచిన్న మల్లయ్య రాష్ట్ర నాయకులు - హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

## బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య



**మీడియా టుడే దే న్యూస్ చిన్నంబావి, మే 7**

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన "జై శ్రీరామ్ అంటే పైసలు రాలతాయా..?" అనే వ్యాఖ్యలు కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, "జై శ్రీరామ్" అనేది కేవలం ఒక నినాదం మాత్రమే కాదని, భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, దేశభక్తికి ప్రతీకగా కోట్లాది ప్రజలు భావించే పవిత్ర నామమని పేర్కొన్నారు.దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తి శ్రీరాముని నామంపై అవమానకర వ్యాఖ్యలు చేయడం ఆమె అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. హిందూ సంప్రదాయాలు, విశ్వాసాలను కాంగ్రెస్ నేతలు పదేపదే లక్ష్యంగా చేసుకోవడం ఆ పార్టీ అసలు వైఖరిని బయటపెడుతోందన్నారు. ప్రజల ఆధ్యాత్మిక భావోద్వేగాలతో రాజకీయ లాభాల కోసం ఆటలాడటం సరికాదని హెచ్చరించారు.తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతీయ రహదారులు, గిరిజన సంక్షేమ పథకాలు, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్, రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తుచేశారు. అలాంటి అభివృద్ధిని పక్కనబెట్టి హిందూ విశ్వాసాలపై వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ దురుద్దేశపూరిత రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలు మారుతూ ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టేలా మాట్లాడే నేతలను ప్రజలు గమనిస్తున్నారని చిన్న మల్లయ్య పేర్కొన్నారు. హిందూ దేవతలు, నినాదాలపై వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ నాయకులకు అలవాటైందని, ప్రజలు తగిన సమయంలో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.మంత్రి కొండా సురేఖ వెంటనే హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఆమెను దేవాదాయ శాఖ మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై బిజెపి కార్యకర్తల దాడి అమానుషం

## దాడి చేసిన దుండగులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

## హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 07 :**

కరీంనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై అక్కడి బిజెపి కార్యకర్తలు దాడికి పాల్పడడం అమానుషమైన చర్య అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. గురువారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై డ్రగ్స్ అంటూ అనేక ఆరోపణలు చేస్తున్న బిజెపి, కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను ఖండిస్తూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను అపార్థం చేసుకొని దాడికి పాల్పడ్డారని అన్నారు. కార్యాలయం పై దాడి చేయడంతో పాటు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వాహనాన్ని ధ్వంసం చేశారన్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు ఇలాంటి చర్యలకు పాల్పడడం వారి నియంతృత్వ ధోరణికి నిదర్శనం అన్నారు. ఏమైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడడం ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు అన్నారు. క్యాంపు కార్యాలయం పై దాడి చేయడంతో పాటు ఎమ్మెల్యే వాహనాన్ని ధ్వంసం చేసిన దుండగులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు బిజెపి పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.



# కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల క్యాంప్ ఆఫీస్ పై బిజెపి కార్యకర్తల దాడి



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 07 :**

కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హుజరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఉన్నారని సమాచారంతో దాడికి వచ్చిన బిజెపి కార్యకర్తలు.కారు అద్దాలు , క్యాంప్ ఆఫీస్ అద్దాలు పగలగొట్టి విధ్వంసం చేసిన బిజెపి కార్యకర్తలు.బండి సంజయ్ కేటీఆర్ పై అన్ పార్లమెంటరీ వర్డ్స్ వాడినందుకు కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టి కౌశిక్ రెడ్డి ప్రశ్నిస్తూ మాకు సంస్కారం ఉంది కాబట్టి మీలాగా మేము మాట్లాడత లేము అంటే అంత కోపం వచ్చిందే బండి సంజయ్ నీచ భాష కేటీఆర్ పై అన్నప్పుడు మాకు ఎంత కోపం రావాలి ? మేము దాడులు చేస్తే మీరు తట్టుకోగలరా ? అని మేము ప్రశ్నిస్తున్నాము . దొంగతనం గురించి ప్రశ్నిస్తే కేటీఆర్ ని వ్యక్తిగతంగా విమర్శిస్తారా ? ఒక బాధ్యతగల మంత్రి పదవిలో ఉండి కేటీఆర్ జన్మ గురించి అసభ్యకరంగా మాట్లాడడం సిగ్గుచేటు..ఇలాంటి వ్యక్తులకు మనం ఓట్లు వేసి గెలిపిస్తున్నందుకు సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కరీంనగర్ నియోజకవర్గానికి బండి సంజయ్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ.. ప్రజా వ్యతిరేకత విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించకుండా ప్రతిపక్షమైన టీఆర్ఎస్ పార్టీని విమర్శించడం వారి అవివేకానికి నిదర్శనం. బండి సంజయ్ కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహాయ మంత్రా ? లేకుంటే రేవంత్ రెడ్డి సహాయ మంత్రా ? తేల్చుకోవాలి . ఆరు సంవత్సరాల పాటు గడుపుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి ఇప్పటికీ పూర్తికాక నత్తనడకన నడుస్తున్న దానిపై శ్రద్ధ చూపకుండా కేటీఆర్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటు . ఈద్గా కూడా తొలగిస్తానన్నాడు అది లేదు . కరీంనగర్ ని.. కరినగరం చేస్తా అన్నాడు అది లేదు , డంపింగ్ యార్డ్ తొలగిస్తానని ప్రజలను నమ్మించి గెలిచి ఈ సమస్యలను పక్కనపెట్టి ప్రతిపక్షాలనే టార్గెట్గా విమర్శలు చేస్తూ కాలయాపన చేస్తున్నారుగంగుల కమలాకర్ లేని సమయాన్ని చూసి క్యాంప్ ఆఫీస్ పై దాడి చేయడం పిరికిపంద చర్యగా మేము భావిస్తున్నాం. కరీంనగర్ లో శాంతిభద్రతలకు క్షీణించాయి ఐదు రోజుల క్రితం భారీ దోపిడీ జరిగినా ఇప్పటివరకు దొంగలను పట్టుకోలేని పోలీసులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై బిజెపి కార్యకర్తలు దాడి చేస్తూ ఉంటే చోద్యం చూస్తున్నారు. బిజెపి కార్యకర్తలు దాడిని చూస్తూ ఉంటే కేటీఆర్ బండి సంజయ్ పై చేసిన ఆరోపణలు నిజమని నిరూపిస్తున్నాయి.కేంద్ర హోమ్ శాఖ మంత్రి కి బండి సంజయ్ అల్లుడు కాదు . శాంతిభద్రతలను కాపాడాల్సిన బండి సంజయ్ తన అనుచరులతో దాడి చేయించడం సిగ్గుచేటు, సంజయ్ ను మంత్రి పదవి నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని మోడీ ని మేము డిమాండ్ చేస్తున్నాం . లేనియెడల టిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ 10 వ తారీఖు నాడు హైదరాబాదులో జరగబోయే మోడీ సభను అడ్డుకుంటారని ఈ సందర్భంగా మేము హెచ్చరిస్తున్నాం అన్నారు.

# మే1న లాడ్జిలో రాబరీ గ్యాంగ్

**మే 3 న. కరీంనగర్ పిఎంజె జ్యువలరీ లో దోపిడీ - రెండు రోజుల ముందే ధర్మపురిలో అడ్డా**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే07 :**

తెలంగాణ వ్యాప్తంగా ముఖ్య పట్టణాలలో జరుగుతున్న లాడ్జి లాజిక్,లాడ్జీలపై లోపించిన నిఘా నా? ఐడీ వెరిఫికేషన్‌లో నిర్లక్ష్యం ఎందుకో,పోలీస్ నిఘా లేకపోతే.. ప్రమాదమే!తెలంగాణ లో తెలంగాణ వ్యాప్తంగా ముఖ్య పట్టణాలలో జరుగుతున్న “లాడ్జి సెంటర్ లాజిక్” ఇప్పుడు అందరిని ఆలోచింపజేస్తుంది..ఒక పోలీస్ శాఖ నిర్లక్ష్యమే కాదు లాడ్జిలలో డబ్బుల కోసం ఎవరికి పడితే వారికి రూములు (షెల్టర్) లాడ్జి నిర్వాహకులు ఇవ్వడం చట్టపరంగా నేరమే?కరీంనగర్ గోల్డ్ రాబరీ నిందితులు మే1న..ధర్మపురి లాడ్జిలో బస చేసి పక్కాగా రెక్కి నిర్వహించి..మే 3 న కరీంనగర్ పీఎంజీ జ్యువలరీ దోపిడీకి పాల్పడినట్లుగా పోలీసులు గుర్తించారు. బంగారు దుకాణం లో దోపిడీ చేసేందుకై రెండు రోజుల నుండి ధర్మపురి షెల్టర్ గా చేసుకున్నారని పోలీసుల దర్యాప్తులో బయటపడ్డది.

**కరీంనగర్ గోల్డ్ రాబరీ:**

కరీంనగర్ లోని జ్యోతినగర్ వద్ద ఉన్న పీఎంజే జ్యువెలరీ షాప్ లో 2026 మే 3, ఆదివారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో రాబరీ సంఘటన చోటు చేసుకుంది..రాబరీ జరిగిన సంఘటన వివరాలను ప్రకారం: ఐదుగురు ఆయుధాలతో తుపాకులతో, కస్టమర్ల రూపంలో షాపులోకి చొరబడి, 1 కేజీకి పైగా బంగారం దోచుకెళ్లారు. దొంగలు జరిపిన కాల్పుల్లో ముగ్గురు సిబ్బంది గాయపడ్డారు. దొంగలు హిందీ,తెలుగులో మాట్లాడారని పోలీస్ లు గుర్తించారు, సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేసి, సెక్యూరిటీ గార్డుకు గంతలు కట్టి పారిపోయారు. దీనితో పోలీసుల సిసిటివి ఆధారంగా నిందితుల కోసం 12 ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులు దొంగ పేరుతో డూప్లికేట్ ఐడి ప్రూఫ్ లతో, గోల్డ్ రాబరీ నిందితులు ధర్మపురి లాడ్జిలో సౌరవ్ కుమార్ అనే దొంగ పేరుతో రెండు రూములు అద్దెకి తీసుకున్నారు. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన డూప్లికేట్ ఆధార్ నెంబర్ ని ఐడి ప్రూఫ్ గా చూపడం తో నిర్వాహకులు రూమ్ ఇచ్చారు. మొదట నలుగురు, ఆ తర్వాత మరో వ్యక్తి కలిసి బస చేయగా భోజనం ఇతరత్రా అవసరాలకు లాడ్జి సిబ్బందికి డబ్బులు ఇచ్చి పని చేయించుకున్నారు. అయితే ఎక్కడ కూడా వారి ఫోన్ నెంబర్ ఇవ్వకుండా యూపీఐ పేమెంట్స్ చేయకుండా జాగ్రత్తపడ్డారు. రెండు రాత్రులు అదే లాడ్జిలో గడిపిన నిందితులు ప్రతిరోజు మద్యం తాగేవారని రాబరీ జరిగిన రోజు ఉదయం లాడ్జి వేకెట్ చేసి వెళ్లిపోయారని నిర్వాహకులు తెలిపారు. అయితే పీఎంజే జ్యువెలరీలో డెకాయిట్ గ్యాంగ్ దోపిడీ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

**డెకయిట్ గ్యాంగ్ టార్గెట్? ప్రత్యేక పోలీసు టీమ్ వేట:**

దోపిడీ చేసిన నిందితులు జగిత్యాల జిల్లా ధర్మపురి లోని ఓ ప్రైవేట్ లాడ్జీలో బస



చేసినట్లు పోలీసులు గుర్తించడం ఆందోళన కలిగిస్తోంది.నేరస్తులు పట్టణాల్లోని లాడ్జీలను తాత్కాలిక ఆశ్రయాలుగా ఉపయోగించుకుంటున్నారన్న అనుమానాలు బలపడుతున్నాయి. తాజా ఘటన నేపథ్యంలో అసలు లాడ్జీల నిర్వహణ నిబంధనల మేరకే నడుస్తుందా..అనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. నామ మాత్రంగా ఐడీ వెరిఫికేషన్ చేస్తూరూమ్ లు అద్దెకు ఇస్తుండడం ఆందోళన కరంగా మారింది. దోపిడీ జరిగింది కరీంనగర్ లో అయినా పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు నిందితులు ధర్మపురి లో షెల్టర్ తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈ పరిణామంతో అసలు లాడ్జీలపై పోలీస్ నిఘా,తనిఖీల స్థాయి ఎంతవరకు సమర్థవంతంగా ఉందన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.నిబంధనలు ఉన్నా అమలులో లోపాలు...నిబంధనల ప్రకారం ప్రతి లాడ్జీలో గెస్ట్ రిజిస్టర్ తప్పనిసరిగా నిర్వహించాలి. షెల్టర్ కోసం దిగిన వారి పూర్తి వివరాలు, ఐడీ ప్రూఫ్, మొబైల్ నంబర్లు నమోదు చేయడం కచ్చితంగా అమలు కావాలి.ప్రతి లాడ్జి లో సీసీ కెమెరాలు తప్పనిసరి. అయితే వాస్తవ పరిస్థితుల్లో కొన్ని లాడ్జీల్లో ఈ ప్రక్రియ కేవలం నామమాత్రంగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే అవకాశాన్ని నేరస్తులు వినియోగించుకుని తమ ఆనవాళ్లను దాచుకునే ప్రయత్నం చేస్తున్నారు.దొంగ ఐడీలతో తప్పుడు సమాచారం ఇచ్చి రూమ్ లు తీసుకుని పని కానిచ్చి వెళ్లిపోతున్నారు. లాడ్జీల నిర్వాహకులు ఐడీ వెరిఫికేషన్ తో పాటు పూర్తి అడ్రస్ ఫోన్ నెంబర్ తదితర వివరాలు క్రాస్ చెక్ చేసుకుని రూమ్ ఇస్తే ఇలాంటి ఘటనలు జరిగే అవకాశం తక్కువ..ఒకవేళ జరిగిన పోలీస్ ఇన్వెస్టిగేషన్లో నిందితులను పట్టుకోవడం సులభతరం అవుతుంది.

**పోలీసుల నిరంతర నిఘా అమలవుతుందా**

మరోవైపు, రెగ్యులర్ పోలీస్ చెకింగ్ విషయంలోనూ అనేక సందేహాలు వ్యక్తమవు తున్నాయి. పట్టణ ప్రాంతాల్లో అప్పుడప్పుడు ప్రత్యేక దాడులు జరిగినప్పటికీ, నిరంతర తనిఖీలు లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయ...

# ఇండ్ల గణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

**తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్లికేరి**

**కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవరావు,**

**అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్.జి**




**ములుగు జిల్లా మే 07(మీడియా టుడే)**

జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్లికేరి అన్నారు.

గురువారం హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్లికేరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ముఖ్య ప్రణాళిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అన్ని స్థాయిలలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ పూర్తి చేయాలని, 10వ తేదీలోగా ఎన్యూమరేటర్లకు, సూపర్వైజర్లకు మెటీరియల్ కిట్ లు, గుర్తింపు కార్డులు అందజేయాలని తెలిపారు. స్వీయ గణనపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఇండ్ల గణన శిక్షణకు బ్యాచ్స్ హాజరు, సి ఎం ఎం ఎస్ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవరావు,అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్.జి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు నిర్వహించనున్న ఇండ్ల గణన ప్రక్రియ కొరకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇండ్ల గణన ప్రక్రియలో విధులు నిర్వహించే వారికి అన్ని స్థాయిలలో శిక్షణ పూర్తి చేయడం జరిగిందని, స్వీయ గణనను చేసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, ప్రజలందరికీ తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు స్వీయ గణనపై అవగాహన కల్పించి లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి పి ఓ ప్రకాష్, ఎస్ ఓ లాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# కేసులు పెడతామంటూ బెదిరింపులకు దిగి వసూళ్లకు పాల్పడుతున్న సిఐఎస్ఐ ల అవినీతిపై విచారణ జరపాలి

**సంగారెడ్డి డి.ఎస్.పి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు**

**కాంగ్రెస్ లో ఉంటూ రాజకీయ వ్యభిచారం చేస్తున్న నరసింహారెడ్డి**

**తోగర్పల్లిలో నరసింహారెడ్డి ఆటలు సాగనివ్వం**

**కాంగ్రెస్ నేత వైసిపి మాజీ జిల్లా అధ్యక్షుడు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి**

**కొండాపూర్**

సమాజాన్ని సక్రమంగా నడిపించాల్సిన పోలీసులే భక్షకబటులుగా మారి పేద ప్రజల నుండి లంచాలను తీసుకుంటూ తప్పుడు కేసులను బనాయించడంలో కొండాపూర్ సిఐ,ఎస్ఐలు ఆరితేరారని కాంగ్రెస్ నాయకుడు వైసీపీ మాజీ జిల్లా అధ్యక్షుడు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం కొండాపూర్ మండల పరిధిలోని తొగరుపల్లి లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సంగారెడ్డి డి.ఎస్.పి కొండాపూర్ సిఐఎస్ఐ లపై రాష్ట్ర డిజిపి ఏసీబీ అధికారులు విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నేత నరసింహారెడ్డికి ప్రైవేట్ సైన్యంగా కొండాపూర్ పోలీసులు పని చేస్తున్నారని ఆయన ఆరోపించారు. షుగర్ పల్లి గ్రామ శివారులో ఏర్పాటుచేసే కంపెనీలో తన సతీమణి మౌనిక శ్రీధర్ రెడ్డి పదవిలో ఉన్నప్పుడు పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసి అన్ని కుల సంఘాలకు మతాలకు దేవాలయాలు నిర్మించేందుకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించామన్నారు. పల్లె ప్రకృతి వన మొక్కలను ధ్వంసం చేసి కంపెనీ నిర్మిస్తున్నారని కంపెనీ అధికారులపై తాను అలా ఎందుకు చేశారని ప్రశ్నిస్తే తనపై కొండాపూర్ సిఐ పోలీసులు దురుసుగా ప్రవర్తించి పీడి యాక్ట్ పెట్టి జైల్లో పెడతామని భయాందోళన గురిచేసారన్నారు. 90 తప్పుడు కేసులు పెడతామని హెచ్చరించా శరణు కంపెనీ మేనేజ్మెంట్ నీపై ఫిర్యాదు చేసిన నీ నీవు వెంటనే పోలీస్ స్టేషన్కు రావాలని కొండాపూర్ ఎస్సై పదే పదే ఫోన్ చేస్తూ తనను భయాందోళన గురిచేసిందని చెప్పారు. పోలీస్ స్టేషన్కు వెళ్లిన తర్వాత తనను బెదిరింపులకు గురిచేసి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నేలపై కూర్చోబెట్టారని తన బట్టల గురించి తన సతీమణి గురించి చెప్పాలని అసభ్య పదాల జాలంతో సీఐ సుమన్ కుమార్ దూషించారని చెప్పారు. కొండాపూర్ కాంగ్రెస్ నేత నరసింహారెడ్డి తొగడపల్లిలో రాజకీయం చేస్తామంటే ఊరుకునేది లేదని నూతన కంపెనీలో తొగర్పల్లి గ్రామస్థులకు చెందిన ట్రాక్టర్ వాహనాలకు జెసిబి లకు లోకల్ కార్మికులకు పని కల్పించాలని స్థానికేతరు లకు దళారులు చెప్పినట్టు ఇతరులకు పని కల్పిస్తే తాము సహించబోమన్నారు. కొండాపూర్ సిఐ సుమన్ కుమార్ కు దమ్ముంటే తనపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని సీఐ ఎస్ఐలు చేస్తున్న అవినీతి అక్రమాలపై డీజీపీ, ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశానన్నారు. మన్నాన్పల్లి గ్రామ గేట్ సమీపంలో ఏఎస్ఐ కానిస్టేబుల్ పై తాగిన మైకంలో గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దాడి చేస్తే వారిపై కేసు నమోదు చేసి స్టేషన్ బెయిల్ కొరకు పది లక్షల రూపాయలు తీసుకున్నారని చెప్పారు. తొగరపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పొలం విషయంలో గొడవ జరిగితే కత్తి తీసుకొని దాడి చేస్తే వారిపై కేసు బుక్ చేయకుండా డబ్బులు తీసుకుని కాంప్రమైజ్ చేయించారని చెప్పారు. మల్కాపూర్ చౌరస్తాలో కొండాపూర్ మండలంలో పలుచోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ పేరు ప్రఖ్యాతలు గల వారిని జైల్లో పెడతామని బెదిరిస్తూ ఎస్సై డబ్బులు లాగుతుందన్నారు. సంగారెడ్డి డిఎస్పి అవినీతిపై సైతం జిల్లా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరపాలని తన ఆరోపణలు తప్పుడైతే తనపై కేసు నమోదు చేయుచున్నారు. కొండాపూర్ ఎస్సై భర్త ను సైతం వస్తువులకు తెంపుతుందని కొండాపూర్ ఎస్సై నిర్మిస్తున్న ఇంటిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.కొండాపూర్ పోలీసులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నేత నరసింహారెడ్డికి ప్రైవేట్ సైన్యంగా కొండాపూర్ లో పోలీసుల పనితీరు ఉందని ఇది ప్రజలకు కొండాపూర్ మండలం శాంతిభద్రతలకు భంగం కలిగిస్తుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో వాహనదారులను బెదిరింపులకు గురి చేస్తున్నారని పోలీస్ స్టేషన్లో పంచాయతీలకు సెటిల్మెంట్ లకు అడ్డాగా పోలీస్ అధికారులు తయారు చేశారని ఆరోపించారు. కొండాపూర్ పోలీసుల అవినీతి అక్రమాలు సివిల్ సెటిల్మెంట్ లపై పై డీజీపీ,సంగారెడ్డి జిల్లా ఎస్పీ, ఏసీబీ దృష్టి సారించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాను తప్పుడుగా ఆరోపణలు చేస్తే తనపై కూడా చర్యలు తీసుకోవచ్చు అన్నారు. రాజకీయ విచారం చేసే నరసింహారెడ్డి తో సెటిల్మెంట్ చేసుకోవాలని కొండాపూర్ పోలీసులు చెప్పడం దారుణంగా ఉందన్నారు. రాజకీయ విచారి నరసింహారెడ్డి రాత్రి టిఆర్ఎస్ పార్టీ నాయకులతో విందులు చేసుకుంటూ కొండాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు పార్టీ కోసం కష్టపడిన వారిని నష్టం చేస్తున్నారని ఆరోపించారు. గంజాయి, డ్రగ్స్ వ్యాపారాలు చేసే వారితో ఎస్ఐ, సిఐలు సంబంధాలు పెట్టుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మల్లేశం, పాపి రాజ్, పోచయ్య, వరుణ్ కుమార్, సంతోష్, కిరణ్, బాలు, రాములు,ఫరీద్,జాంగిర్, ఫకీర్, భవాని శంకర్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి వివరణ

**ఎస్సై తాసిల్దార్ పై బూతు మాటలు.**

**శ్రీధర్ రెడ్డి పై ఐదు కేసులు ఉన్నాయి**

తోగర్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ భర్త గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి పత్రికా సమావేశం ఏర్పాటు చేసిన కొండాపూర్ పోలీసులపై నిరాధారమైన ఆరోపణలు సరికావని కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తోగర్ పల్లి లోని పనులు జరుగుతున్న కంపెనీ పై గొడవకు దిగి సిబ్బందిపై బూతు మాటలు తిట్టడంతో ఈ విషయం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఈ విషయంలో శ్రీధర్ రెడ్డిని పోలీస్ స్టేషన్కు రమ్మని అన్నారు. విచారణలో శ్రీధర్ రెడ్డి కంపెనీ వారిని తిట్టడం నిజమే అని నిరూపణ జరగడంతో కొండాపూర్ ఎస్సై కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఇంతకుముందే శ్రీధర్ రెడ్డి పై నాలుగు కేసులు ఉన్నాయని తేలడంతో అందులో కొండాపూర్ లో నాలుగు కేసులు సదాశివపేటలో ఒక కేసు మొత్తం ఐదు కేసులు ఉన్నాయని మండల తాసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేసామన్నారు. ఇందులో ఒకటి కిడ్నాప్ కేసు, భూమి పంచాయతీ కేసు, డబ్బుల కోసం బెదిరించే కేసు, ఇసుక దొంగతనం కేసు,కంపెనీ వారిపై బెదిరించడం కేసు, ఇసుక దొంగతనం కేసు నమొదయ్ ఉన్నాయని అన్నారు. కొండాపూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారందరికీ ఇలాగ విచారణ జరుగుతుందో అలాగే వారికి కూడా కుర్చీ వేసి విచారణ చేయడం జరిగిందని అన్నారు. దానితోపాటు అతని స్నేహితులు కూడా పోలీస్ స్టేషన్లో వచ్చి కూర్చున్నారని తెలిపారు. ఎస్సై,తాసిల్దారును బూతు మాటలు తిట్టడంతో మీరందరూ కంపెనీకి అవినీతికి సపోర్ట్ చేస్తున్నారని చెప్పడంతో మహిళా ఎస్సై పై ఇలా మాట్లాడడంతో సీఐ సుమన్ కుమార్ని ఎస్సై సోమేశ్వరి పిలవడంతో అతనిపై ఉన్న కేసులు చూసి పోలీస్ స్టేషన్లో సెల్ఫోన్ తీసుకొని కింద కూర్చోబెట్టడం జరిగిందని అన్నారు. మనసంపల్లి ల్యాండ్ ఇష్యూలో కానిస్టేబుల్ పై దాడి ఎక్కడ జరగలేదు. కానిస్టేబుల్ లపై కేవలం వాగ్వాదమే జరిగిందన్నారు అందులో ఎవర్ని కొట్టడం గాని తిట్టడం గాని జరగలేదని అన్నారు. కానిస్టేబుల్ పై దాడి చేసిన వారిని కేసు నమోదు చేసి కోర్టు ముందు హాజరు పరిచయమన్నారు. కానిస్టేబుల్ లపై వాగ్వాదం చేసిన వారిపై కోర్టు జరిమానా విధించారని అన్నారు. ఈ కేసులో 10 లక్షలు తీసుకున్నట్లు నిరూపిస్తే నా జాబుకు రిజైన్ చేస్తా అని ఎస్ఐ తెలిపారు. కొండాపూర్ వైన్స్ లో ఎలాంటి మామూళ్లు వసూలు చేయలేమని వసూలు చేసినట్లు నిరూపణ చేస్తే దేనికైనా సిద్ధమని కొండాపూర్ ఎస్సై అన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103